ఆదివారం
గత వారం రోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

10-1-2025 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 343 పేజీలు: 10+2 వెల: 6.50

యుద్ధంతో కాదు.. బౌద్ధంతోనే భవిష్యత్తు: పిఎం

ఇండియా కూటమిని మూసేయడం మేలు: ఒమర్

9లో

# తొక్కిసలాటపై న్యాయ విచారణ

## పదిరోజుల వైకుంఠద్వార దర్శనంపై పునఃసమీక్ష!

### ఆగమ నిపుణులు పరిశీలిస్తారని సిఎం చంద్రబాబు సంచలన ప్రకటన

### భవిష్యత్‌లో ఎఐతో టోకెన్ రహిత దర్శనాలు

**తిరుపతి,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనురాస్మంలో వైకుంఠద్వార దర్శనాల కోసం కోట్లాదిమంది భక్తులు వైకుంఠ ఏకాదశిన శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకోవాలని భావిస్తారని, అలాంటపుడు సాధ్యాసాధ్యాలను పరిశీలించి తగిన చర్యలు అధికారులు తీసుకోవాలని రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబు సూచించారు. తిరుపతిలో టోకెన్లు జారీచేసే విధానం వల్ల ఈ తోపులాట, తొక్కిసలాట జరగడం, ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. తిరుపతిలో క్షతగాత్రుల నుండి తీసుకున్న అభిప్రాయాలు, సూచనల మేరకు భవిష్యత్తులో టోకెన్లు లేని స్వామివారి దర్శనాలను కృత్రిమమేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఎఐ)విధానం అమలు చేస్తామన్నారు. తమకూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వచ్చిన తరువాత తిరుమల పవిత్రతను కాపాడటానికి ఒక్కొక్క >>2



గురువారం తిరుపతిలో జరిగిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో సిఎం చంద్రబాబు, టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, ఇఒ శ్యామలరావు

**తిరుపతి,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో బుధవారం రాత్రి జరిగిన తొక్కిసలాట ఘటనపై న్యాయవిచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తెలిపారు. అధికారుల బాధ్యతా రాహిత్యం, నిర్లక్ష్యం కారణంగానే ఈ ఘటన జరిగిందని తేల్చారు. ఎంతో దూరం నుండి వైకుంఠద్వార దర్శన టోకెన్లకోసం వచ్చి తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన ఆరుగురు కుటుంబాలకు ఒక్కొక్కరికి 25లక్షల రూపాయలు పరిహారం చెల్లిస్తామని ప్రకటించారు.. తీవ్రంగా క్షతగాత్రులైన వారికి 5లక్షలు రూపాయలు, క్షతగాత్రులైన వారికి 2లక్షల రూపాయలు పరిహారం చెల్లిస్తామన్నారు. తిరుపతి రుయా, స్విమ్స్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యచికిత్స లందించేలా వైద్యాధికారులను ఆదేశించినట్లు సిఎం చెప్పారు. రాజకీయాలకు అతీతంగా శ్రీవారి సేవచేస్తున్నామని భావించాలని, తెలిసి చేసినా తెలియక చేసినా తప్పుతప్పేనని చంద్రబాబు స్పష్టం చేశారు. కోట్లాదిమంది భక్తులు పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలు చేసుకోవాలని ఆనుకుంటారని, పవిత్రతకు భంగం కలగకుండా వచ్చిన భక్తులకు ప్రశాంత వాతావరణంలో సేవలందించడం ముఖ్యమన్నారు. ఈవిషయంలో ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహ

### నేను ఊరుకున్నా.. దేవుడు వదిలిపెట్టడు


### మృతుల కుటుంబాలకు రూ.25లక్షలు పరిహారం, టిటిడిలో కాంట్రాక్టు ఉద్యోగం

### తీవ్ర క్షతగాత్రులకు రూ.5లక్షలు, సాధారణ క్షతగాత్రులకు రూ.2లక్షలు

### అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు..

### చికిత్సపొందుతున్నవారిని పేరుపేరునా పలకరించి ఓదార్చిన సిఎం

### తిరుపతిలో పర్యటించిన సిఎం చంద్రబాబు నాయుడు



గురువారం స్విమ్స్‌లో క్షతగాత్రులను పరామర్శిస్తున్న సిఎం చంద్రబాబు

రించినా చూస్తూ ఊరుకునేదిలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరు పతిలో జరిగిన విషాదకర ఘటనలో మృతుల కుటుంబాలను ఓదార్చడానికి, తీవ్ర క్షతగాత్రులను పరామర్శించడానికి గురువారంమధ్యాహ్నం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుపతికి చేరుకున్నారు. టిటిడి పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి అధికారులు, జిల్లా యంత్రాంగంతో కలసి తొలుత తిరుపతిలోని బైరాగిపట్టెడ రామానాయుడు ఉన్నతపాఠశాల, పద్మావతి పార్కు ప్రాంతాలను, అక్కడ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఇక్కడ భక్తులు వేచివుండేందుకు తీసుకున్న చర్యలు, క్యూలైన్ల నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ భక్తులను దర్శన టోకెన్లకు విడుదల చేసిన నిన్నరాత్రి 8.30గంటల సమయంలో అక్కడే విధుల్లో ఉన్న తిరుపతి క్రైమ్ డిఎస్పీ రమణకుమార్ తీరుపై ఆయన వివరాలు రాబట్టారు. అక్కడ పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేసిన టిటిడి జెఇఒ గౌతమిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ నుండి తిరుపతి స్విమ్స్‌కు చేరుకుని అత్యవసర విభాగంలో >>2

## స్విమ్స్ మహిళా కళాశాలవద్ద ఉద్రిక్తత

### సిఎం, డి.సిఎం, మాజీ సిఎం సందర్శనతో అంతా గందరగోళం

**తిరుపతి హెల్త్, జనవరి 9 ప్రభాతవార్త :** క్షతగాత్రులను గంట ఆలస్యంగా గురువారం మధ్యాహ్నం పరామర్శించేందుకు సిఎం నారా చంద్రబాబు వచ్చాడు. గంటకు పైగా ఆస్పత్రిలోని క్షతగాత్రులను పరామర్శించి వెంటనే తిరిగి వెళ్లిపోయారు. అటు పిమ్మట డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. ఇంతలో మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ఆస్పత్రి వద్దకు వస్తున్నారనే విషయం తెలుసుకుని వైసీపీ శ్రేణులు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. దాదాపు గంటన్నరకుపైగా ఆస్పత్రిలోని క్షతగాత్రులను పరామర్శించి పవన్ కల్యాణ్ ఆస్పత్రి బయటకు వచ్చారు. ఇక తిరుగు ప్రయాణం అయ్యే సమయంలో పవన్ కల్యాణ్ ఒక్క సారిగా యువత, జనసేన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పవన్ >>2



టిటిడి జెఇఒ గౌతమి ఎస్పీ సుబ్బారాయుడు సివిఎస్‌ఒ శ్రీధర్

## ముగ్గురు టిటిడి ఉన్నతాధికారులపై వేటు

### టిటిడి జెఇఒ గౌతమి, తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడు, టిటిడి సివిఎస్‌ఒ శ్రీధర్ తక్షణం బదలీ

### తిరుపతి క్రైమ్ డిఎస్పీ రమణకుమార్, గోశాల డైరెక్టర్ హరనాథరెడ్డి సస్పెన్షన్

**తిరుపతి, జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని దర్శనం కోసంవచ్చి జరిగిన తొక్కిసలాట ఘటనలో ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన విషాదంలో ఉన్నతాధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడమే కారణమని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ విషాద ఘటనకు బాధ్యులైన టిటిడి జెఇఒ గౌతమి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్‌ఒ ఎస్.శ్రీధర్‌పై బదిలీ వేటు వేశారు. ఇంకా ప్రణాళిక లేకుండా బైరాగిపట్టెడ ప్రాంతంలో గేట్లు తెరిచిన తిరుపతి క్రైమ్ డిఎస్పీ రమణ >>2

## తప్పు జరిగింది.. క్షమించండి

### ● టిటిడి ఇఒ, అదనపు ఇఒ మధ్య సమన్వయ లోపం ● అధికారుల తప్పిదంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు ● తిరుపతిలో డిప్యూటీ సిఎం పవన్ ఆగ్రహం

**తిరుపతి, జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శన టోకెన్లు జారీలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం, 40మందివరకు క్షతగాత్రులైన ఘటనకు టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి బాధ్యత తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. రద్దీని నియంత్రించడంలో ఆ ఇద్దరూ విఫలమయ్యారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ ఇద్దరి ఉన్నతాధికారుల మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతమంది టిటిడి సిబ్బంది, పోలీసులు ఉండి ఆరుగురు ప్రాణాలు కోల్పోయినా భక్తుల రద్దీని నియంత్రించడంలో క్రౌడ్ మేనేజ్‌మెంట్ సరిగా జరగలేదని ఆయన అసహనం చెందారు. ఇదీ ఒక బాధాకరమైన ఘటన అన్నారు. తిరుపతిలో జరిగిన విషాదకర ఘటనలో మృతుల కుటుంబాలను ఓదార్చడానికి, తిరుపతి స్విమ్స్,రుయా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించడానికి గురువారం మధ్యాహ్నం ఉపముఖ్యమంత్రి పవన్ తిరుపతికి చేరుకున్నారు. తిరుపతి ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు, జనసేననాయకులు ఆరణి మదన్, కిరణ్‌రాయల్, రాజారెడ్డి,డాక్టర్ హరిప్రసాద్,చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠచందోలుతో కలసి ఆయన ఘటన జరిగిన తిరుపతిలోని బైరాగిపట్టెడ రామానాయుడు ఉన్నతపాఠశాల, పద్మావతి పార్కు ప్రాంతాలను,అక్కడ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఇక్కడ భక్తులు వేచివుండేందుకు తీసుకున్న



గురువారం తిరుపతిలో ఘటన వివరాలు తెలుసుకుంటున్న డి.సిఎం పవన్

చర్యలు, క్యూలైన్ల నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం స్విమ్స్‌కు చేరుకుని క్షతగాత్రులను, వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. వైకుంఠద్వార దర్శనం టోకెన్లు జారీ ఘటనలో తప్పిదం జరిగిందని, రాష్ట్రప్రభుత్వం తరపున క్షమాపణలు చెబుతున్నట్లు ఆయన తెలిపారు. తప్పుజరిగిందని, బాధ్యత తీసుకుంటామన్నారు. >>2

## తిరుమలను దివ్యక్షేత్రంగా నిలబెట్టాలన్నదే తపన

### టోకెన్లు ఇవ్వడం సరైంది కాదన్న భక్తులు

### మీడియాతో సిఎం చంద్రబాబు

**తిరుపతి,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని దర్శనం కోసం వచ్చి తొక్కిసలాటలో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం ..ఇదీ తనమనసును కలచివేసిందని సిఎం చంద్రబాబునాయుడు విషాదవదనంతో తెలిపారు. వేంకటేశ్వరస్వామి పాదాల చెంత మనసా,వాచా ఎప్పుడూ ఎలాంటి అపశృతి జరగకూడదు. పవిత్రమైన దివ్యక్షేత్రంగా ఎప్పుడూ నిలబెట్టాలనేది తన తాపత్రయమని, ఓ భక్తునిగా , ముఖ్యమంత్రిగా కోరుకుంటానని అన్నారు. తిరుమల దివ్యక్షేత్ర పవిత్రతను కాపాడే బాధ్యతను ఎప్పుడో తీసుకున్నానన్నారు. ఇకపైనా తీసుకుంటానని ఆయన పునరుద్ఘాటించారు. దేవుని దర్శన టోకెన్లు జారీచేసిన ప్రాంతాన్ని నిశితంగా పరిశీలించానని, అక్కడ 2వేలమందికి సరిపడే స్థలం ఉంటే 2,500మందిని ఎలా అనుమతించారనేది ఆశ్చర్యం కలిగించిందన్నారు. లోపాలను సరిదిద్దాల్సిన టిటిడి, పోలీసు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు తిరుపతిలోని బైరాగిపట్టెడటోకెన్లుజారీ ప్రాంతాన్ని, ఘటనకు కారణాలను, స్విమ్స్ ఆస్పత్రిలో బాధితులందరితో వారి కుటుంబ సభ్యులు >>2

## అది పూర్తిగా ప్రభుత్వ తప్పిదమే



గురువారం పద్మావతి మెడికల్ కాలేజీలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న మాజీ సిఎం జగన్

### తిరుపతి చరిత్రలో అలాంటి దుర్ఘటన జరగలేదు..

### మృతుల కుటుంబాలకు రూ. 50 లక్షలివ్వాలి

### బాధితులను పరామర్శించిన మాజీ సిఎం జగన్

**తిరుపతిరూరల్, జనవరి 9 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తప్పిదం, అధికారుల నిర్లక్ష్యం వల్లే తిరుపతిలో 6మంది శ్రీవారి భక్తులు మృతి చెందారని ప్రతిపక్షనేత వైయస్.జగన్మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేసారు. తిరుపతి చరిత్రలో ఇలాంటి ఘటన ఎన్నడూ జరగలేదని, అధికారుల భద్రత వైఫల్యం వల్లే ఈ దుర్ఘటన జరిగిందన్నారు. తొక్కిసలాటలో మృతి చెందిన కుటుంబాలకు రూ.50లక్షల రుపాయాలు, గాయపడినవారికి ఉచిత వైద్యంతో పాటు రూ.5లక్షల రుపాయాలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ ఘటనకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు హోం మంత్రి, టిటిడి ఛైర్మెన్, టిటిడి ఇవో, తిరుపతి కలెక్టర్, తిరుపతి ఎస్పీ బాధ్యులేని స్పష్టం చేసారు. బుధవారం తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన కుటుంబాలను, శ్రీపద్మావతి మెడికల్ కాలేజ్‌లలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను వైయస్.జగన్ పరామర్శించారు. క్షతగాత్రుల పరామర్శ అనంతరం జగన్ మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు >>2

## నవ్వుతూ వెళ్లి.. శవాలై ఇంటికి

### పలు కుటుంబాల్లో తీవ్ర విషాదం, స్వామి దర్శనానికి వచ్చి తిరిగిరాని లోకాలకు

**తిరుపతి,జనవరి 9 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా తిరుమలేశుని వైకుంఠ దర్శనం కోసం భక్తి శ్రద్ధలతో వచ్చిన భక్తుల్లో కొందరు శవాలుగా మారారు. దూర ప్రాంతాల నుంచి స్వామిని దర్శించుకోవటానికి వచ్చిన వారిలో ఆరుమంది చనిపోగా 40 మంది గాయాలతో ఆసుపత్రి పాలయ్యారు.ఈ సంఘటన జాతీయ అంతర్జాతీయ స్థాయిలో సంచలనం సృష్టించింది. బుధవారం రాత్రి సుమారు 9.30గంటలకు సంఘటన జరిగింది. సంఘటన జరిగిన తరువాత పరుగులు తీసారు. సహాయ కార్యక్రమాలకు పూనుకున్నారు. పరుగులు తీసారు. అయితే ఈ సంఘటనను పాలకులు తీవ్రంగా పరిగణించారు. గురువారంఉదయం ముఖ్యమంత్రి నారాచంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, హోంశాఖ మంత్రి అనిత, సమాచారం శాఖ మంత్రి కొలుసు పార్థసారధి,జలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, స్థానిక ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు, శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డిలు తిరుపతి చేరుకున్నారు. పరిస్థితిని సమీక్షించారు. ముఖ్యమంత్రి రుయా ఆసుపత్రిలో గాయపడిన ప్రతి ఒక్కరిని పరామర్శించారు.

ఇక మృతి చెందిన వారి వద్ద ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. గురువారం తిరుపతి నాయకులతో కిట కిట లాడింది. సంఘటనపై కదలి వచ్చిన ప్రభుత్వం విధి నిర్వహణలో సకాలంలో స్పందించని అధికారులను ఇంటికి సాగనంపారు. ఈ నేపథ్యంలో ఎస్పి,టిటిడి జెయిఒ,గోశాల డైరెక్టర్, >>2




## సంక్షేమ హాస్టళ్లలో ఏవీ సౌకర్యాలు?: హైకోర్టు

**విజయవాడ జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి:** సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, డాక్టర్ బీఆర్ ఆంబేద్కర్ గురుకుల సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కోసం నామ మాత్రపు నిధులను విడుదల చేయడాన్ని హైకోర్టు తీవ్రంగా ఆక్షేపించింది. 2021-22 లో రూ.24.60 లక్షలు మాత్రమే కేటాయించడంపై విస్మయం వ్యక్తం చేసింది. ఆ సొమ్ముతో వసతి గృహాల్లో సదుపాయాల కల్పన ఏ విధంగా సాధ్యమని ప్రశ్నించింది. కనీసం ఐదు వసతి గృహాల్లోని పరిస్థితులను పరిశీలించి నివేదికలు ఇవ్వాలని జిల్లాల న్యాయ సేవాధికార సంస్థలను ఆదేశించింది. విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కొరతను ప్రశ్నిస్తూ కాకినాడకు చెందిన కేఏఎం గురుతేజ 2023లో హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. బుధవారం జరిగిన విచారణలో పిటిషనర్ తరపున న్యాయవాది జి.అరుణ్‌శౌరి వాదనలు వినిపించారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ఎస్.ప్రణతి వాదనలు వినిపిస్తూ సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ విషయంలో నిధుల కేటాయింపును పెంచామన్నారు. మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. 2024- 25 లో ప్రభుత్వం రూ.143 >>2



స్విమ్స్ వద్ద బాధితులను ఓదార్చుతున్న సిఎం చంద్రబాబు



స్విమ్స్‌లో బాధితులను పరామర్శిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



టిటిడి ఉన్నతాధికారులతో సిఎం చంద్రబాబు సమావేశం

# తొక్కిసలాటపై న్యాయ విచారణ

>> చికిత్స పొందుతున్న బాధితులను పేరుపేరునా ఒక్కొక్కరిని పలకరించి ఘటన ఎలా జరిగిందని,కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారినుండి వైద్యసేవలందుతున్న విషయం కూడా అడిగారు. ఇంకా మెరుగైన వైద్యంఅందించాలని స్విమ్స్ క్యాజువాల్టీ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ శివశంకర్‌కు ఆదేశించారు.సుమారు గంటన్నరసమయం పైగా స్విమ్స్‌లో సిఎం చంద్రబాబు బాధితుల వైద్యసేవలపై, వారి రిపోర్టులను పరిశీలించారు.

**నేను ఊరుకున్నా దేవుడు వదలిపెట్టడు:సిఎం**

వైకుంఠద్వార దర్శనం చేసుకునేందుకు అవకాశం ఉన్న భక్తులందరూ రావడం సహజమేనని, అయితే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం, భక్తులు పెద్దసంఖ్యలో వచ్చినా రద్దీని నియంత్రించలేకపోవడం వంటి తప్పిదాలు జరిగాయని సిఎం చంద్రబాబు తెలిపారు. భారీగా భక్తులు వచ్చినా అరకొరగా భద్రత చర్యలు తీసుకోవడం, పోలీసు,టిటిడి అధికారులు నిర్లక్ష్యంగా, బాధ్యతలేకుండా వ్యవహరించారని మండిపడ్డారు. తిరుపతి పుణ్యక్షేత్రంలో భాదాకరమైన ఘటన చోటుచేసుకుందని, ఈ తొక్కిసలాట ఘటనలో 6మంది చనిపోవడం, 40మంది క్షతగాత్రులవడం తన మనసును కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల పవిత్రతను కాపాడే బాధ్యత అందరిపై ఉందని సిఎం స్పష్టం చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించానని, వారితో మాట్లాడితే పలు ఆసక్తికర విషయాలు తెలిశాయన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు. తిరుమల పుణ్యక్షేత్రమని, దాని పవిత్రతను కాపాడుతామని ఆయన పునరుద్ఘాటించారు. తొక్కిసలాట ఘటనపై కొన్ని నిర్ణయాలు తీసుకున్నామని, టిటిడి బోర్డుకు, ఉన్నతాధికారులకు కొన్ని సూచనలు కూడా చేశామని సిఎం తెలిపారు. తిరుపతిలో ఇలాంటి ఘటనలు, రాజకీయం చేయడం ఉండకూడదని ఒక భక్తుడుగా తాను కోరుకుంటున్నానని మనసులోని మాటను మరోసారి బయటపెట్టారు. కొందరి అనాలోచిత నిర్ణయాలతో దేవుడిని అప్రతిష్టపాలు చేయొద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**మృతులకుటుంబాలకు రూ.25లక్షలు పరిహారం:**

తిరుపతిలో బుధవారం రాత్రి వైకుంటదర్శన టోకెన్లకోసం వచ్చి ప్రాణాలు కోల్పోయిన ఆరుగురు కుటుంబాలకు ఒక్కొక్కరికి 25లక్షల రూపాయలు పరిహారం అందిస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించారు. వారి కుటుంబంలో వారికి టిటిడిలో కాంట్రాక్టు ఉద్యోగం ఇస్తామని వెల్లడించారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన 15మందికి 5లక్షల రూపాయిలు పరిహారం, క్షతగాత్రులైన 24మందికి 2లక్షల రూపాయలు పరిహారం అందిస్తామన్నారు. గాయపడిన వారందరికీ శుక్రవారం వైకుంఠద్వార దర్శనం చేయిస్తామని ఆయన అప్పటికప్పుడేప్రకటించారు. ఇందుకు టిటిడి అధికారులు తగిన ఏర్పాట్లుచేస్తారన్నారు. కాగా తిరుపతిలో తొక్కిసలాటలో మృతిచెందినవారిలో విశాఖపట్నం తాటిచెట్లపాలెంకు చెందిన లావణ్యస్వాతి(37), కంచర్లపాలెంకు చెందిన శాంతి(35), మద్దెలపాలెంకు చెందిన రజని(47), నరసరావుపేట రామచంద్రాపురంకు చెందిన బాబునాయుడు(51), తమిళనాడు సేలంజిల్లా మేదారిగ్రామంకు చెందిన మల్లిగ(50), పొల్లాచ్చికి చెందిన నిర్మల(45)ఉన్నారు. వీరి కుటుంబసభ్యులు తిరుపతి రుయా ఆస్పత్రి మార్చురీ వద్ద ఆర్తనాదాలు మిన్నంటాయి.

# ఉన్నతాధికారులపై వేటు

>> కుమార్, టిటిడి గోశాలడైరెక్టర్ డాక్టర్ హరనాథ రెడ్డిని సస్పెండ్ చేశారు. గురువారం మధ్యాహ్నం నుండి రాత్రి వరకు తిరుపతిలో పర్య టించి, ఘటనపై కారణాలను ఆరాతీసిన సిఎం చంద్రబాబు సాయంత్రం టిటిడి పరిపాలన భవ నంలో జరిగిన మీడియాప్రతినిధుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. దేవుని దర్శనానికి అనాలోచిత నిర్ణయాల వల్ల,గతంలో తీసుకున్న విధానాల వల్ల భారీగా భక్తులు తరలివచ్చినపుడు అధికారులు ఆలోచనతో పనిచేయాలన్నారు. అలా గాకుండా నిర్లక్ష్యంగా, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంతో ముగ్గురు ఉన్నతాధికారులను తక్షణం బదిలీ చేసినట్లు, ఇద్దరు అధికారులను సస్పెండ్ చేయడం జరిగిందని సిఎం ప్రకటిం చారు. ఇంకా టిటిడి ఇఒ శ్యామలరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులపై మండిపడ్డారు. పెద్ద సంఖ్యలో భక్తులు వస్తే రద్దీ పెరుగుతుంటే అధికా రులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అంబులెన్స్‌ల లభ్యత లేకపోవడం, అందుబాటులో వుంచకపోవడం జిల్లా యంత్రాంగం వైఫల్యమ న్నారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిఎం ఆదేశించారు.

# నవ్వుతూ వెళ్లి.. శవాలై ఇంటికి

>> తిరుపతి డివైయస్‌పి,టిటిడి సివి ఎస్‌ఓ లను ఇంటికి సాగనంపారు.కాగా ప్రతి పక్ష నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి తిరుపతి చేరుకున్నారు.

**సంఘటన ఎలా జరిగిందంటే...**

వైకుంఠ ఏకాదశి సర్వదర్శనంను పురస్కరించుకొని టిటిడి 9 ప్రాంతాల్లో 90కౌంటర్లు ఏర్పాటు చేసారు. బైరాగి పట్టెడ ప్రాంతంలోని రామానాయుడు మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో టోకెన్ల జారికి 10కౌంటర్లు ఏర్పాటు చేసారు. ఇక్కడకు మధ్యాహ్నం నుంచే తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాల వారు తమిళనాడు నుంచి భారీ ఎత్తున భక్తులు చేరుకున్నారు.రాత్రి 8.50గంటల సమంయలో క్యూలైన్లలోకి అనుమతించటంతో ఒక్కసారిగా ప్రవేశించటానికి ప్రయత్నించారు. ఎవరు ముందు వెళ్లాలన్న అంశంలో ఎవరికి వారు జోరపడ్డారు. దాంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. భక్తుల్లో మహిళలు, వృద్దులు ఉండటంతో కింద పడ్డారు.పోలీసులు అదుపుచేయటానికి విఫల యత్నం చేసినట్లు తెలిసింది. ఈ తోసులాటలో పలువురు కిందపడ్డారు.వారిని తొక్కేసారు. పలువురు అపస్మారక స్థితికి చేరుకున్నారు. అలాగే శ్రీనివాసంలో కూడా తొక్కిసలాట చోటు చేసుకుంది. భక్తులు గాయాలతో బయటపడ్డారు. ఈ సంఘటనల్లో సుమారు 40 మంది గాయపడ్డారు. తిరుపతిలో బుధవారం రాత్రి జరిగిన తోపులాటలో మృతి చెందిన వారి మృతదేహాలకు పోస్టుమార్టం జరిపి స్వస్థలాలకు పంపటానికి కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్, టిటిడి ఇఓ శ్యామలరావు, అదనపు ఇఓ వెంకయ్యచౌదరి, టిటిడి చైర్మెన్ బిఆర్ నాయుడులు కృషి చేసారు.

# స్విమ్స్ మహిళా కళాశాలవద్ద ఉద్రిక్తత

>> కల్యాణ్ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు, కేకలు వేశారు. అప్పటికే మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల వద్దకు చేరుకున్నారు. పవన్ కల్యాణ్ ఆస్పత్రి ఎదుట ఉన్న మీడియా సోదరుల వద్దకు వచ్చి ప్రెస్‌మీట్ ప్రారంభించారు. క్షత గాత్రులను పరామర్శించేందుకు వచ్చాను. ఇప్పటికైనా పోలీసులు తీరు మార్చుకోవాలి. అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ఒక్కసారిగా జగన్ ఆస్పత్రి వద్దకు చేరుకోవడంతో వైసీపీ శ్రేణులు కూడా ఆస్పత్రి వద్ద ఆయన వెంట పరుగులు తీశారు. దీంతో అర్ధగంట పాటు పోలీసుల పరిస్థితి అయోమయంగా కనపడింది. ఏ సమయంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఒకానొక దశలో వైసీపీ శ్రేణులు, జనసేన నేతలు ఘర్షణకు దిగే పరిస్థితి ఏర్పడింది.

# మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో ఊరట

**విజయవాడ, జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి:** సినీనటుడు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. జర్నలిస్టుపై దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం సినీనటుడు మోహన్‌బాబు ఇటీవల సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో మోహన్‌బాబు దాఖలుచేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను గత నెల 23న తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. దాన్ని సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# అది పూర్తిగా ప్రభుత్వ తప్పిదమే

>> ముఖ్యమంత్రి అయ్యాక టిటిడి ప్రతిష్ట దిగజారుతుందని, చంద్రబాబునాయుడుకి దేవుడంటే భక్తి లేదు...దేవుడంటే భయం లేదన్నారు. గతంలోను గోదావరి పుష్కరాలలో 30మందిని బలికోన్నారని వాపోయారు. ఈ తొక్కిసలాటకు మొదటి ముద్దాయి ముమ్మాటికి సిఎం,చంద్రబాబే అన్నారు. ఈ సంఘటనలో చిన్న చిన్న ఉద్యోగులను బాధ్యులను చేసి, బదిలీ చేసి చేతులు దులుపుకుంటే సరిపోదని, బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. సిఎం కుప్పం పర్యటనలో ఉన్నందున జిల్లా యంత్రాంగ అంతా అక్కడ నిమగ్నం అవ్వడంతో ఈ ఘటనకు ఒక కారణమని తెలిపారు. ప్రతి ఏటా వైకుంఠ ఏకాదశి, ద్వాదశికి శ్రీవారి దర్శన టోకేన్స్ కోసం లక్షల మంది భక్తులు తిరుపతికి వస్తారనే విషయం టిటిడి అధికారులకు తెలిసినప్పటికి భద్రత ఏర్పాట్లు చేయడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని వైయస్.జగన్మోహన్‌రెడ్డి ఆరోపించారు. బైరాగిపట్టేడ ఎంజిఎం స్కూల్‌లో ఏర్పాటు చేసిన కౌంటర్‌కు భారీగా భక్తులు చేరుకోగా భక్తులను పక్కనే ఉన్న పద్మావతి పార్కులో పంపారని, పార్కులో 2000 మందికి మాత్రమే పరిమితంగా కాగా పరిమితికి మించి 2500మందిని పంపడంతో పాటు ఒక్కసారిగా గేట్ తెరవడంతో సంఘనట జరిగిందన్నారు. భక్తులను క్యూలైన్‌లో కాకుండా అందర్ని ఒకేచోట గుమిగూడేలా చేర్చారని, ఒకే సారికాకుండా ఒక్కొక్కరిగా పంపి ఉంటే ఈ ఘటన జరిగేది కాదన్నారు. టోకేన్స్ జారీ చేసే కేంద్రాలలో భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమైనారని ఆవేదన వ్యక్తం చేసారు. భక్తులకు భద్రత ఏర్పాటులో అధికారులు నిర్లక్ష్య వైఖరి, 6మంది భక్తుల మృతికి కారకులైనారన్నారు. శ్రీవారి దర్శన టోకేన్స్‌కు జారీ చేసే ప్రాంతాలలో జరిగిన తొక్కిసలాటలో 6మంది మృతితో పాటు 60మంది వరకు గాయాలు బారిన పడ్డారని, గాయపడినవారికి పద్మావతి మెడికల్ కాలేజ్, స్విమ్స్, రుయా ఆసుపత్రులలో చికిత్స పోందుతున్నారని వైయస్.జగన్ వాపోయారు. ఎఫ్.ఐ.ఆర్‌లో 5మంది మాత్రమే మృతి చెందినట్లు పేర్కొనడం బాధాకరం అన్నారు.105 కేసు పెట్టాల్సిందిపోయి, కేసును నీరు గార్చటానికే చిన్న కేసు పెట్టారని, వీరికి మానవత్వం లేదన్నారు.

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు సిపాయి సుబ్రమణ్యం, భరత్, ఆర్కే రోజా, మాజీ ఎమ్మెల్యేలు భూమన కరుణాకర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, భూమన అభినయ్‌రెడ్డి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, విజయానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠద్వార దర్శనంపై పునఃసమీక్ష!

>> మార్పు తీసుకువస్తున్నామన్నారు. భక్తులకు మెరుగైన, నాణ్యమైన సేవలందించేందుకు మార్పులు తీసుకుంటున్నామన్నారు. ఇక తిరుమలలో పురాతన కాలంనుండి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వారాలను వైకుంఠ ఏకాదశి,ద్వాదశిరోజుల్లో 48గంటలపాటు మాత్రమే తెరచివుంచి, టోకెన్లులేకుండా తిరుమలకు వస్తే 40గంటలు కూడా నిరీక్షించి దర్శనం చేసుకుని సురక్షితంగా వెళ్లేవారని చంద్రబాబు గుర్తుచేశారు. ఈ విధానం గత ఐదేళ్లముందు వైసిపి ప్రభుత్వం, టిటిడి బోర్డు ఇష్టానుసారంగా అమలుచేసిన విషయం తనకు తెలియదన్నారు. పదిరోజులకు టోకెన్లు జారీచేసే విధానం కూడా తనవరకు రాలేదన్నారు. ఇప్పుడు ఈ విధానంపై కూడా ఆగమపండితులతో, ఆగమశాస్త్ర నిపుణులతో సంప్రదించి టిటిడి బోర్డు ఈ అంశంపై నిర్ణయం తీసుకుంటుందని సిఎం వెల్లడించారు. తిరుమలలో పూర్తిస్థాయిలో పవిత్రతను కాపాడటంలో జరుగుతున్న ప్రక్షాళన సమయంలో ఈ దుర్ఘటన జరగడం బాధాకరమన్నారు. టిటిడి బోర్డులో చర్చించి భక్తులకు మెరుగైన సౌకర్యాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటారన్నారు. శ్రీవారి సన్నిధిలో, దేవుని విషయంలో ఎవరు రాజకీయాలు చేయాలని చూసినా ఆ దేవుని లెక్కల నుండి తప్పించుకోలేరన్నారు. క్రైస్తవులకు జెరూసలేం, ముస్లింలకు మక్కాలాగా తిరుమల హిందువులకు పవిత్ర పుణ్యక్షేత్రమమని మరోసారి ఉద్ఘాటించారు. జీవితకాలంలో ఒకసారైనా ఆ వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవాలని ప్రతి హిందూ భక్తులు భావిస్తారన్నారు. భక్తుల ఆశయాలకు తగ్గట్లు టిటిడి ఛైర్మన్ బిర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సమిష్టిగా సమన్వయంగా భక్తితో సేవలందించాలని సిఎం సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేని వైకుంఠద్వార దర్శనం కల్పిస్తామన్నారు. ఇంకా ఈ ఘటనలో బాధ్యులైన పోలీసులను బదిలీ చేయాలని సిఎం చంద్రబాబు జిల్లా అధికారులను ఆదేశించారు.

# తప్పు జరిగింది.. క్షమించండి



గురువారం మీడియాతో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

>> క్షతగాత్రులు, రాష్ట్రప్రజలు, శ్రీవారి భక్తులు,హైందవధర్మాన్ని నమ్మిన ప్రతి ఒక్కరూ క్షమించమని రాష్ట్రప్రభుత్వం అడుగుతోందన్నారు. ఈ ఘటన జరగకుండా టిటిడి రద్దీని నియంత్రించే విషయంలో విఫలమైందని మండిపడ్డారు. విఐపిలకు కాదు..సామాన్యభక్తులకు సేవలందించడంలో టిటిడి దృష్టి పెట్టాలన్నారు. మృతుల కుటుంబాల వద్దకు టిటిడి సభ్యులు వెళ్లి క్షమాపణలు చెప్పాలన్నారు. భారీగా భక్తులు వచ్చినా నియంత్రణ, బాధ్యతగా వ్యవహరించడంలో టిటిడి ఇఒ ,అదనపు ఇఒ విఫలమయ్యారని ఆయన మండిపడ్డారు. ఘటనాస్థలిలో ఉన్న పోలీసులు బాధ్యత తీసుకోవాలన్నారు. అధికారులు చేసిన తప్పులకు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి తిట్లుతింటున్నామన్నారు. తొక్కిసలాట జరిగాక సహాయక చర్యలు ఎలా ఉండాలనేది ప్రణాళిక లేదని, వ్యక్తులు చేసిన తప్పులు రాష్ట్రప్రభుత్వంపై పడుతోందన్నారు. పోలీసుల్లో కొందరు కావాలనే చేశారా?అనే అనుమానాలు కూడా ఉన్నాయని సంచలనం వ్యాఖ్యలు చేశారు.ఈ అనుమాలన్నిటిపై విచారణ జరగాలన్నారు. ఇఒ,అదనపు ఇఒ,బోర్డుకు మధ్య సమన్వయలోపం ఉందని ఈ ఘటన తెలియజేస్తుందన్నారు. పోలీసుశాఖ నిర్లక్ష్యంపై సిఎం,డిజిపి దృష్టికి తీసుకెళతానని ఉపముఖ్యమంత్రి తెలిపారు. తిరుమలలో దేవుని దర్శనం కోసం 10గంటల సమయం పట్టేవరకు ఎందుకు ఉందని, ఈ మార్పు జరగాలని ఆయన అన్నారు. సాధ్యమైనంతవరకు గంట,రెండుగంటల్లోనే దర్శనం జరిగేలా చూడాలని పవన్‌కల్యాణ్ తెలిపారు.

# సంక్రాంతికి చేనేత వస్త్రాలు ధరిద్దాం

## -మంత్రి సవిత పిలుపు

### నిఫె హ్యాండ్లూమ్ మార్కెటింగ్ ఎక్స్ పో 2004- 25 ను ప్రారంభించిన మంత్రి

**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా కలిగించేలా ప్రతి నెలా ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి, బీసీ,ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. ఎగ్జిబిషన్లు, ఎక్స్ పోలు నిర్వహణతో చేనేత వస్త్రాలు విక్రయాలు పెరిగాయి అని మంత్రి తెలిపారు. గురువారంఆమె విజయవాడ నగరం లోని ఓ కన్వన్షెన్ సెంటర్లో నిఫె హ్యాండ్లూమ్ మార్కెటింగ్ ఎక్స్ పో 2004- 25 ను జ్యోతి ప్రజ్వలనతో మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎక్స్ పో లో ఏర్పాటు చేసిన ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి, ఏ రాష్ట్రం నుంచి వచ్చారు... అమ్మకాలు ఎలా జరుగుతున్నాయి..? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. ఎంతో కీలకమైన చేనేతకు సీఎం చంద్రబాబు అండగా ఉంటున్నారన్నారు. నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగించడానికి రాష్ట్రంలోనూ, దేశ విదేశాల్లోనూ చేనేత ఎక్స్‌పోలు, ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి నెలా చేనేత ఎగ్జిబిషన్లు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా కేంద్ర ప్రభుత్వ సంస్థ వీవర్స్ సర్వీస్ సెంటర్, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయవాడలో నిఫె హ్యాండ్లూమ్ మార్కెటింగ్ ఎక్స్ పోను నిర్వహిస్తున్నామన్నారు.

# వక్ఫ్ బోర్డుకు 65,783 ఎకరాల ఆస్తి ఉంది

## రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేర్ అబ్దుల్ అజీజ్

**విజయవాడ.జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఉన్న 65,783 ఎకరాల వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడతామని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ తెలిపారు.. వన్ టౌన్ గల రాష్ట్ర వక్ఫ్ బోర్డు రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఈ సందర్భంగా రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు ఆస్తులు భగవంతుడి కోసం దాతలు ఇచ్చారని, వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని ముస్లిం మతానికి చెందిన పేదలకు, వితంతువులకు, అనాధలకు ఖర్చుచేస్తామేకాని ఇతరులు ఆక్రమించుకోవడానికి కుదరదన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తి అంటే దేవుడి ఆస్తి అని దానికి బోర్డు చైర్మన్, సభ్యులు ధర్మకర్తలుగా మాత్రమే ఉంటామని అంతేకాకుండా ఆ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడే బాధ్యత మా పై ఉందన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తులు భగవంతుని కోసం దాతలు ఇచ్చారన్నారు. మసీదులకు మా తాతలు ధర్మకర్తలుగా, ముతావల్లీలుగా వున్నారని, కాభట్టి మేము ఆ ఆస్తిని అమ్ముకోవచ్చు అన్న అపోహలో కొందరు వున్నారన్నారు, అది జరుగదు, జరగనియ్యమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమల వెంకటేశ్వర స్వామిని భక్తితో చూసినట్టు వక్ఫ్ బోర్డు ఆస్తులను కూడా అలాగే చూస్తారని, ముఖ్యమంత్రి నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ముకానివ్వనని అంతేకాకుండా వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడతానన్నారు.ఎప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వం, ప్రజల అవసరాల కోసం వక్ఫ్ బోర్డు భూములను నష్ట పరిహారంగా తీసుకోవచ్చని, కాని ప్రైవేట్ వ్యక్తులకు అది వీలుకాదన్నారు. గతంలో 65,783 ఎకరాల భూమి మసీదులు, దర్గాలకు దానంగా ఇచ్చారన్నారు. ఇందులో 31,590 ఎకరాల భూములు ఆక్రమణ లో వున్నాయన్నారు. ఈ భూములను కొందరు తెలిసో, తెలియకో కొన్నారన్నారు. కొన్నవారు ప్రతి అంగుళం భూమిని వెనక్కి ఇవ్వాల్సిందేనన్నారు. వక్ఫ్ భూముల ఆక్రమణలపై సర్వే సంపూర్ణంగా జరగడం లేదన్నారు. ఇప్పటి వరకు జిల్లాల్లో 651 ఎకరాలపై 40 ఫిర్యాదులు వచ్చాయన్నారు.

# నిలబెట్టాలన్నదే తపన

>> కొందరితో మాట్లాడానన్నారు.కొన్ని విషయాలు తనకు తెలిశాయన్నారు.టిటిడి పరిపాలన భవనంలో అధికారులతో అన్ని కోణాల్లోనూ సమీక్షించిన తరువాత ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సరైన నిర్ణయాలు తీసుకోవాలని టిటిడి బోర్డును ఆదేశించానన్నారు. పవిత్రత దెబ్బతినే పరిస్థితి రాకూడదన్నారు. అందరూ ఇక్కడ దేవునికి సేవచేస్తున్నామనే భావన కలగాలన్నారు. భక్తుల మనోభావాలు గురించి సిఎం వివరిస్తూ తిరుపతిలో టోకెన్లు జారీ మంచిదికాదని, కొండపైకి అనుమతినిస్తే ఎంతసమయం అయినా క్యూలైన్లలోనే ఉంటామని, స్వామివారిని తలచుకుంటూ ఆయన లీలలు గుర్తుచేసుకుంటూ దేవుని సన్నిధిలో సేవలో ఉన్నామనే భావం కలుగుతుందన్నారు. గురువారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, మంత్రులు రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్,టిటిడి ఈఓ శ్యామలరావుతో కలసి మీడియాతో కొన్ని విషయాలు తెలిపారు.

# హాస్టళ్లలో ఏవీ సౌకర్యాలు?

>> కోట్లు కేటాయించిందన్నారు. పూర్తి వివరాలతో కౌంటర్ వేయడానికి సమయం కావాలని కోరారు. కోర్టు ముందు ఉంచిన వివరాలను పరిశీలించిన ధర్మాసనం వసతి గృహాల్లో ఉన్న పిల్లల కులాలను అధికారులు పేర్కొనడాన్ని ఆక్షేపించింది. పిల్లల విషయంలో కులాల ప్రస్తావన ఎందుకని ప్రశ్నించింది. 2021-22కు పూర్వం, ఆ తర్వాత సైతం తూతూ మంత్రంగా నిధుల కేటాయించారని గుర్తుచేసింది. 2019-24 మధ్య కాలంలో వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కోసం రూ.20 కోట్లు కూడా ఖర్చుచేయలేదని పేర్కొంది. 90వేల మంది విద్యార్థులు ఉంటున్న వసతి గృహాల్లో పరిస్థితి ఏ విధంగా ఉంటుందో తాము అర్థం చేసుకోగలమని వ్యాఖ్యానించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌లో రూ.143 కోట్లు కేటాయించినా అవి ఏ విధంగా సరిపోతాయని ప్రశ్నించింది. ప్రాథమికంగా తాగునీరు, బెడ్‌లు, దస్తులు, మరుగుదొడ్లు, పౌష్టికాహారం, సౌకర్యాలు కల్పించాలని ఆదేశించింది. సంక్షేమ వసతిగృహాలకు ఎంతకేటాయించారు?ఎంత ఖర్చుచేశారు, కేటాయించిన సొమ్ము సరిపోతుందా తదితర వివరాలతో నివేదిక సమర్పించాలని సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి, కమిషనర్‌ను ఆదేశించింది. తదుపరి విచారణకు సంక్షేమశాఖ కమిషనర్ ఆన్‌లైన్ ద్వారా హాజరుకావాలని ఆదేశించింది.

## వారం - వర్జ్యం

తేది : 10-01-2025, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
ఏకాదశి ఉ.10.20
కృత్తిక మ.1.45
వర్జ్యం : తె.4.54-6.25
దు.ఉ.9.02-9.47, 2) మ.12.45-1.30
శుభసమయం: ఉ.6.30-7.15, సా.4.15-5.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

మేషం : అనుకున్నవి ఉత్సాహంగా పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

వృషభం : గృహోపకరణాల ఆలోచనలు ఫలిస్తాయి. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

మిథునం: కుటుంబ సభ్యులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు. విహారయాత్రలు చేస్తారు.

కర్కాటకం : సహోద్యోగులతో చేదు ప్రారంభాలు చోటు చేసుకుంటాయి. వివేకం వహించాలి.

సింహం: మీ మాటకు విలువ ఇచ్చేవారు ఎవరనేది తెలుసుకుంటారు.

కన్య : పొదుపు పథకాలపైన దృష్టిని సారిస్తారు. నూతన వ్యాపారాలకు శ్రీకారం చుడతారు.

తుల : ఎవరి మీద ఆధారపడరు. మీ పనిని మీరే స్వయంగా చేసుకుంటారు. శుభవార్తలు వింటారు.

వృశ్చికం: లలిత కళలో ప్రావీణ్యతను పొందటానికి శిక్షణాతరగతులలో చేరతారు.

ధనుస్సు: మంచిమధ్యవర్తిగా వ్యవహరించి ఇరుపక్షాల మధ్యసఖ్యతను సమకూరుస్తారు.

మకరం: జీవితాన్ని కొత్తకోణంలో చూస్తారు. చేపట్టిన పనులు నిదానంగా పూర్తిచేస్తారు.

కుంభం: వృత్తి, ఉద్యోగ, వ్యాపారాదులు మీరు ఆశించిన స్థాయిలో ఉంటాయి. వస్త్రలాభం.

మీనం : ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా ఉన్నా, కుటుంబ, ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, హైదరాబాద్


## సచివాలయంలో సంక్రాంతి సంబరాలు

### - ఆకట్టుకున్న రంగవల్లులు.. గంగిరెద్దుల ప్రదర్శన

**సచివాలయం,జనవరి 9,ప్రభాతవార్త :** ఏపి రాష్ట్ర సచివాలయంలో సచివాలయ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు రంగవల్లి పోటీలు, గంగిరెద్దుల ఊరేగింపులు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల వైస్ ప్రెసిడెంట్ సులోచన మాట్లాడుతూ ప్రతి ఏడాది రాష్ట్ర సచివాలయంలో సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తిరుపతిలో అనుకోని సంఘటన కారణంగా కొన్ని కార్యక్రమాలు రద్దుచేస్తున్నట్లు ఆమె తెలిపారు. సచివాలయ సంఘం ఉద్యోగుల తరపున బాధితులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సంక్రాంతి రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకున్నారు. చంద్రబాబుపై ఉద్యోగులు చాలా ఆశలు పెట్టుకున్నారని వారి ఆశలు, ఆకాంక్షలు ఆయన నెరవేరుస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. రంగవల్లుల్లో మహిళా ఉద్యోగులంతా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు 500మంది మహిళలు పోటీల్లో పాల్గొని ముగ్గులు వేశారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ మనోహర్, జాయింట్ సెక్రటరీ శ్రీను, రమాదేవి మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## సీఎం దార్శనికతకు నిదర్శనం ఆర్టీజీఎస్

### - మంత్రి నాదెండ్ల మనోహర్



రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ సమావేశంలో మంత్రి నాదెండ్ల

**విజయవాడ,జనవరి 8,ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపు, దార్శనికతకు రియల్ టైమ్ గవర్నెన్స్ ఒక నిదర్శనమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. టెక్నాలజీలో పాలన కొత్త పుంతలు తొక్కించగలమని ఆర్టీజీఎస్ ద్వారా సీఎం నిరూపించారని తెలిపారు. గురువారం ఆయన సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ ని సందర్శించారు. ఆర్టీజీఎస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె. దినేష్ కుమార్ మంత్రికి స్వాగతం పలికి, ఆర్టీజీఎస్ పనిచేస్తున్న విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఒక రాష్ట్ర ప్రభుత్వానికి ఇంతమంది వ్యవస్థ కలిగి ఉండటం అద్భుతమన్నారు. ఈ సాంకేతిక సదుపాయంతో ప్రభుత్వంలో మరిన్ని విప్లవాత్మక మార్పులు చేపట్టగలమన్న నమ్మకం ఆర్టీజీఎస్‌ను చూశాకా కలుగుతోందన్నారు. టెక్నాలజీ కలిగి ఉండటం ఒక ఎత్తైతే, డాటా కలిగి ఉండటం అనేది చాలా ముఖ్యమన్నారు. డాటా వాస్తవాన్ని చాటుతుందని, డాటాను ఉపయోగించుకుని క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఆస్తులు, పథకాలు అమలు తీరు, లబ్దిదారులకు పథకాలు ఎలా అందుతున్నాయి తదితర అంశాలను సమర్థవంతంగా నిర్వహించుకోవచ్చని తెలిపారు. రియల్ టైమ్ గవర్నెన్స్‌ను ప్రజలకు ఒక పద్ధతి ప్రకారం క్షేత్రస్థాయిలో పంచాయతీ, పురపాలక స్థాయిలో

### - క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి డాటా ముఖ్యం

### - ప్రభుత్వ పనితీరులో ఆర్టీజి సహకారం ఎంతో అవసరం

అందించడానికి ఆర్టీజీఎస్ చక్కగా పనిచేస్తోందన్నారు. ఈ సమాచారంలో శాఖల్లో అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను ఇంకా మెరుగ్గా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, అలాగే కార్యక్రమాల అమలుకు ఒక నిర్దిష్ట కాలపరిమితి పెట్టుకుని ప్రభుత్వంలో జవాబుదారీతనం పెంచేలా ఉపయోగించుకోవచ్చని ఆర్టీజీఎస్‌ను చూశాకా నమ్మకం కలుగుతోందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి సాంకేతిక సహకారం అందించడంలో అద్భుతంగా పనిచేస్తున్న ఆర్టీజీఎస్ సీఈఓ, ఆ సంస్థ అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. ఒకే ప్రభుత్వం, ఒకే రాష్ట్రం, ఒకే పౌరుడు, ఒకే డాటా విధానంతో స్మార్ట్ గవర్నెన్స్‌ను ప్రజలకు అందించే విధంగా ఆర్టీజీఎస్ పనిచేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో ఎలా అమలవుతున్నాయనేది నిరంతరం పర్యవేక్షిస్తూ ఆర్టీజీఎస్ ఎప్పటికప్పుడు తనవద్ద ఉన్న డాటా ఆధారంగా విశ్లేషిస్తోందన్నారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో అపారమైన డాటా లభ్యమవుతోందని, అయితే ఇప్పటి వరకు ఈ డాటా అంతా ఒకే చోట అనుసంధానం కాలేదని, ఆర్టీజీఎస్ ఇప్పుడు అన్ని శాఖల్లో లభ్యమవుతున్న డాటాను సేకరించి ఒక పెద్ద డాటా లేక్‌ను ఏర్పాటు చేస్తోందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సు, డీప్‌టెక్ సాంకేతిక సదుపాయాలను ఉపయోగించుకుని ఈ డాను విశ్లేషించి ప్రజలకు మరింత మెరుగైన సేవలను ప్రభుత్వం అందించడానికి ఆర్టీజీఎస్ సహకారం అందిస్తుందని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ, ప్రతి పల్లెకు ఒక ప్రత్యేక ప్రొఫైల్ రూపొంది స్తామన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా పథకాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు.

## తిరుమల సమాచారం

### 1.20లక్షల వైకుంఠద్వారం దర్శన టోకెన్లు జారీ

#### - ఆఫ్‌లైన్‌లో భక్తులకు కేటాయింపు



**తిరుమల,జనవరి 9ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుమలేశుని ఆలయంలో వైకుంఠఏకాదశి, ద్వాదశి ఘడియల్లో వైకుంఠద్వార దర్శనం కోసం తిరుపతిలోని 8ప్రాంతాల్లో ఆఫ్‌లైన్‌లో జారీచేసిన టోకెన్లు గురువారం ఉదయం 10గంటలకు 1.20లక్షలు భక్తులు అందుకున్నారు. ఈ టోకెన్ల కోసం బుధవారం మధ్యాహ్ననికే తిరుపతిలోని ప్రత్యేక కౌంటర్ల వద్ద తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల భక్తులతో బాటు తిరుపతి పరిసరాల్లోని భక్తులు, తెలుగురాష్ట్రాల నుండి భక్తులు భారీగా తోపులాటలు జరిగాయి. కొన్ని విషాద ఘటనలతో భారీ భద్రత, ఏర్పాట్లు మధ్య 12వతేదీ వరకు మూడురోజుల టోకెన్లు కేటాయించారు. గురువారం రాత్రికి తిరుమల కొండ సామాన్యభక్తులతో నిండిపోయింది. గదులు దొరకని భక్తులు ఆలయం ముందు భాగంలో, ప్రత్యేక షెడ్లలో వసతిపొందారు. కాగా 13వతేదీ నుండి 19వరకు ఆయారోజుల్లోనే టోకెన్లు జారీచేస్తారు.

## రేషన్‌బియ్యం మాయం కేసు.. నిందితుల కస్టడీ కోరుతూ పోలీసుల పిటిషన్

**విజయవాడ జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి:** పేర్ని నాని కుటుంబ సభ్యులకు చెందిన గిడ్డంగిలో రేషన్ బియ్యం మాయంపై కేసు నమోదైంది ఈ కేసులో నిందితులను 5 రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరుతూ మచిలీపట్నం కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఏ2 మానస్ తేజ్, ఏ4 మంగారావు , ఏ5 ఆంజనేయులను కస్టడీకి ఇవ్వాలని కోరారు. ఇప్పటికే కోర్టు అనుమతితో పోలీసులు ఒకరోజు వారిని విచారించారు. ఏ1 గా ఉన్న పేర్ని జయసుధను మరోసారి విచారణకు రావాలని నోటీసులు ఇచ్చే అవకాశముంది.

## అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలి

### కాంగ్రెస్ వ్యవహారాల రాష్ట్ర ఇంచార్జి మాణికం ఠాకూర్

#### - అమిత్ షా వ్యాఖ్యలపై నెల్లిమర్లలో నిరసన

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా) జనవరి 9 ప్రభాతవార్త :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల రాష్ట్ర ఇన్‌చార్జ్ మాణిక్యం ఠాకూర్ డిమాండ్ చేశారు. పార్లమెంటును అంబేద్కర్‌ను అవ మానిస్తూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా నవ సత్యాగ్రహం పేరుతో విజయనగరం జిల్లా నియోజక వర్గ కేంద్రం నెల్లిమర్ల రామతీర్థం జంక్షన్‌లో డిసిసి అధ్యక్షుడు విద్యాసాగర్, నెల్లిమర్ల నియోజక వర్గ సమన్వయ కర్త గంటా సతీష్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నిరసన కార్యక్రమం జరిగింది. తొలుత రామతర్థం జంక్షన్‌లోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఇందిరా కాలనీకి వెళ్లి అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కూడా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానికులను ఉద్దేశించి ఠాకూర్ మాట్లాడారు. పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్‌ను అవమానిస్తూ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని అన్నారు. రాజ్యాంగ నిర్మాత గా పేరుగాంచిన అంబేద్కర్ భారత జాతికి దేవుడని కొనియాడారు. ప్రపంచ మేధావిగా గుర్తింపును పొందారని అన్నారు. అటువంటి మహనీయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా తీరుపై రాష్ట్ర పెద్దలు ఖండించక పోవడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ అధ్యక్షుడు , సిడబ్ల్యుసి సభ్యుడు గిడుగు రుద్రరాజు, మస్తాన్ వలి తదితరులు మాట్లాడుతూ రాజ్యాంగ పదవులు అనుభవిస్తున్న వ్యక్తులు అంబేద్కర్‌ను అవమానించడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. నవ సత్యాగ్రహం పేరిట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశమంతా ఆందోళన చేపడుతున్నట్లు చెప్పారు. అమిత్‌షా వెంటనే క్షమాపణ చెప్పకపోతే 26నుంచి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు విద్యాసాగర్, నెల్లిమర్ల, గజపతినగరం, ఎస్.కోట నియోజక వర్గాల సమన్వయ కర్తలు గంటా సతీష్, డాక్టర్ చిత్రాడ దుర్గాప్రసాద్, డాక్టర్ గేదెల తిరుపతి, ఓబిసి జిల్లా చైర్మన్ తారకేశ్వరరావు, నియోజక వర్గ చైర్మన్ రాయల సురేష్, యూత్ కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## విషాదంలో తిరుపతి

### - భక్తుల నిరసన

**తిరుమల,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ వెంకన్న ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార మోక్షమార్గం తెరచుకోవడానికి 48గంటల ముందే తిరుపతిలో విషాదం అలముకుంది. ఆధ్యాత్మికనగరంలో దర్శన టోకెన్లకోసం వచ్చిన 50వేలమంది యాత్రికులను 8ప్రాంతాల్లో నియంత్రించలేని పోలీసు, టిటిడి అధికారులు విఫలమయ్యారు. దీంతో కొన్నిగంటల్లోపే ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం, 40మందివరకు భక్తులు క్షతగాత్రులవడంతో తిరుపతిలో విషాదం అలముకుంది. ఒకచోట, రెండుచోట్ల కాదు....ఏకంగా నాలుగు చోట్ల టోకెన్లు జారీచేసే కేంద్రాల వద్ద ఒక్కసారిగా బుధవారం రాత్రి జరిగిన తోపులాట, తొక్కిసలాట ఘటనలు తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఒరిస్సా, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నలుమూలల నుండి భారీగా తరలి వచ్చిన భక్తుల హృదయాలను కలచివేసింది. ఈ ఘటనలతో పలుచోట్ల తిరుపతిలో సామాన్య భక్తులు నిరసనకు దిగారు. గురువారం ఉదయం తిరుమలకు చేరుకున్న భక్తులను సర్వదర్శనానికి వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లోనికి అనుమతించక పోవడంతో ఏటిసి, ఎంబిసి ప్రాంతాల్లో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నఫళంగా దర్శనాలను నిలిపివేస్తే తమ పరిస్థితి ఏంటనే ఆందోళన చెందారు. టోకెన్లు లేని భక్తులను దర్శనానికి అనుమతించబోమని టిటిడి అధికారులు విజ్ఞప్తి చేసినా భక్తులు ససేమిరా వినిపించుకోలేదు. శుక్రవారం నేడు వైకుంఠ ఏకాదశి, శనివారం వైకుంఠ ద్వాదశి పర్వదినాలు కావడంతో నేటి వేకువజామున 2గంటలకు ఆలయంలోని వైకుంఠద్వారాలను తెరుస్తారు. ఇందుకు సామాన్యభక్తులు భారీగా చేరుకున్నారు. గురువారం సాయంత్రానికి కొండపై విపరీతంగా రద్దీ కనిపించింది. కొండపై వైకుంఠద్వార దర్శనం కోసం విఐపిలు తాకిడి కూడా ఎక్కువైంది. ప్రముఖులు భారీసంఖ్యలో తిరుమలకు రావడంతో వసతి కోసం టిటిడి వసతికల్పన విభాగం అధికారులు తలలుపట్టుకొంటున్నారు.

## సోలార్ పవర్ కార్పొరేషన్ 2025 డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి గొట్టిపాటి



సోలార్ పవర్ కార్పోరేషన్ 2025 డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న మంత్రి గొట్టిపాటిరవికుమార్

**విజయవాడ, జనవరి9, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ సోలార్ పవర్ కార్పోరేషన్ 2025 డైరీ, క్యాలెండర్ ను చీఫ్ సెక్రటరీ కే. విజయానంద్ తో కలిసి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సచివాలయంలోని మూడో బ్లాక్ లోని మంత్రి ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడారు. పునరుత్పాదక రంగానికి ఏపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగానే ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ని రూపొందించినట్లు పేర్కొన్నారు. గతంలో రాష్ట్రాన్ని విడిచి వెళ్లిన పునరుత్పాదక రంగం పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నట్లు మంత్రి వివరించారు. రాష్ట్రంలో సోలార్ పవర్ కార్పోరేషన్ పనితీరును మంత్రి గొట్టిపాటి అభినందించారు. నాణ్యమైన విద్యుత్ ను అందించడంలో కార్పోరేషన్ కృషి అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎస్ కె.విజయానంద్ , ఏపీ జెన్కో ఎండీ చక్రధర్ బాబు, ట్రాన్స్ కో జేఎండీ కీర్తి చెకూరి, సీపీడీసీఎల్ సీఎండీ పఠాన్ శెట్టి రవి సుభాష్ , సోలార్ పవర్ కార్పోరేషన్ ఎండీ కమలాకర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## గేమ్‌ఛేంజరు, డాకు మహారాజ్ సినిమాల టికెట్ ధరల పెంపు 10 రోజులే

**విజయవాడ జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి:** గేమ్ ఛేంజర్, డాకు మహరాజ్ సినిమాల టికెట్ విషయంలో పెంచిన ధరలను పది రోజులకే పరిమితం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. గతంలోనూ ఇదే తరహా ఉత్తర్వులిచ్చామని, అవి ప్రస్తుత సినిమాల విషయంలోనూ వర్తిస్తాయని తెలిపింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్‌ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. గేమ్ చేంజర్ డాకు మహరాజ్ సినిమాల అధిక షోల ప్రదర్శన టికెట్ ధరల పెంపునకు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ గుంటూరుకు చెందిన అరిగెల శ్రీనివాసుల హైకోర్టులో పిల్ వేశారు. న్యాయవాది గుండాల శివప్రసాద్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ టికెట్ ధరలను 14 రోజులు పెంచుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు ఇచ్చిందన్నారు. ఆ సినిమాల కథానాయకులు, ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి బంధువుల కావడంతో అధిక షోలకు, ధరల పెంపునకు అనుమతి ఇచ్చారన్నారు. గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ వేడుకకు వెళ్లి వస్తూ ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో చనిపోయారని చెప్పారు. అర్ధరాత్రి వేళల్లో సినిమా ప్రీమియర్ షోల ప్రదర్శనను నిలిపివేసేలా ఆదేశాల జారీ చేయాలని కోరారు.

## మైనార్టీ వర్గాల పిల్లలు చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలి: మంత్రి ఫరూక్



కొండపల్లి దర్గా వద్ద ఉర్సూ కార్యక్రమంలో మంత్రి ఫరూక్

**విజయవాడ.జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** జీవన మార్గంలో ఏ రంగంలో రాణించాలన్నా , చదువుకోవడం ద్వారానే అది సాధ్యమవుతుందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం అమరావతి లోని తన క్యాంపు కార్యాలయంలో భారతదేశ తొలి ముస్లిం ఉపాధ్యాయురాలిగా, ఆదర్శప్రాయురాలిగా నిలిచిన షేక్ ఫాతిమా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. షేక్ ఫాతిమా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మంత్రి ఫరూక్ మాట్లాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే లతో కలిసి షేక్ ఫాతిమా కలిసి పని చేశారని అన్నారు. బాలికా విద్య కోసం అహర్నిశలు కృషిచేసిన భారత తొలి ముస్లిం ఉపాధ్యాయురాలిగా షేక్ ఫాతిమా కార్యాచరణ అమలు లో ఎన్నో ఇబ్బందులకు, భౌతిక దాడులకు కూడా గురైనప్పటికీ తాను అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేసిన ఘనత సొంతం చేసుకుని భావితరాలకు ఆదర్శప్రాయురాలిగా నిలిచిందని అన్నారు. మైనారిటీ వర్గాలు, ప్రజలందరూ చదువుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. చదువు తోనే తాము అనుకున్న రంగంలో ఉన్నత స్థాయిలోకి చేరేందుకు మార్గం సులభ తరం అవుతుందని అన్నారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి , అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని మంత్రి పేర్కొన్నారు. బాలిక విద్య కోసం ఎంతో కృషి చేసిన షేక్ ఫాతిమా సేవలను ప్రభుత్వం 8వ తరగతి పాఠ్యపుస్తకాల్లో ఆమె జీవిత చరిత్రను, సేవలు, పడిన కష్టాలను సవివరంగా పేర్కొంటూ తెలుగు పాఠ్యపుస్తకంలో చేర్చి తగిన గౌరవం కల్పించడం జరిగిందని మంత్రి ఫరూక్ అన్నారు. అనంతరం విజయవాడ సమీపంలోని కొండపల్లి గ్రామంలో జరిగిన హజరత్ సయ్యద్ షా బొఖారి వారి 428 వ ఉరుసు ముబారక్ ఉరుసు మహోత్సవం తొలి రోజు కార్యక్రమానికి న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ హాజరయ్యారు. మూడు రోజులపాటు ఉరుసు మహోత్సవాన్ని నిర్వాహకులు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. పురాతన దర్గాను సందర్శించిన మంత్రి ఫరూక్ చాదర్ ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫారూక్ షుబ్లీ, పలువురు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు... ఎన్ఎండి ఫరూక్ ఉమ్రా యాత్రకు ఆంధ్రప్రదేశ్ న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఈనెల 10వ తేదీ శుక్రవారం రాత్రి బయలుదేరి వెళ్లనున్నారు. ఉమ్రా యాత్రలో భాగంగా మక్కా, మదీనా ప్రార్థన మందిరాల సందర్శన అనంతరం 18వ తేదీన మంత్రి ఫరూక్ తిరిగి రానున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్రా యాత్రకు బయలుదేరుతున్న మంత్రి ఫరూక్ ను మైనార్టీ సంక్షేమ శాఖ ముఖ్య అధికారులు, ఇంకా పలువురు ముఖ్యులు అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉమ్రా యాత్ర విజయవంతంగా పూర్తి చేసుకొని రావాలని ఆకాంక్షిస్తూ దువా చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం, శాంతి సౌభాగ్యాల కోసం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ఉమ్రా యాత్రలో ప్రార్థిస్తానని పేర్కొన్నారు.

## దుర్గమ్మను దర్శించుకున్న రెవెన్యూ, ఎక్సైజ్‌శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి

**ఇంద్రకీలాద్రి, జనవరి 9, ప్రభాతవార్త :** దుర్గమ్మను గురువారం రాష్ట్ర రెవెన్యూ ఎక్సైజ్‌శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్‌కుమార్ మీనా దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసి , ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే శాశ్వత నిత్యాన్నదాన పథకానికి గుంటూరు వాస్తవ్యులు సి వేంకటేశ్వర్లు, కుటుంబసభ్యులతో కలిసి రు.1,11,116 ల విరాళాన్ని గురువారం అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసి , ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మవారికి గురువారం కామారెడ్డికి చెందిన మాలోతు నవీన్‌కుమార్ ఆలపించిన భక్తిసంగీత నీరాజనం భక్తులను అలరించింది. శుక్లాంబరదరం, అదివో అల్లదివో, నిగమ నిగమాంతరంగ, చూడరమ్మ సతులారా, కనకదుర్గాంభిక

## నేటి నుంచి సంక్రాంతికి మరికొన్ని అదనపు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,జనవరి 9,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల ప్రజలు నూతన సంవత్సరంలో ఆనందోత్సాహాలతో జరుపుకునే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే అదనంగా మరికొన్ని సంక్రాంతి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. హైదరాబాద్ నుంచి కాకినాడ టౌన్ వెళ్లే నెంబర్ 07209ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 10వ తేదీ రాత్రి 8.15గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 8గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కాకినాడ టౌన్ నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07210ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11వ తేదీ సాయంత్రం 5.40గంటలకు కాకినాడ టౌన్ నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.30గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07211 ఎక్స్‌ప్రెస్ ఈ నెల 12న రాత్రి 9.45గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 10.25గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07212ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13వ తేదీ సాయంత్రం 4.35గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.50గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు సర్వీసులు సికింద్రాబాద్, కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల, కర్నూలు, డోన్, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట రైల్వేస్టేషన్లలో నిలుస్తాయి. చర్లపల్లి నుంచి కాకినాడ టౌన్ వెళ్లే నెంబర్ 07213ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11వ తేదీన రాత్రి 8గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7గంటలకు కాకినాడ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కాకినాడ టౌన్ నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07214ఎక్స్‌ప్రెస్

ఈ నెల 12వ తేదీన సాయంత్రం 7.40గంటలకు కాకినాడ టౌనన నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 6.30గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. శ్రీకాకుళం నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07208ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11వ తేదీన మధ్యాహ్నం 2.45గంటలకు శ్రీకాకుళం నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 6.50గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో చర్లపల్లి నుంచి శ్రీకాకుళం వెళ్లే నెంబర్ 07206ఎక్స్‌ప్రెస్ ఈ నెల 12వ తేదీన ఉదయం 9.30గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి అదేరోజు సాయంత్రం 7.10గంటలకు శ్రీకాకుళం చేరుకుంటుంది.


इंडिया पोस्ट पेमेंट्स बैंक | ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్

(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

కార్పొరేట్ కార్యాలయం, స్పీడ్ పోస్ట్ సెంటర్ బిల్డింగ్, భాయ్ వీర్ సింగ్ మార్గ్, న్యూ ఢిల్లీ-110001

**స్కేల్ III, V, VI & VII లలో ఖాళీల యొక్క నియామకం**

ప్రకటన నం. IPPB/CO/HR/RECT/2024-25/05

ఈ దిగువ ఉద్యోగాల నియామకానికి దరఖాస్తులు కోరబడుతున్నవి:

(a) బ్యాక్‌లాగ్ రిజర్వ్ ఖాళీలతో సహా **రెగ్యులర్ ఖాళీల** సంఖ్య (తాత్కాలికం) వివరాలు

| డిపార్ట్‌మెంట్ | స్కేల్ | ఉద్యోగం పేరు | ఉద్యోగాల సంఖ్య | ఖాళీ రిజర్వేషన్ | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | UR | OBC | EWS | SC | ST |
| ఫైనాన్స్ | VI | DGM-ఫైనాన్స్/CFO | 1 | - | 1 | - | - | - |
| | VII | జనరల్ మేనేజర్-ఫైనాన్స్/CFO | | 1 | - | - | - | - |
| టెక్నాలజీ | V | అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ప్రోగ్రాం/వెండార్ మేనేజ్‌మెంట్) | 1 | - | 1 | - | - | - |
| ప్రోడక్ట్ | III | సీనియర్ మేనేజర్ (ప్రోడక్ట్ & సొల్యూషన్స్) | 2 | - | 1 | - | - | 1 |
| ఇంటర్నల్ ఆడిట్ | III | సీనియర్ మేనేజర్ (ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఆడిటర్) | 1 | 1 | - | - | - | - |

(b) బ్యాక్‌లాగ్ రిజర్వ్ ఖాళీలతో సహా **కాంట్రాక్చువల్ ఖాళీల** సంఖ్య (తాత్కాలికం) వివరాలు

| డిపార్ట్‌మెంట్ | ఉద్యోగం/హోదా | ఖాళీల సంఖ్య | ఖాళీ రిజర్వేషన్ | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | UR | OBC | EWS | SC | ST |
| కాంప్లియన్స్ | చీఫ్ కాంప్లియన్స్ ఆఫీసర్ | 1 | - | 1 | - | - | - |
| ఆపరేషన్స్ | చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ | 1 | - | - | - | 1 | - |

భారత ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం వికలాంగ వ్యక్తులకు (కనీసం 40% వికలాంగత) సమాంతర రిజర్వేషన్ వర్తిస్తుంది.

**ముఖ్యమైన తేదీలు:**

| | | |
|---|---|---|
| (i) | ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ దరఖాస్తులకు తెరచు తేది: | 10.01.2025: 10.00 AM |
| (ii) | దరఖాస్తులు ఫీజుతో, ఆన్-లైన్ దాఖలుకు చివరి తేది: | 30.01.2025: 11.59 PM |

సవివర ప్రకటనకు మా అధికారయుత వెబ్‌సైట్ https://ippbonline.com/web/ippb/current-opening దయచేసి దర్శించండి.

ప్రదేశం: న్యూ ఢిల్లీ
తేది: 10.01.2025
సం/- చీఫ్ HR అధికారి

CBC 06346/12/0013/2425

వార్త

మనం ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు. వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.

న-సెయింట్ థెరిస్సా

## సమన్వయ లోపానికి బాధ్యులెవరు?

వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ నిర్వహణతో అధికారుల వైఫల్యంతో ఆరుగురి భక్తుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. సందర్భమేదైనా అనుకోని సంఘటన జరిగిపోయింది. తిరుపతి పట్టణంలో బైరాగి పట్టెడ, విష్ణునివాసం, రామానాయుడు స్కూళ్ల వద్ద వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీ కోసం కౌంటర్‌లు ఏర్పాటు చేశారు తప్ప వేలాది భక్తులు వస్తారన్న అంచనాలున్నా అనుభవలేమి వలనో సమన్వయం లేకనో తగినంత భద్రతా సిబ్బందిని నియమించలేదు. టిటిడి సెక్యూరిటీ కానీ పోలీసు సిబ్బంది కాని ఈ కేంద్రాలవద్ద రద్దీని అదుపు చేయలేక పోయారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలు లేవు. బుధవారం నాటి తొక్కిసలాట ఘటనలో ఆరుగురు దుర్మరణం చెందగా, 44 మంది క్షతగాత్రులయ్యారు. ముక్కోటి ఏకాదశి నాడు వైకుంఠ ద్వార దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య అధికంగా ఉంటుందని అంచనాలు ఉన్నా అధికారుల నిర్ణయ వైఫల్యంతో జరగరాని ప్రాణనష్టం జరిగింది. సరైన పోలీసు బందోబస్తు చేయలేకపోవడం టోకెన్ల జారీ సమయం పట్ల సరైన అవగాహన లేకపోవడమూ ఈ సంఘటనకు కారణాలుగా కనపడ్తున్నాయి. దీనికి తోడు పాత పద్ధతులు, భక్తుల రద్దీ అంచనాలను పరిగణనలోకి తీసుకోకపోవడమూ తప్పిదమే. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి స్వీయ పరిశీలనలోకి వచ్చింది.తిరుపతిలో టోకెన్ల జారీకి ఏర్పాటు చేసిన మూడు కేంద్రాల వద్ద విశేషమైన రద్దీ ఏర్పడింది. కొత్త కేంద్రాలు, కొత్తఏర్పాట్ల పర్యవేక్షణలో లోపం ఉందని స్పష్టంగా తెలుస్తోంది. టోకెన్ల జారీ సమయాలను కూడా ముందుకు ప్రకటించినట్లు జరుగక పోవడమూ రద్దీకి కారణంగా గుర్తించారు. టిక్కెట్ల జారీ సమయంలో క్యూలోకి వెళ్లకముందే గుమిగూడిన జనం తొక్కిసలాటలో ప్రాణాలు వదలడమనేది తిరుపతి చరిత్రలోనే ఇది ప్రథమం. నాలుగు దశాబ్దాల నాడు శ్రీవారి దర్శన సందర్భంగా క్యూలైన్‌లో తొక్కిసలాటకు గురై కొంత మంది మరణించిన విషయం విదితమే. ఇలాంటి సంఘటనలు, సందర్భాలలో రోజుకి లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసినా అందుకు తగ్గట్లు భద్రతా సిబ్బందిని సమకూర్చుకోలేకపోయారు. ఏమయినా బుధవారం నాటి ఘటనకు దేవాలయ అధికారులదే బాధ్యత. సరైన సమాచారం లేకుండా ఉన్నట్టుండి ఒక్కసారిగా క్యూలైన్లలోకి భక్తులను వదలడంతో తొక్కిసలాట చోటు చేసుకుందని భక్తులు టిటిడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవలకాలంలో దేవాలయాల్లో అంతరాలయ దర్శనాలు, ప్రముఖులకు ప్రత్యేక ఏర్పాట్లు,గంటల తరబడి క్యూలైన్ల నిలిపివేత వంటి కారణాలచేత భక్తుల రద్దీ బాగా పెరిగిపోతుంది. వాటిని అదుపులో పెట్టగలిగిన యంత్రాంగాన్ని టిటిడి ఇంతవరకు ఏర్పాటు చేసుకోలేకపోయింది. తొలుత క్యూలైన్‌లు అందుబాటులో ఉన్నా భక్తులను ఆ క్యూల్లోకి ప్రవేశించకుండా బయట రోడ్డుమీదనే ఉంచారు. బుధవారం రాత్రి 9 గంటలకు అస్వస్థురాలైన మహిళ కోసం పద్మావతి పార్కు తలుపుతెరవగా ఒక్కసారిగా ఆ క్యూలోని జనం తోసుకువెళ్లారు. ఇలా క్యూలైన్ల వద్ద ఊపిరాడక చాలా మంది అస్వస్థులైనారు. గాయపడిన వారికి టిటిడి సెక్యూరిటీ సిబ్బంది సిపిఆర్ చేసి వారిని ఆపదనుంచి గట్టెక్కించడంవలన కొన్ని ప్రాణాలైనా ఉపశమించినందుకు వారు అభినందనీయులు. వైద్యచికిత్సలకు రూయా ఆస్పత్రికి తరలించిన క్షతగాత్రులకు సకాలంలో వైద్యం అందలేదు. డాక్టర్లు,నర్సింగ్ సిబ్బంది డ్యూటీ మారే సమయం అని సరిపెట్టుకోలేం.ఇలాంటి జాప్యాలకు ఎవరు బాధ్యత వహిస్తారు. రాత్రి 9 గంటలకు 'క్యూ' తలుపులు ఎలాంటి నోటీసులు లేకుండా తెరవడం దుస్సంఘటన జరిగిన తర్వాత 11 గంటలకు టోకెన్ల జారీకి ఉపక్రమించడమంటే నిర్ణీత సమయాల విషయంలో సిబ్బందికి సరైన మార్గదర్శకత్వం లేదన్నవిషయం విశదమౌతోంది. ఆఖరుకు ఈ దుర్ఘటనకు డిఎస్‌పి తొందరపాటు, ఇంటిలిజెన్స్ వైఫల్యం పేరిట విశ్లేషించడం అధికారులు తమతమ బాధ్యతల నుంచి పలాయనం చిత్తగించడమే. ఇంతకు ముందు దేశంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన తొక్కిసలాట దుర్ఘటనలు చూస్తే ప్రతీదీ వేర్వేరు పరిస్థితులలో జరిగినవే. 2003 ఆగస్టు 27న మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో కుంభమేళా పవిత్రస్నానాల సమయంలో జరిగిన తొక్కిసలాటలో 39 మంది, 2005లో ఆ రాష్ట్రంలోని సతారాం జిల్లాలో మంధర్‌దేవి ఆలయంలో జరిగినతొక్కిసలాటలో 350మంది భక్తులు, రాజస్థాన్‌లోనిచాముండా ఆలయంలో 2008 సెప్టెంబరు 30న జరిగిన తొక్కిసలాటలో 250 మంది మృతిచెందారు. అదే సంవత్సరం హిమాచల్‌ప్రదేశ్‌లోని నైనాదేవి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 162మంది ప్రాణాలు కోల్పోయారు. ఇంతకన్నా దారుణమై తొక్కిసలాట వంతెన కూలిపోతోందన్న ఓ వదంతిని నమ్మిభక్తులు వంతెన మీద నుంచి ఇటూ అటూ పరుగెత్తడంతో 115 మందిని బలితీసుకొంది. మన రాష్ట్రంలోనే గోదావరి పుష్కర సమయంలో జరిగిన తొక్కిసలాటలో 27 మంది ప్రాణాలు కోల్పోయారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2015జులై 14న పుష్కరాలప్రారంభం రోజున గోదావరి ఘాట్‌వద్దకు చేరిన సమయంలో ఈసంఘటన జరిగింది. ఇప్పుడు మళ్లీ ఆయన పాలనలోనే ఈ తొక్కిసలాట దుర్ఘటన జరిగింది. కారణాలేవైనా, కారకులెవరైనా అన్నెంపున్నెం ఎరుగని భక్తులు అమాయకంగా బలైపోయారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై పటిష్ట చర్యలు తీసుకొని మాటల్లో కాకుండా చేతల్లో చూపాలి.

> ఇతరులపై నీ ముందు నిందలు వేసేవాడు, పరుల వద్ద నీపై నిందలు వేయకుండా ఉండలేడు.



సోక్రటీస్

> చేతను మాటగా మార్చడం కంటే మాటను చేతగా మార్చడమే కష్టమని అందరికీ తెలుసు.



మార్టిన్ లూథర్‌కింగ్

## ప్రజావాక్కు



### ఎక్కడ వేసిన గొంగడి అక్కడే

నేరస్తులకేసులగురించి మాట్లాడేటప్పుడురాజకీయ నాయకులు తప్పించుకునే పదం ఏమంటే చట్టం తన పని తాను చేసుకుంటూపోతుందని. నిజంగా అలా జరుగుతోందా అని ప్రశ్నిస్తే ద్వంద సమాధానాలు వస్తున్నాయి. ఉదహరణకు ఏనేరం నిరూపించకుండావట్టినే చంద్రబాబు నాయుడు గారిని 53రోజులు కారాగారం పాలు చేసారు. అదే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మీద అనేక అవినీతి కేసులున్నా, పదిసంవత్సరాల పైగా బైయిల్ మీద ఉన్నా, వేల మీద కోర్టులలో వాయిదాలు పడుతున్నా కేసుల పరిష్కారానికి తీవ్ర జాప్యం జరుగుతుండడాన్ని ఏమనాలి? చట్టం దాని పని అది చేసుకుపోతోందనాలా? కోట్లకొలది కేసులు దేశంలోని అన్ని కోర్టులలోనూ దశాబ్దాల తరబడి పరిష్కారం కాకుండా పేరుకు పోయిన్నాయంటే ఏమనాలి?

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### సమాన విద్య అందించాలి

తెలంగాణ రాష్ట్రంలో 40 శాతం మంది పేదలు బ్రతుకులు ఛిద్ర స్థితిలోనే ఉన్నాయని ఇందిరమ్మ ఇండ్ల సర్వే తెలిపింది. వారి బాగోగుల కోసం ప్రయత్నం చేయవలసి ఉంది. అందుకు సామాజిక భద్రత లేదా సామాజికతతో కూడినఆర్థికభద్రత అందించవలసినఅవసరంఉంది. అయితే ఇందుకు మానవాభివృద్ధి నివేదికను లెక్కలోకి తీసుకోవాల్సినఅవసరంఉంది.తెలంగాణ ఉద్యమం ప్రారంభంలో ఒక స్వేచ్ఛాయుత తెలంగాణకావాలి అని ఒక ప్రజాస్వామిక తెలంగాణ కావాలి అని మాట్లాడుకున్నాం. ఆ దిశగా ప్రయాణం సాగించాం. ఇప్పుడు పరిపూర్ణ హక్కులు కలిగిన తెలంగాణకోసం కొట్లాడుతున్నాం. అందరికి సమానత్వం కలిగిన విద్యను అందించాలి.

-భారత అవినాష్, జనగామ

### ప్రణాళికలు రూపొందించాలి

విపత్కర పరిస్థితులు ఏర్పడడానికి పర్యావరణంలో కలుగుతున్న పెనుమార్పులే ప్రధానకారణం. పట్టణాలు, నగరాలు అతివేగంగా విస్తరిస్తున్నాయి. చెట్లను ఇష్టారాజ్యంగా నరికివేస్తున్నారు.పర్యావరణానికి నష్టం కలుగుతుంది. పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చట్టాలను రూపొందించి, అమలు చేయాలి. ఈదిశగా ప్రభుత్వాలు చట్టాలు రూపకల్పన చేయాలి.

- ఎన్.కృష్ణమోహన్, కర్నూలు జిల్లా

### విశ్వవిద్యాలయ ప్రక్షాళన అవసరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం నగరాల్లో తమిళనాడు, పంజాబ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన కొన్ని యూవర్సిటీల పేర్లతోయధేచ్ఛగా కోర్సులు నిర్వహిస్తున్నారు. వన్ సిట్టింగ్‌లోనే డిగ్రీ సర్టిపికెట్లు ఇస్తామంటూ అమాయక ప్రజాలను బురిడీ కొట్టిస్తున్నారు. పగలు ఉద్యోగం చెసుకుంటూ రాత్రిళ్లుయూనివర్సిటీలకు హాజరై, పరీక్షలు రాస్తే సర్టిఫికెట్లు ఇస్తామని,క్యాంపస్ ఇంటర్వ్యూలను కూడా ఏర్పాటు చేసి ఉద్యోగాలను పొందేందుకు సహాయం చేస్తామని, ఈ నకిలీ విద్యాసంస్థలు ఆకర్షణీయమైన ప్రకటనలతో అమాయకులైన విద్యార్థులనుఆకట్టుకుంటున్నాయి.అవి నకిలీ యూనివర్సిటీలని తెలియని చాలామంది విద్యార్థులు వాటిల్లో ప్రవేశాలు పొందుతున్నారు. తీరా డబ్బు, సమయం వెచ్చించి చదివిన తర్వాత ఆ ధ్రువపత్రాలు చెల్లవని చెబుతుండటంతో తీవ్రంగా నష్టపోతున్నారు.ఇప్పటికైనా ఉన్నత విద్యాశాఖ,ఉన్నత విద్యా మండలి నకిలీ విశ్వవిద్యాలయాలపై దృష్టి పెట్టాలి.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

### పెరుగుతున్న వైద్యం ఖర్చులు

దేశంలో నానాటికీ పెరుగుతున్న వైద్యం ఖర్చులపట్ల సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ వైద్యం పేరిట జరిగే వ్యాపారానికి కళ్ళెం వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఈనేపథ్యంలో ఆస్పత్రిఫీజులు అందుబాటులో ఉండే విధంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ నిబంధనలను కఠినంగా అమలుచేయాల్సిందిగా సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించడం శుభపరిణామం. అయితే, దేశంలోని కార్పొరేట్ ఆస్పత్రులేవీ ఈనిబంధనలను పాటించడం లేదు.ఆరోగ్యంపై పెరుగుతున్న వ్యయం కారణంగా ప్రభుత్వం ఏదైనా కఠినమైన నిబంధనలను రూపొందించినట్లయితే ఆరోగ్య సంరక్షణలో ద్రవ్యోల్బణాన్ని నియంత్రించవచ్చు.

-సి. సాయిరుత్విక్, నల్గొండజిల్లా

### అన్ని పథకాలకు డిజిటల్ కార్డులు

తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు నూతనంగా డిజిటల్ కార్డును అందిస్తుంది. దీనివల్ల ఎంతోమంది ప్రజలు లబ్ధిపొందుతారు. అంతేకాదు వారి ఆరోగ్యసంరక్షణకు, అన్నివిధాల ప్రభుత్వ పథకాలకుకూడా ఈడిజిటల్‌కార్డు ఉపకరించడంహర్షణీయం. అయితే దీన్ని అర్హులకే అందేలా చూడాలి. వీటి జారీ పారదర్శకంగా ఉండాలి. కుల మతాలకు వర్ణాలకు అతీతంగా ఉండాలి.

-పి. అశోక్, జగిత్యాలజిల్లా

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## మళ్లీ మాస్కులే శరణ్యమా?

**కోవిడ్ సోకిన సమయంలో జాగ్రత్తలు పాటించడంలో జాప్యం, కొంతలో కొంత నిర్లక్ష్యం, ఆనక ప్రాణభయం కారణంగా లక్షలాది మంది కరోనా వ్యాధిగ్రస్తులయ్యారు. పుష్కర కాలం నాడే హెచ్‌ఎంపివిని కనిపెట్టినా ఇప్పటికీ దాని నిరోధానికి, నయం చేయడానికి కానీ వాక్సిన్ కనిపెట్టలేకపోవడం తీరా చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందన ప్రభుత్వ ఉదాసీనత వైఖరి కనపడుతోంది. హెచ్‌ఎంపివి చైనా వైరస్ కానేకాదని స్పష్టమైంది. కనుక కాస్తంత ఊరట. అంతే తప్ప ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా అనారోగ్య సమస్యలే.**

వరిగొండ కాశీ విశ్వేశ్వరరావు

సృష్టిలో కనపడిన ప్రతి వైరస్ ప్రమాద భరితం కాకపోయినా తెలిసీ తెలియని పరిజ్ఞానంతో రేకెత్తించే అనుమానాల వల్లనే ప్రజలు ఆందోళన పడుతున్నారనేది జగద్విదితం. అలా అని ఏ వైరస్ వ్యాప్తినీ కొట్టిపారేయలేం. దాదాపు పుష్కరం నాడు నైజీరియాలో 28 మందిని వ్యాధిగ్రస్తులను చేసిన వైరస్ హెచ్‌ఎంపివి ఇన్నాళ్లకు మళ్లీ కనపడి మరోసారి హెచ్చరిస్తోంది. నిజానికి ఈ వైరస్ 2008 నాటికే ఉన్నా అప్పుడప్పుడు కనిపించి వెళ్లిపోతుంటుంది. పెద్ద ప్రమాదకారి కాదు. ఎన్నడూ ప్రాణహానిలేదని, ఇమ్యూనిటీ లేనివారు, బాలలు, వృద్ధులు మాత్రమే ఈ వైరస్ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.ఆ వైరస్ చరిత్రను చూస్తే తెలుస్తుంది. వైరస్‌లన్నీ వ్యాధి కారకాలే అయినా వాటి విజృంభణ తీవ్రతల స్థాయిలో తేడా గోచరిస్తుంది. ఇన్‌ఫ్లూయెంజా, స్పానిష్ ఫ్లూ, ఆసియన్‌ఫ్లూ, సార్స్, మెర్స్ వంటి వైరస్, కొంతకాలం ఉండి కనుమరుగైపోతాయి. ఆ తర్వాత వచ్చిన హైపటైటిస్ వైరస్ ఇప్పటికీ మనుషుల మీద దాడి చేస్తోంది. అయితే ఆ వైరస్ నిరోధానికి వాక్సిన్ కనిపెట్టినందున పెద్ద ప్రమాదం లేనట్లే. కాగా 2019లో చైనా నుంచి దిగుమతి అయిన కొవిడ్ -19 వైరస్ మాత్రం ప్రపంచంలో మానవాళికి తీవ్రప్రాణ నష్టం కలిగించింది. ఎప్పుడు ఏ వైరస్ ప్రవేశించినా వాటి నుండి గట్టెక్కిన సందర్భాలే ఎక్కువ. కాగా కరోనా మహమ్మారి ప్రపంచ వ్యాప్తంగా 68లక్షల మందిని,భారత్‌లో 5.3 లక్షలమందిని పొట్టన పెట్టుకుంది. దాని ప్రభావం కోలుకున్న కరోనా రోగల మీద పడడం దురదృష్టకరం. ఇంటిగ్రేటెడ్ డీసీజ్ సర్వైలైన్స్ ప్రోగ్రామ్ (ఐడిఎస్‌పి) డాటా ప్రకారం చూస్తే దేశంలో ఇన్‌ఫ్లుయెంజా లాంటి అనారోగ్య సమస్యల (ఐఎల్‌ఐ) లేదా తీవ్రశ్వాసకోశ సమస్య (ఎస్ఎఆర్ఐ) కేసుల సంఖ్య అసంఖ్యాకంగా పెరిగిన జాడ ఏదీలేదు. ఒక్కకరోనా వైరస్ మాత్రమే మానవాళిని ఇబ్బంది పెట్టింది. కోవిడ్ 19తో హెచ్‌ఎంపివిని పోల్చవద్దని అది పూర్తిగా కొత్త వైరస్ కనుక నిరోధక శక్తి లేని మానవుల ప్రాణాలతో ఆటలాడుకుని విజృంభించిందని ఢిల్లీ ఎయిమ్స్ ఇంటర్నల్ మెడిసిన్ అడిషనల్ ప్రొఫెసర్ డాక్టర్ నీరజ్ నిశ్చల్ వివరించారు. తాజా హెచ్‌ఎంపివి వైరస్ గూర్చి చెప్పాల్సి వస్తే పదేళ్ల వయసు వచ్చేనాటికి చాలామంది హెచ్‌ఎంపివిని తట్టుకోగల రోగనిరోధక శక్తి అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. దీనికి ప్రత్యేకించి వ్యాక్సిన్ లేకపోయినా కోవిడ్ వ్యాక్సిన్ మూడు డోసులు లేదా ఫ్లూ వ్యాక్సిన్ మూడు డోసులు లేదా ఫ్లూవాక్సిన్ గతంలో తీసుకుని ఉంటే హెచ్‌ఎంపివిని ఎదుర్కొనే రోగనిరోధక శక్తి దానంతటదే వృద్ధి చేసుకుంటుందని బెంగళూరు హెచ్‌సిజి హాస్పిటల్ ఆంకాల జిస్ట్ విశాల్ రోగులకు భరోసానిస్తున్నారు. కోవిడ్ విషాద ఛాయలనుంచి బయటపడక ముందే అంతకన్నా వేగంగా ప్రవేశిస్తున్న హెచ్‌ఎంపివి గురించి కంగారు పడే పరిస్థితి ఇప్పుడు భారతీయుల ఆందోళనకు కారణమైంది. అదీగాక చైనా నుంచి వస్తోందనగానే మరో ఆవేదన. 2001లోనే హ్యూమన్ మెటానిమో వైరస్(హెచ్‌ఎంపివి) ప్రస్తుతం డ్రాగన్ దేశాన్ని ఆందోళనలో ముంచెత్తుతోంది. ఈ వైరస్ వ్యాప్తి చాలా వేగవంతంగా ఉంటుందని, దగ్గుతో వచ్చే తుంపర్లు చాలా ప్రమాదకారియని సబ్బుతో కనీసం 20 సెకండ్లపాటు చేతులు శుభ్రపరుచుకోవాలని తొలి సూచన తప్పక పాటించాలని వైద్య నిపుణులు చెప్పడం చూస్తేమళ్లీ మాస్క్ ధరించడం తప్పని సరిగా అనిపిస్తోంది. గతంలో కోవిడ్ సమయంలో దాని తీవ్రత గుర్తించినా జాగ్రత్తలు పాటించడంలో కాస్త జాప్యం జరిగిందన్నది అందరూ అంగీకరించే విషయమే. లేదు లేదంటూనే కొత్త వైరస్ ఇద్దరికీ సోకింది. నాగ్‌పూర్‌లో రెండు, బెంగుళూరు, గుజరాత్, ఢిల్లీలలో ఒక్కొక్కరికి వెరశి ఇలా మొత్తం ఏడుగురు ఈ వ్యాధితో బాధపడ్తున్నారు. ప్రభుత్వాలు అప్రమత్తమౌతున్న తరుణంలో కేంద్ర ప్రభు



త్వం మార్గదర్శకాలను సూచించింది. వీటిలో ప్రధానంగా 15 సంవత్సరాల లోపు పిల్లలు, వృద్ధులు దీర్ఘకాలిక రోగులు అప్రమత్తంగా ఉండాలి. శ్వాసకోస సంబంధిత ఇన్‌ఫెక్షన్ల నుంచి మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. కేంద్ర ఆరోగ్యశాఖ డైరక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. వేగంగా వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటోంది. అయినా కోవిడ్ అనుభవాలతో జనం తల్లడిల్లిపోతున్నారు. కేవలం దగ్గు, జ్వరం, ముక్కుదిబ్బడంగా ఉండడం సాధారణంగా ఇప్పుడున్న శీతల వాతావరణానికి ఉండే లక్షణాలే. కొత్త వైరస్‌కు కూడా ఇవే లక్షణాలు చెబుతున్నందున, ప్రచార మాధ్యమాల్లో గమనిస్తున్న యావత్ ప్రజానీకం తమ ఆరోగ్యం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఈ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో చలిగాలులకు దూరంగా ఉండడం, దూరప్రయాణాలను వాయిదా వేసుకోవడం మంచిదనే సూచనలు కూడా వినవస్తున్నాయి. ఇంత విస్తృతంగా వ్యాప్తి చెందబోతుందన్న అంచనాలున్నా కూడా ఇది మామూలు వైరస్సే కనుకభయపడాల్సిన అవసరమేమి లేదని ఐసి ఎంఆర్ మాజీ శాస్త్రవేత్త డాక్టర్ రామన్ గంగా ఖేద్కర్ ఊరట కలిగించే మాటలు చెబుతున్నారు. కాగా ప్రపంచ ఆరోగ్య సంస్థ మాత్రం మరో జన్యు పరివర్తన జరిగిందని నమ్మబలుకుతోంది. దీని వలన ఏ మేరకు ప్రజారోగ్యం కలిగిస్తుందో స్పష్టంగా ఎవరూ చెప్పలేకున్నా వారి వారి మాటల్లో నర్మగర్భంగా దాగివున్న ఆందోళనలు గురించి విశ్లేషించడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. గతంలో కోవిడ్ సమయంలో ఇదే జరిగింది. చివరకు ప్రాణాంతకమైంది. ఆనాటి చేదు అనుభవాలు దేశ ప్రజల్ని వెన్నాడుతూనే ఉన్నాయి. హ్యూమన్ మెటానిమో వైరస్ గతంలో మానవాళికి పరిచయమున్న వైరస్సేనని, ప్రపంచ వ్యాప్తంగా పిల్లల్లో సంభవించే శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్‌లలో 12శాతం ఇలాంటివేనని, డాక్టర్లు వివరిస్తున్నారు. ఈ వైరస్ రెస్పిరేల్ వైరస్‌ను పోలి ఉంటుందని నిర్ధారించారు. కాగా చైనాలో ఎంతో మంది ఆసుపత్రుల పాలయ్యారన్న వార్తల నేపథ్యంలో భారత్‌లోనూ ఆసుపత్రులన్నీ సిద్ధమైపోయాయి. ఈ వైరస్ వ్యాప్తి గురించి ఎలాంటి సమాచారం వస్తుందోనని జనమంతా వేచి చూస్తున్నారు. విశేషమేమిటంటే ఈ వైరస్‌పట్ల వైద్య సమాజంలోనూ కలకలం ఉన్నందున తెలంగాణలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ 'నమస్కారం ముద్దు -హ్యాండ్‌షేక్ వద్దు' అనే నినాదంతో ఈ వైరస్ పట్ల అప్రమత్తం చేసే ఆలోచనలో ఉంది. వైరస్ తీవ్రత ఎక్కువైతే బ్రాంకైటిస్,నమోనియాకు దారి తీస్తుందని ఇవి సోకినా కూడా శ్వాసకోస రోగులు బాగా ఇబ్బంది పడతారన్న విషయం తెలిసిందే. శ్వాసకోశ రోగాలైనా న్యూమోనియా వంటి జబ్బులైనా వాటి బారిన పడి ఊపిరాడక తనువు చాలించనివారు లేకపోలేదు. అందుకే శ్వాసకు సంబంధించి వైద్యం ఏ మేరకు మనిషిని బతికిస్తుందోనని భయాందోళనలు వ్యక్తం చేసే పరిస్థితులు తలెత్తాయి. ఐదేళ్ల క్రితం కరోనా బారినపడి ఎంతో మంది మరణించారు. కాని ఆనాడు బతికి బయటపడ్డవారు కూడా అనంతర కాలంలో హృద్రోగం వల్లనో, మరెందు చేతనో మరణించారన్న సమాచారం వినని విన్నాము. శీతాకాలంలో శ్వాసకోశ వ్యాధుల బారిన పడడం సహజమే అయినప్పటికీ రోగనిరోధకత తక్కువగా ఉండేపిల్లలు, వృద్ధులను చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. కోవిడ్ సోకిన సమయంలో జాగ్రత్తలు పాటించడంలో జాప్యం,కొంతలో కొంత నిర్లక్ష్యం, ఆనక ప్రాణభయం కారణంగా లక్షలాది మంది కరోనా వ్యాధిగ్రస్తులయ్యారు. పుష్కర కాలం నాడే హెచ్‌ఎంపివిని కనిపెట్టినా ఇప్పటికీ దాని నిరోధానికి, నయం చేయడానికి కానీ వాక్సిన్ కనిపెట్టలేకపోవడం తీరా చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందన ప్రభుత్వ ఉదాసీనత వైఖరి కనపడుతోంది. హెచ్‌ఎంపివి చైనా వైరస్ కానేకాదని స్పష్టమైంది. కనుక కాస్తంత ఊరట. అంతే తప్ప ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా అనారోగ్య సమస్యలే. ఇదిలాఉండగా చైనా వైరస్ హెచ్‌ఎంపివి కేసుల గుబులు ఆసియా మార్కెట్లకు తాకింది. మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, విదేశీమదుపరుల అమ్మకాల సూచీలను ఒక్కసారిగా నేల చూపులు చూసాయి. సూచీలపతనం ప్రారంభమైంది.మార్కెట్ విలువ దాదాపు రూ.12 లక్షల కోట్ల మేర క్షీణించింది. జనవరి 12నుంచి జరిగే కుంభమేళాకు 40కోట్ల మంది భక్తులు, యాత్రికులు రాగలరని అంచనా.అటువంటి పరిస్థితుల్లో జనం ఎక్కడ గుమికూడడం, జలకాలుష్యం వలన ఇలాంటి వైరస్‌లు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత కేంద్రప్రభుత్వానిదే. ●

## మానవాళిని ఏకం చేసే ప్రధాన సాధనం భాష

బి.మధుపాళి


హిందీ భాష ఒక్క హిందుస్థాన్‌కే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా 610 మిలియన్ల ప్రజలు మాట్లాడుతున్నారు. ఇంగ్లీష్ (1,456 మిలియన్లు), మాండరిన్ చైనీస్ (1,138 మిలియన్లు) తర్వాత అందరూ మాట్లాడే 'ప్రపంచ భాష'గా హిందీకి ప్రత్యేకత ఉన్నది. హిందీ భాష వ్యాప్తిలో సినిమా పాత్ర వెలకట్టలేనిది. ప్రపంచంలోనే అతి పెద్ద బాలీవుడ్ ఫిలిమ్ ఇండస్ట్రీ విడుదల చేస్తున్న హిందీ సినిమాలతో ప్రపంచ దేశాలన్నింటిలో హిందీ విస్తృత ప్రచారం, ఆదరణ, మక్కువ క్రమంగా పెరుగుతున్నది. తొలిసారిగా 10 జనవరి 1975న హిందీభాష ప్రాధాన్యం, మాధుర్యాలు, భాషాభిమానాల ఏకీకరణ, ప్రముఖ రచయితల ప్రస్తావనల లక్ష్యాలతో కూడిన"ప్రపంచ హిందీ మహాసభలు పెద్ద ఎత్తున విజయవంతంగా నిర్వహించారు. ఈ రోజుకు గుర్తుగా 2006 నుంచి ప్రతి ఏటా 10 జనవరిన"ప్రపంచ హిందీ దినోత్సవం లేదా విశ్వ హిందీ దివస్" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది.ప్రపంచ హిందీ దినం సందర్భంగా హిందీ భాషమాట్లాడడం, రచనలు,సాహిత్యం, హిందీ భాషను మాట్లాడే ప్రపంచ మానవాళిని ఏకం చేయడం, సంస్కృతులను ప్రచారం చేయడానికి ఈ వేదికలను ఉపయోగిస్తున్నారు. అంతర్జాతీయ వేదికల్లో హిందీ భాషకు పట్టం కట్టడం,సాహిత్య వారసత్వాల పరిరక్షణ, విద్యాలయాల్లో హిందీ భాష బోధనలను ప్రోత్సహించడం, హిందీ అందాన్ని ఆదరణను తీసుకు వచ్చిన సాహితీవేత్తలను సముచితంగా గౌరవించడం ఈవేదికలో విధిగాజరగాలి. ప్రపంచ హిందీ దినం2025 థీమ్‌గా ఏకత, సాంస్కృతిక ఆత్మగౌరవ ప్రపంచ గొంతుకహిందీ"అనబడే అంశాన్ని తీసు






కొని ప్రచారం చేస్తున్నారు. డిజిటల్ అంతర్జాల సాంకేతిక ప్రపంచ ఏకీకరణలో హిందీకూడా ప్రధాన భూమిక నిర్వహించే విధంగా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని భాషాభిమానులు కోరుకుంటున్నారు.సంస్కృత భాష నుండి జనించిన ఇండో ఆర్యన్ భాషగానే కాకుండా ఇండోయూరోపియన్ భాషగా కూడా హిందీకి పేరుంది. ఈ కారణంగానే యూరోపియన్ భాషలతో,ముఖ్యంగా ఆంగ్లభాషతో హిందీకి పలు సారూప్యతలు కనిపిస్తాయి. భారత దేశంలో అధికారిక భాషగా హిందీకి ప్రత్యేకస్థానం ఇవ్వబడింది.మన దేశంలో 345మిలియన్ల ప్రజలు హిందీమాట్లాడితే ప్రపంచవ్యాప్తంగా దాదాపు 610 మిలియన్ల జనులు హిందీభాషలో సంభాషిస్తున్నారు. ఆసియాఖండంలో అధిక జనులు హిందీ మాట్లాడుతుండగా దక్షిణ ఆఫ్రికా, అమెరికా,ఫిజీ, మారిషస్, బంగ్లాదేశ్, యెమన్, ఉగాండా లాంటి దేశాల్లో కూడా భాష పోషణ కనిపిస్తుంది. నేడు మేధో వలసలు పెరగడంతో ప్రపంచ దేశాలకు కూడా హిందీవిస్తరించడం క్రమంగా పెరుగుతున్నది.దేవనగరి లిపిలో ప్రకటించే హిందీకి మృదుభాషగా కీర్తిఉన్నది. ఉత్తరభారతంలోని రాష్ట్రాల ప్రజలు హిందీ భాషను అధికంగా వినియోగిస్తున్నారు.14సెప్టెంబర్ 1949 రోజున హిందీని అధికారిక భారత భాషగా తీర్మానించిన కారణంగా 14సెప్టెంబర్ రోజున జాతీయ హిందీ దినం కూడా ప్రతి ఏటానిర్వహించుకుంటున్నారు. హిందీభాషను విశ్వవ్యాప్తంగా ప్రచారం చేయడం,హిందీభాష సంస్కృతులను కాపాడడం, విద్యాపరంగా ప్రోత్సహించడం, భాషను కాపాడుకోవడం,సాంస్కృతిక వినియమ మాధ్యమాల, అంతర్జాతీయ ఏకీకరణ సాధనంగా వినియోగించడానికి ప్రతిఒక్క భాషాభిమాని కృషిచేయాలి. హిందీభాష విద్యాబోధనలు, సాంస్కృతిక వేడుకలు, ప్రచార మాధ్యమాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించే వేదికగా ఉపయోగపడాలి. ●

## భారత్‌ను పీడిస్తున్న రుణభారం, రూపాయి పతనం



మేకిరి దామోదర్

మన దేశం రుణభారంలో కూరుకపోవడంతో ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. సంపన్న, పెట్టుబడిదారి దేశాలు లాభార్జనే ధ్యేయంగా పెట్టుబడి పెడుతున్నవేళ, రుణభారం నానాటికీ కొండగా పెరిగిపోతోంది. పాలకులకు ముందుచూపు ఆర్థిక క్రమశిక్షణ లేని విధానాలు అవలంభించడంతో మన దేశంలోని పెట్టుబడులకు భద్రత కరువవుతుందని పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు భావిస్తున్నా దరిమిలా పెట్టుబడులు ఇతర దేశాలకు తరలిపోతాయి. అప్పుల ఊబిలో చిక్కుకున్న దేశంలో వాటికి వడ్డీలకే సర్కారీ ఆదాయం కరిగిపోతుంది. అభివృద్ధి అనేది అందని ద్రాక్షగానే మిగిలిపోతుంది. ఇలాంటి విధానాల మూలంగానే సమాజంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి. ఒక్కశాతం జనాభా చేతిలోనే దేశ ఆర్థిక సంపద కేంద్రీకృతం అవుతుంది. దీనితో సమ్మిళిత అభివృద్ధి అనేది సాధ్యం కావడం లేదు. మన ప్రజాస్వామ్య దేశంలో ఐదేళ్లకు ఓసారి ఎన్నికల్లో అధికారం చేపట్టడానికి దేశం, రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులపై అవగాహన లేకుండా పార్టీలు అమలు చేయలేని హామీలను ఇస్తుంటారు. ఆ తర్వాత వాటి అమలుకు అప్పులు చేసే కాలం గడిపేస్తారు. ఇలాంటి ప్రభుత్వాల విధానాలతో అప్పులు పెరిగిపోతున్నాయి.వాటి వడ్డీలకు మళ్లీ అప్పులు చేస్తున్నారు. అంతర్జాతీయ ఆర్థిక పరపతి తగ్గిపోతుంది. అప్పులు, పెట్టుబడులు పుట్టని తీరుకు దారితీస్తుంది. ఆమేరకు 2025 మార్చి కల్లా మొత్తం రుణభారం రూ,181.6 లక్షల కోట్లకు చేరుతుందన్న అంచనాలు ఉన్నాయి. భారతదేశంలో ప్రభుత్వం చేసిన అప్పుల్లో 67శాతం కేంద్రం ఖాతాలోనిదే. మిగిలింది రాష్ట్రాలు చేసినవి. దేశం, రాష్ట్రాలు ఆర్థిక క్రమశిక్షణ, బడ్జెట్ నిర్వహణ నిబంధనలు విస్మరిస్తూ ఆర్థిక నిపుణుల సూచనలు పాటించకుండా మరీ పరిమితికి మించి అప్పులు చేస్తున్నాయి. ఇలా తెలుగు రాష్ట్రాల్లో గత ప్రభుత్వాలు చేసిన అప్పులు గుదిబండగా మారాయి. మరోవైపు ఆదాయం మెరుగు కాకపోవడంతో సంక్షేమ పథకాల అమలు కోసం తరచూ అప్పులు చేయవలసి వస్తుంది. కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చులు (దుబారాను)తగ్గించుకొని ఆదాయం పెంచే మార్గాలను చిత్తశుద్ధితో అమలు చేయాలి. సంపన్న, పెట్టుబడిదారుల సంపదపై అదనపు పన్నులు వేసి, పనుల ఎగవేతను కఠినంగా అరికట్టాలి. ఆర్థిక క్రమశిక్షణ పాటించక,ఆర్థిక నిపుణుల సూచనలను లెక్కచేయని పొరుగు దేశాలైన పాకిస్థాన్, శ్రీలంక దేశాల్లోని దుర్భర పరిస్థితి నుంచి గుణ



పాఠం నేర్చుకోవాలి. లేదంటే? దేశం ఆర్థిక విపత్తును (సంక్షోభాన్ని)ఎదుర్కోవాల్సి వస్తుంది.అధికారమే ధ్యేయంగా దేశ,రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకోకుండా, ఆర్థిక నిపుణుల సూచనలు పాటించకుండా ఇలానే ప్రభుత్వాలు పాలనా విధానాలు కొనసాగితే ఆర్థిక ఎమర్జెన్సీకి దారితీస్తుంది. ఆ తర్వాత ఎన్ని ప్రయత్నాలు చేసిన మరణానంతరం మందు (ఔషధం) ఇవ్వడం లాంటిదే అవుతుంది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్లో రూపాయి విలువ భారత కరెన్సీ చరిత్రలోనే అత్యంత కనిష్ట (క్షీణ) దశకు పతనమవుతోంది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే 85.79 కనిష్ట స్థాయికి దిగజారింది. 'రూపాయి పతనం గత పది ఏళ్లలో మారకపు విలువ ఎంతగా తగ్గిందంటే? ఇలా.. 2015లో 66.15, 2016లో 67.93, 2017లో 63.87, 2018లో69.77 2019లో 71.38, 2020లో73.07, 2021లో 74.34 2022లో 82.74, 2023లో 83.21 2024లో 84.70 డిసెంబర్ 3దాకా. ఆధారం లోక్‌సభలో కేంద్రం వెల్లడించిన వివరాలు.రూపాయి పతనానికి కారణాలు ఎగుమతులకన్నా దిగుమతులు ఎక్కువగా ఉండడం, కరెంటు ఖాతా లోటు, ముడి చమురు ధరలు పెరుగుదల తదితర అంతర్జాతీయ దేశీయంగా, ఆర్థిక క్రమశిక్షణ లేమి, దుబారా పెరిగిపోవడం, ఎగుమతులు పెంచి, దిగుబతులు తగ్గించుకోవడంలో పాలన విధానంలో చిత్తశుద్ధి లేకపోవడం లాంటి తదితర విధానాల మూలంగా రూపాయి పతనానికి దారితీస్తుంది. మన దేశ జనాభాలో 60శాతం 35ఏళ్ల లోపువారే. ఈ యువశక్తిని జనాభాలో సగభాగమైన మహిళా శక్తిని నిపుణ వనరులుగా తీర్చిదిద్ది ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించబడాలి. అలా దేశ ఉత్పాదక శక్తి పెంచుకోవడంవల్ల ప్రగతికి దారులు పడతాయి. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోతుందన్న సర్కారీ ప్రచారంతోడు జీడీపీ మెరుపులకు సమాంతరంగా జనం బతుకుల్లో వెలుగులు నింపాలి.అంటే ఉపాధి సహిత అభివృద్ధి జరగాలి. మన దేశం వ్యవసాయ ఆధారిత జనాభా 60శాతంకు పైగా ఉంటారు. అందువల్ల వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో సంపన్న దేశాలతో పోటీపడి అభివృద్ధిని సాధించాలి. అతి ప్రధానంగా దిగుమతులపై దృష్టిసారించి, ఆయా దిగుమతుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించి ఎగుమతులు చేసే స్థాయికి చేరుకునే విధానాలు రూపొందించాలి. మన దేశంలో అవినీతి, నిర్లక్ష్యం సమూలంగా నిర్మూలించబడాలి. దేశ సంపద గుప్పెడు మంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా చేస్తూ, సమంగా పంచబడినప్పుడే సమ్మిళిత ప్రగతి సాధ్యపడుతుంది. అలాంటి చిత్తశుద్ధితో కూడిన విధానాలు అమలు చేయాలి. ప్రజాస్వామ్య దేశంలో బహుళ పార్టీల పాలన విధానం లో అధికార దాహంతో దేశ ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా ఓటుబ్యాంకు పథకాలకు చరమగీతం పాడాలి. ప్రపంచంలోనే అతి గొప్ప ప్రజాస్వామ్యం దేశంగా వెలుగొందుతున్న వేళ ఆ కీర్తికి కళంకం రాకుండా సమ్మిళిత అభివృద్ధికి పాటుపడండి. ●

# విజయవాడ వార్త

## అన్న క్యాంటీన్లను నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలి
### -కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 9,ప్రభాతవార్త:** అన్న క్యాంటీన్లను నోడల్ ఆఫీసర్లు అందరూ ప్రతి రోజు నిత్యం పర్యవేక్షిస్తూ ఎటువంటి అసౌకర్యం,పారిశుధ్య నిర్వహణలో లోపం



లేకుండా చూసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగర పర్యటనలో భాగంగా ఆయన గురువారం గాంధీ మున్సిపల్ హైస్కూలు వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. అన్న క్యాంటీన్లో మరుగుదొడ్ల నిర్వహణ త్రాగునీటి,వాడుక నీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. సదరు హైస్కూలులో వాటర్ ట్యాంకు వద్ద పబ్లిక్ టాయిలెట్లను పరిశీలించారు. నిత్యం నగరంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్లను అధికారులు పర్యవేక్షిస్తూ పరిశుభ్రంగా ఉంచుతూ నిరంతర పర్యవేక్షనలో ఎటువంటి మరమ్మత్తులు లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం తన పర్యటనలో భాగంగా దుర్గా ఘాట్ వద్ద ఉన్న టాయిలెట్లను పరిశీలించి,ఆ ప్రదేశంలో నిత్యం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది కాబట్టి తగు జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాబోయే ఎండా కాలంలో ప్రజలకు త్రాగునీటి సరఫరాలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని, అందుకు అధికారులందరూ ముఖ్యంగా స్థానిక కార్పొరేటర్లు, ఎమినిటీలతో మాట్లాడి ఆ ప్రాంతానికి తగ్గట్టు ప్రణాళికను సిద్దం చేయాలన్నారు.నగరంలో ఉన్న రోడ్లలో పాట్ హోల్స్ వద్ద వేసే ప్యాచ్ వర్క్‌లు నాణ్యతా ప్రమాణాలతో వేయాలని రోడ్డుతో సరిసమానంగా ఉండేటట్లు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్,ఇంఛార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబూ శ్రీనివాస్, సూపరింటెండింగ్ ఇంజనీర్లు పి.సత్యన్నారాయణ, పి.సత్యకుమారి,ఎఇ వెంకటేశ్వరరెడ్డి,సానిటరీ సూపర్‌వైజర్లు,సెక్రటరీలు పాల్గొన్నారు.

## అదనపు అంతస్థుల పై నూతన పన్నులు
### నగర వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 9,ప్రభాతవార్త :** నగర వ్యాప్తంగా పన్నుల స్పెషల్ డ్రైవ్ జరుగుతోంది. దీనిని పరిశీలించిన కమీషనర్ ధ్యానచంద్ర మాట్లాడతూ రెవిన్యూ విభాగపు సిబ్బంది అంటే సచివాలయం అడ్వాన్స్ సెక్రటరీలు,రెవిన్యూ ఇనస్పెక్టర్‌లు వారి వారి పరిధిలో నూతనంగా



నిర్మించిన భవనాలకు అదనపు అంతస్థుల నిర్మాణం,భవనం వాడుకలో మార్పులను గుర్తించి ఆ భవనాల ఇంటి పన్నులను క్రమబద్ధీకరిస్తున్నా మన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆదేశాలననుసరించి ఇంకా గుర్తించకుండా మిగిలిపోయిన భవనాలకు స్పెషల్ డ్రైవ్ చేపట్టడానికి నిర్ణయించామని,కావున ఎడ్మిన్ సెక్రటరీలు,ఆర్ఐలు,గుర్తించిన నూతన భవనాలకు ప్రజలు సహకరించి వారి ఆస్థి దస్తావేజుల నకళ్ళను అందచేసి పన్నులు విధించడానికి,గుర్తించని భవనాల యజమానులు కూడ స్వచ్ఛంధంగా సంబంధిత సచివాలయంలో ధరఖాస్తు చేసుకొని ఈ స్పెషల్ డ్రైవ్‌ను ఉపయోగించుకొని,విజయవాడ నగరాభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ పర్యటనలో డిప్యూటీ కమీషనర్ రెవిన్యూ జి.సృజన,రెవిన్యూ ఇనస్పెక్టర్లు,అడ్మిన్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## సహాయ మాత ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్


**చందర్లపాడు జనవరి 9 ప్రభాతవార్త :** చందర్లపాడు మండల పరిధిలోని పాత బెల్లంకొండ వారి పాలెం గ్రామం నందు నిత్య సహాయ మాత ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమి నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందిగామ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య విచ్చేశారు. సందర్భంగా ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ పాపుల కొరకు లోక రక్షకుడైన ఏసుప్రభువు పుట్టి ఉన్నారన్నారు. నిత్స సహాయ మాత ప్రతిష్ట మహోత్సవాల్లో పాల్గొనటం దైవ సంకల్పమే అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు క్రైస్తవ సోదర సోదరీమణులు మరియు కూటమి నేతలు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో నోట్ బుక్స్ మరియు పెన్నులను విద్యార్థిని విద్యార్థులకు నందిగామ శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య చేతులతో అందజేయడం జరిగినది.


## ముగిసిన రెవిన్యూ సదస్సులు

**నందిగామ జనవరి 9 ప్రభాతవార్త :** భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డిసెంబర్ 6వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు గ్రామాలలో నిర్వహించిన ముగింపు రెవెన్యూ సదస్సులకు 434 మంది రైతులు భూ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్నారని తాసిల్దార్ నూతక్కి సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సురేష్ బాబు మాట్లాడుతూ భూ సమస్యలపై 434 మంది రైతులు దరఖాస్తులు చేసుకోగా గురువారం వరకు పట్టాదారు పాసుపుస్తకాలు అడంగుల సవరణ 326 రైతులు, 108 రైతులు భూ సర్వేలకు దరఖాస్తులు చేసుకోగా వీటిలో పట్టాదారు పాస్ పుస్తకాలు అడంగుల సవరణకు చేసుకున్న దరఖాస్తుల్లో 179 పరిష్కారం అయ్యాయని మరో 147 దరఖాస్తులు పరిష్కారం చేయవలసి ఉన్నదని భూ సర్వే రైతులు చేసుకున్న 108 దరఖాస్తుల్లో 37 పరిష్కరించగా మరో 71 దరఖాస్తులు పరిష్కారం చేయవలసి ఉన్నదని తామిల్దార్ తెలిపారు. 45 రోజుల్లోపుఅన్ని దరఖాస్తులు పరిష్కారం చేస్తామని, తెలిపారు. ఆయా గ్రామాలలో రెవిన్యూ సదస్సులు జరిగిన సమయంలో అందుబాటులో లేని సమయంలో అందుబాటులో లేని రైతులు భూ సమస్యలపై దరఖాస్తులు తాసిల్దార్ కార్యాలయంలో అందజేయాలని తాసిల్దార్ సురేష్ బాబు తెలిపారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తహసిల్దార్ సురేష్ బాబు.



## స్వయం సహాయక సంఘాలకు 20,9613వేల చెక్కులు పంపిణీ

**తెనాలి, జనవరి 9 (ప్రభాతవార్త) :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి చేయూతగా నిలవడంతో పాటు స్వయం సహాయక సంఘాల పురోభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. స్థానిక కొత్తపేటలోని



కళాక్షేత్రం ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మున్సిపల్ కమీషనర్ బి.శేషన్న అధ్యక్షత వహించిన సభలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలతో పాటుగా, తెనాలి నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామన్నారు. వివిధ అంశాలను ప్రస్తావిస్తూ మంత్రి నాదెండ్ల మనోహర్ తమ సుదీర్ఘ ప్రసంగంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. అనంతరం తెనాలి అర్బన్ రూరల్ గ్రామాల స్వయం సహాయక సంఘాలకు 20కోట్ల96లక్షల13వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రధిక, ఎంపీడీవో అత్తోట దీప్తి, మెప్మా అధికారులు పాల్గొన్నారు.

## నేడు సీఎంచే నరెడ్కో ప్రాపర్టీ షో ప్రారంభోత్సవం

**గుంటూరు కలెక్టరేట్,జనవరి 9,ప్రభాతవార్త :** స్థానిక సంభాలగుడులోని చేబ్రోలు హనుమయ్య కంపెనీ ప్రాంగణంలో శుక్రవారం జరిగే 12వ నరెడ్కో ప్రాపర్టీ షో ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరుకానున్న నేపథ్యంలో అక్కడ ఏరా ్ట్లను గురువారం



జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి,జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్,జీఎంసి కమిషనర్ పులి శ్రీనివాసులు లతో కలసి పరిశీలించారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ క్రమబద్దీకరణ,వాహనాల పార్కింగ్,భద్రతాఏర్పాట్లు,తాగునీటి ఏర్పాట్లు,మొబైల్ టాయిలెట్స్ ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు.ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.రింగురోడ్డులోని శ్రీకన్వెన్షన్ వద్ద హెలిప్యాడ్ ఏరా ్ట్లను పరిశీలించారు.కార్యక్రమంలో గుంటూరు ఆర్డిఓ శ్రీనివాసరావు,అడిషనల్ ఎస్పీ క్రైమ్ సుప్రజా,వెస్ట్ డిఎస్పీ బి.మెహర్ జయరాంప్రసాద్,ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీనివాసమూర్తి,ఈఈ విశ్వనాథరెడ్డి,డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి,జిఎంసి అధనపు కమీషనర్ ఓబులేశు,సిటి ప్లానర్ రాంబాబు,ఎసీ నాగమల్లేశ్వరరావు,సిఎంఓహెచ్ డాక్టర్ అమృత,పశ్చిమ మండల తహశీల్దార్ వెంకటేశ్వర్లు,తూర్పు మండల తహసీల్దార్ నగేష్,నరేడ్కో ప్రాపర్టీ షో ఛైర్మన్ గద్దె తిరుపతిరావు,ప్రెసిడెంట్ నాగవంశీ తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

మంగళగిరి,జనవరి 9,ప్రభాతవార్త : ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెకు ్కలను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో టిడిపి నాయకులు గురువారం లబ్దిదారులకు అందజేశారు.పట్టణ పరిధిలోని 23వార్డుకు చెందిన దాసరి కళావతి కి రూ.97,196లు,15వ వార్డు బాదంగంటి కార్తీక్ కు రూ.53,400లు,ఎన్‌సిసి రోడ్డుకు చెందిన శిరందాస్ యోగ ప్రియాకు రూ.44,406లు, వెజిటబుల్ మార్కెట్‌కు చెందిన పూజల బాలయ్యకు రూ.30,786,మార ్కండేయకాలనీ చెందిన పందేటి తిరుపతయ్యకు రూ.27,941లు, షేక్ నసీమాకు రూ.30,786,ద్వారకానగర్ కు చెందిన తిరుమలశెట్టి రాఘవేంద్రకు రూ.25,350లు విలువైన చెక్కులను టిడిపి నాయకులు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తమను ఆదుకున్నందుకు లబ్దిదారులు హర్షం వ్యక్తంచేస్తూ సిఎం చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఆరోగ్యసమస్యలతో ఆర్థికంగా చితికిపోయిన తమకు ముఖ్యమంత్రి సహాయనిధి చేయూత నిస్తుందని వారు పేర్కొన్నారు.

## గర్భిణీ స్త్రీలు విలువలతో కూడిన పోషకాహారాన్ని తీసుకోవాలి

**నందిగామ జనవరి 9 ప్రభాతవార్త:** గర్భిణీ స్త్రీలకు పోషకాహారం విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని నందిగామ ఆర్డీవో బాలకృష్ణ గర్భిణీ స్త్రీలకు సూచించారు. నందిగామ ఆర్‌డీవో సౌజన్యంతో పమ్మా ప్రోగ్రాం లో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం స్థానిక గరవ్నమెంట్ హాస్పటల్ నందు గురువారం నిర్వహించారు. స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు ప్రతి నెల 9వ తారీఖున గర్భిణీ స్త్రీలకు పమ్మా ప్రోగ్రాం నిర్వహిస్తారని దానిలో భాగంగా గర్భిణీ స్త్రీలకు ఆహారం పౌష్టికాహార పంపిణీ కార్యక్రమమును అందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమాన్ని స్వర్గీయ దేవినేని వెంకటరమణ ప్రభుత్వ హాస్పటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. నందిగామ డివిజనల్ అధికారి కే బాలకృష్ణ వారి సౌజన్యంతో ఏరియా హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలకు భోజనం పౌష్టికాహారం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్నెంట్ సత్యనారాయణ గైనకాలజిస్ట్ సీతారావమ్మ మాధవి లత హెడ్ నర్సు సూర్యవతి వార్లు గర్భిణీ స్త్రీలకు ఆహారం అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

## సచివాలయ కార్యదర్శులు బాధ్యతతో విధులు నిర్వహించాలి : కమిషనరు

**గుంటూరు కార్పొరేషన్, జనవరి 9 ప్రభాతవార్త :** సచివాలయ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో బాధ్యతతో విధులు నిర్వహించాలని, రోడ్లు, డ్రైన్ల ఆక్రమణలను తొలి దశలోనే అడ్డుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. గురువారం కమిషనర్ కోబాల్ట్‌పేట, పట్టాభిపురం, తారకరామనగర్ ప్రాంతాల్లో పర్యటించి సచివాలయ కార్యదర్శులకు, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు స్థానికంగా ఎదుర్కొనే పారిశుద్ధ్యం, వీధి దీపాలు, త్రాగునీటి సరఫరా సమస్యలపై సచివాలయ కార్యదర్శులు సంయుక్తంగా బాధ్యత తీసుకోవాలని, ప్రతి రోజు సచివాలయ పరిధిలో ప్రజలతో మమేకమవుతూ సమస్యల పరిష్కారానికి



చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా రోడ్లు, డ్రైన్ల ఆక్రమణలను తొలి దశలోనే అడ్డుకోవాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని, పనులను నేరుగా పరిశీలించిన తదుపరే బిల్లుల చెల్లింపుకు ప్రాసెస్ చేస్తామన్నారు. ఇంజనీరింగ్ అధికారులు నూతన రోడ్ల ఏర్పాటు ప్రతిపాదనల్లో తప్పనిసరిగా ఎండ్ టు ఎండ్ రోడ్డు, డ్రైన్లు ఉండేలా చూడాలన్నారు. తారకరామ నగర్‌రోడ్డు విస్తరణ పనులకు ఆర్డిపిని వేగంగా సిద్ధం చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. పర్యటనలో డిఈఈ రమేష్‌బాబు, శ్రీనివాస్, ఏసిపి రెహ్మాన్, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తూర్పును రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే నజీర్

**గుంటూరు క్రైమ్,జనవరి 9,ప్రభాతవార్త :** గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సమస్యలు ఒక్కొక్కటి పరిష్కారం అవుతున్నాయని,ప్రతి గడప సంతోషాల హరివిల్లు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నజీర్ తెలిపారు.గురువారం నగరంలోని వివిధ ప్రాంతాల్లో రూ.77.45లక్షల విలువైన సిసి రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాయికృష్ణ నగర్‌లోని 2వ లైన్ నుంచి ఐపిడికాలనీ మెయిన్‌రోడ్డు వరకు రూ.58లక్షలు,రెడ్లబజార్ 3వ లైన్ లో రూ.9.50లక్షలు,సోడా బజార్‌లో రూ.9.95 లక్షలతోసీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక మారుమూల రోడ్లకు కూడా మహర్ధశ పడుతుందని ఇది ప్రజలు



అందించిన విజయమని పేర్కొన్నారు.స్వర్ణాంధ్ర 2047 విజన్‌కు మద్దతుగా ప్రధానమంత్రి మోడీ విశాఖపట్నంలో రూ.2.08లక్షల కోట్లతో వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడం చంద్రబాబు నాయుడు దార్శనికతకు నిదర్శనమని పేర్కొన్నారు.ప్రజలు,ప్రభుత్వ సహకారంతో తూర్పు నియోజకవర్గాన్ని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు.కార్యక్రమంలో కార్పొరేటర్ సంకూరి శ్రీను,సురే శ్రీను,ఈర్ల గురవయ్య,హరికృష్ణ గౌస్,పాటిబండ్ల శ్రీను,చెన్నుపాటి రాజశేఖర్,టిడిపి నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

## హుండీ లెక్కింపు

**నందిగామ జనవరి 9 ప్రభాతవార్త:** నందిగామ మండలం అంబారుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్తెమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గురువారం హుండీ కానుకలు లెక్కింపు నిర్వహించారు. నందిగామ డివిజన్ దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ జి పవన్ కల్యాన్ పర్యవేక్షణలో అమ్మవారికి భక్తులు



సమర్పించిన కానుకలద్వారా రెండు నెలలకు 619475 రూపాయల ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో గెల్లి హరి గోపీనాథ్ బాబు తెలిపారు. ఈ కానుకల లెక్కింపులో పరిటాల శివ దుర్గా సాయి సేవ మండలి సభ్యులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## 50వేలమందికి ప్రొఫెషనల్‌స్కిల్స్‌లో శిక్షణ

అమరావతి /కుప్పం, జనవరి 9, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 50వేల మంది యువతకు గ్రీన్ మరియు ప్రొఫెషనల్ స్కిల్స్‌లో శిక్షణ ఇస్తున్నట్లు 1ఎం1బి అకాడమి నిర్వహకులు తెలిపారు. కుప్పంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని వెల్లడించారు. యునైటెడ్ నేషన్స్ గుర్తింపుపొందిన 1ఎం1బి ఫౌండేషన్ (వన్‌మిలియన్ ఫర్ వన్ బిలియన్ – కుప్పం ఏరియా డెవలెప్‌మెంట్ అథారిటీ (కడ)తో కలిసి అకాడమి కెరియర్ రెడినెస్ సెంటర్‌ను ప్రారంభించింది. ఏపిని సాంకేతికంగా అభివృద్ధి చేసి స్థిరమైన రాష్ట్రంగా మార్చాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పానుసారం ఈ సంస్థను సిఎం చేతులమీదుగా ప్రారంభించారు. 18 సంవత్సరాలు పైబడిన



యువతకు గ్రీన్ ఉద్యోగాలు, వ్యవస్థాపకత ల్లో రాణించడానికి కావాల్సిన నైపుణ్యాలు, అనుభవాలను అందిస్తామని సంస్థ నిర్వహకులు తెలిపారు. పునరుద్ధరణ శక్తి, ఎలక్ట్రిక్ మొబిలిటి, స్థిరమైన వ్యవసాయం, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తదితర రంగాల్లో శిక్షణ ఇస్తామని 1ఎం1బి స్థాపకుడు మనవ్ సుభోధ్ వెల్లడించారు. ఈ శిక్షణద్వారా కుప్పంతోపాటు చుట్టుపక్కల యువతకు స్థిరమైన ఉద్యోగావకాశాలు కల్పించబడతాయని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మట్ అన్నారు.

## ఏకత్వా పాఠశాలలో అంబరానంటిన సంక్రాంతి సంబరాలు

**వీరులపాడు జనవరి 9 ప్రభాతవార్త:** తెలుగు ప్రజలు ఎంతో ఇష్టంగా జరుపుకునే పండుగ ఏకత్వ పాఠశాల ఫౌండర్ డైరెక్టర్ అమరనేని మనోజ్ అన్నారు. వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలోని ఏకత్వా పాఠశాలలో సంక్రాంతి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు చిన్నారులకు భోగి పళ్ళు పోసి మురిసిపోయారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ మొదటి రోజు భోగి, రెండవ రోజు మకర సంక్రాంతి మూడవ రోజు కనుమ కొన్ని ప్రాంతాలలో నాలుగవ రోజు ముక్కనుమగా జరుపుకుంటారు. ఈ మూడు రోజులలో



మొదటి రోజు బోగిమంటలతో రెండవ రోజు పొంగలి, పిండివంటలతో పితృదేవతల దేవుళ్ళ పూజలతో మూడవ రోజు గో పూజలతో అలాగే మాంసప్రియులకు మంచి కూరలతో మూడు రోజుల పండుగ ఎంతో ఆనందంగా కొనసాగుతుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడపా నాగ సూర్యవతి సంక్రాంతి అంటే రైతుల పండుగ అని పిలుస్తారు. ఎందుకంటే అప్పుడే చేతికి వచ్చిన పంటలతో ఊరువాడ రైతులంతా కలసి మూడు రోజులపాటు సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించకుంటారు. ఈ కార్యక్రమంలో ఏకత్వా చైర్మన్ అమరనేని రమేష్ బాబు పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ అమరనేని సింధూర డీన్ సురేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## ఘనంగా కాకతీయ సిబిఎస్ స్కూల్ నందు కాకతీయ సంక్రాంతి సంబరాలు

నందిగామ జనవరి 9 ప్రభాతవార్త: పల్లెటూరు వాతావరణం ఉట్టిపడేలా ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా ప్రాచీన సాంప్రదాయ పిండి వంటలు పండుగ విశిష్టత బొమ్మలకొలువు సొదెమ్మ ఆంధ్ర వైభవ ప్రదర్శన ప్రాచీన సాంప్రదాయ ఆటలు పెళ్లి పందిరి మొదలగు స్టాల్స్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంబరాలకు నందిగామ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య కాకతీయ సంక్రాంతి సంబరాలు కార్యక్రమానికి విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పల్లెఊరు వాతావరణాన్ని ప్రాచీన సంప్రదాయాన్ని పిల్లలకు కళ్ళకు కట్టినట్టు తెలియజేయడం చాలా సంతోషకరమైన వంటి పద్ధతిని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి యాజమాన్యానికి విద్యార్థులకు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాకతీయ విద్యాసంస్థల ఛైర్మన్ రవీందర్నాథ్ భారతి కాకతీయ సిబిఎస్ డైరెక్టర్ కార్తికేయ . సుష్మ ప్రిన్సిపల్ సత్యమూర్తి. ఉపాధ్యాయుల ఈ ప్రోగ్రాంనకు విచ్చేసినటువంటి ఎమ్మెల్యే కి అభినందనలు తెలియజేశారు.




## నేడు మంగళాద్రి నృసింహుని ముక్కోటి ఏకాదశి
### -ఉత్తర ద్వారంలో దర్శనం ఇవ్వనున్న నృసింహస్వామి -బంగారు శంఖుతో భక్తులకు తీర్ధం

మంగళగిరి,జనవరి 9,ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రం మంగళగిరి శ్రీపానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయం వైకుంఠ ఏకాదశి ఉత్సవానికి ముస్తాబైంది.శుక్రవారం తెల్లవారుజామున 4 నుంచి 11గంటల వరకు ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.వైకుంఠ ఏకాదశి సందర ్భంగా ఉత్తర ద్వారంలో దర్శనం ఇవ్వనున్న శ్రీదేవి,భూదేవి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలి రానున్నారు.ఇప్పటికే దేవస్థాన అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.స్వామివారిని దరి ్శంచుకునే భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ప్రత్యేక క్యూలైన్లు ఏరా ్పటుచేశారు.తెల్లవారు జామున 4నుంచి భక్తులు స్వావమివారి దర ్శనానికి అనుమతిస్తారు.స్వామివారిని దరి ్శంచుకునే భక్తులకు బంగారు శంఖుతో తీర్ధం అందజేయనున్నారు.ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను ఆలయ సహాయ కమీషనర్ అన్నపురెడ్డి కోటిరెడ్డి,నగర కమీషనర్ ఆలీం భాషా తదితరులు పర్యవేక్షిస్తున్నారు.కాగా నృసింహస్వామి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా 300మంది పోలీసు సిబ్బందితో పటిష్ట పోలస్ బందోబస్తు ఏరా ్పటు చేశారు.నార్త్ సబ్ డివిజన్ డిఎస్పీ మురళీకృష్ణ,పట్టణ సీఐ వినోద్‌కుమార్,రూరల్ సిఐ శ్రీనివాసరావు,తాడేపల్లి సిఐ కళ్యాణ్‌రాజు పోలీసు బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు.స్వామివారి దర ్శనం కోసం తరలి వచ్చే భక్తులు దేవాదాయ,పోలీస్ శాఖల అధికారులకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.



## శ్రీరామ మహాసామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవాలు

**గుంటూరు కల్చరల్,జనవరి 9,ప్రభాతవార్త :** స్థానిక మారుతీనగర్‌లోని శ్రీకంచి కామకోటి పీఠ శ్రీమారుతీ దేవాలయ ప్రాంగణంలో శ్రీమారుతీ దేవాలయం,శ్రీరామ సేవా సమితి వారణాసి సంయుక్తాధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీరామ మహాసామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవాలు 6వ రోజు కార్యక్రమంలో భాగంగా విశేషించి ఉదయం నుంచి సాయంత్రం వరకు రామాయణ పారాయణులు యుద్ధకాండ ఆనంద రామాయణం వంటి హోమాలు కొంతవరకు జరిగింది.సాయంత్రం 6గంటలకు స్వామివారికి హారీతి నీరాజనం మంత్రపుష్పం నిర్వహించారు.అనంతరం భక్తకోటికి ప్రసాద వితరణ జరిగింది.

## తిరుపతి ఘటనకు బాధ్యులైన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది : మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట,జనవరి9,ప్రభాతవార్త:** తెలుగు ప్రజలకు అతి ముఖ్యమైన సంక్రాంతి పర్వదిన సమయంలో తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వారదర్శన టోకెన్ల కోసం వెళ్లిన భక్తులు టోకెన్ కేంద్రాల వద్ద జరిగిన దుర్ఘటనలో 6గురు మృతిచెందడం దురదృష్టకరమని మాజీమంత్రి,శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గురువారం తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సంఘటనపై ప్రభుత్వం విచారించి తప్పు చేసిన వారిని ప్రజల ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని ఆయన అన్నారు. ఈ ఘటనలో మరణించిన వారి కుటుంబాలవారికి ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ గాయపడ్డవారు త్వరగా కోలుకోవాలని, క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యసేవలు అందేలా స్థానిక వైద్య సిబ్బంది, టిటిడి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, కుటుంబసభ్యులు ఎటువంటి ఆందోళన చెందవలసిన పనిలేదని ఆయన తెలిపారు. విశాఖపట్నంలో ప్రధాని మోడీ బహిరంగసభ, రోడ్‌షో భారీ స్థాయిలో విజయవంతం అవ్వడం రాష్ట్రాభివృద్ధికి ఊతమిచ్చేలా ఆయన పలు ప్రాజెక్ట్‌లకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి ఆంధ్రప్రదేశ్ పేరు ప్రఖ్యాతి ప్రపంచస్థాయిలో మారుమ్రోగేలా చేసిన సమయంలో తిరుపతి సంఘటన జరగటం యావత్ దేశమంతా విచారణలో ఉందని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు.

## రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి : ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, జనవరి 9 ప్రభాతవార్త :** ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం వైద్యశాలలో జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పలు అభివృద్ధి, మౌలిక వసతులపై చర్చించారు. వైద్యశాలకు అవసరమైన అన్ని వసతులను కల్పిస్తామన్నారు. ప్రభుత్వ వైద్యశాలకు పేదవర్గాల వారు వస్తుంటారని వారి పట్ల మంచిగా మెలిసి మెరుగైన వైద్యసేవలు అందించేలా వైద్యులు కృషి చేయాలన్నారు. అలాగే వైద్యశాలను సందర్శించి రోగులకు అందుతున్న వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## గీతాంజలిలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

**వినుకొండ,జనవరి9,ప్రభాతవార్త:** స్థానిక గీతాంజలి స్కూల్ ఆధ్వర్యంలో కారంపూడి రోడ్డులోని గీతాంజలి స్కూల్ గ్రౌండ్ నందు మన ఊరు సంక్రాంతి సంబరాలు ఘనంగా





నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గీతాంజలి విద్యాసంస్థల డైరెక్టర్ వై. శేషగిరిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు పండగల్లో సంక్రాంతి ఎంతో పెద్ద పండగ అని విశిష్టమైందని చెప్పారు. ఈ తరం చిన్నారులు, విద్యార్థులకు సంస్కృతి, సాంప్రదాయాలు పండగ ప్రాముఖ్యతలు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా బొమ్మల కొలువులు, గంగిరెద్దులు, హరిదాసులు, పగటి వేషగాళ్ళు, బతుకమ్మ ఆటలు, తోలుబొమ్మలాటలు, ఎడ్లబండ్లు, గాలిపటాలు, పిండి వంటలు, చెరుకు గడలు వంటి పండగ విశేషాల్లో చక్కగా అర్థమయ్యేలా వివరించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు వేసిన సంక్రాంతి ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి. కృష్ణవేణి, కరస్పాండెంట్ వై.ఎల్ కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అమ్మవారి హుండి ఆదాయం రూ.17,37,135



**దుర్గి, జనవరి 8, ప్రభాతవార్త :** అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారి హుండి ఆదాయం రూ.17,37,135 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సైదమ్మభాయి తెలిపారు. 50రోజులుగా భక్తులు అమ్మవారిని దర్శించుకొని కానుకల రూపంలో చెల్లించిన హుండీలను లెక్కించగా ఈ ఆదాయం సమకూరిందన్నారు. వంశపారంపర్య ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పేటసన్నిగండ్ల గ్రూప్‌టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి, సిహెచ్ శివనాగిరెడ్డి పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది, భక్తులు కానుకలు లెక్కించారు.

# రోడ్ల మరమ్మతుల్లో నాణ్యతా లోపం!

### - అధికారుల పర్యవేక్షణా లోపం

**కారంపూడి, జనవరి 9 ప్రభాతవార్త:** కారంపూడి మండల పరిధిలో చేసిన తారు రోడ్ల మరమ్మతుల్లో నాణ్యత లోపించినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. మండలానికి కోటి అయిదు లక్షల రూపాయల నిధులు మంజూరయినట్లు ఆర్అండ్‌బీ అధికారులు తెలిపారు. మరమ్మతులు



చేపట్టిన కొద్ది రోజులకే అధ్వానంగా మారడంతో విమర్శలు వినిపిస్తున్నాయి. కారంపూడి మండల పరిధిలోని లక్ష్మీపురం నుంచి పిన్నెల్లి వరకు రోడ్డు మరమ్మతులకు రూ.15 లక్షలు మంజూరు కాగా ఎనిమిది లక్షలతో పనులు జరిగాయి. వేసిన రెండు రోజులకే రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కవడంతో నాణ్యత లోపించినట్లు తెలుస్తోంది. ఒప్పిచర్ల జంక్షన్ నుంచి లక్ష్మీపురం వరకు రూ.60 లక్షలతో, నరమాలపాడు నుంచి శ్రీచక్రసిమెంటు ఫ్యాక్టరీ వరకు ఎనిమిది కిలోమీటర్ల వరకు రూ.30 లక్షల నిధులు మంజూరైనా పనులు ప్రారంభించలేదు. అధ్వాన రోడ్లతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. చేసిన పనులు కూడా నాణ్యతగా చేయడంతో పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఆర్అండ్‌బీ ఉన్నతాధికారులు రోడ్లను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఆర్అండ్‌బీ ఏఈ సుబ్బారావును కారంపూడి వార్త రిపోర్టర్ వివరణ కోరగా మరమ్మతులు చేసిన రోడ్లను పరిశీలిస్తామన్నారు. అలాగే రైతులు రోడ్లపై దమ్ము చక్రాలు తిరగడం వల్ల రోడ్ల తొందరగా పాడవుతున్నాయన్నారు. వీటిపై ఇప్పటికే ఆర్‌టీఓ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. కారంపూడి పట్టణ సీఐ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు చెప్పారు.

## అత్యుత్సాహం ప్రదర్శించిన రెవెన్యూ సిబ్బంది

**కారంపూడి, జనవరి 9 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడి వినుకొండ రోడ్డులో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయి. దీనిపై సోషల్ మీడియాలో వచ్చిన కథనాలపై గురువారం రెవెన్యూ సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శించినట్లు పలువురు విమర్శలు వ్యక్తం చేశారు. ఆర్ఐ శ్రీనివాసరావు, వీఆర్వో దేవదాసు, మండల సర్వేయర్ సులోమాన్‌ఖాన్‌లు కబ్జాకు గురైన భూములను పరిశీలించారు. అయితే ఇన్‌ఛార్జి తహశీల్దారుకు తెలియకుండా కిందిస్థాయి సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శించడం పలు విమర్శలకు తావిస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కారంపూడి రెవెన్యూ కార్యాలయంపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. పత్రికల్లో వచ్చిన కథనాలపై కిందిస్థాయి సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శించినా తహశీల్దారుకు తెలియకపోవడం విశేషం.





## మండాది పాఠశాలలో స్వామివివేకానంద జయంతి వేడుకలు

**వెల్దుర్తి, జనవరి 9 ప్రభాతవార్త:** స్వామి వివేకానంద 163వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని వెల్దుర్తి మండలం మండాది గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేడుకలు నిర్వహించినట్లు రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు నైతిక, ఆధ్యాత్మిక విలువలు పెంపొందించే విధంగా విద్యార్థులకు ప్రతి సంవత్సరం స్వామి వివేకానంద సాహిత్యాన్ని అందజేసి వారికి పరీక్షలు నిర్వహించి బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పాఠశాల హెచ్ఎం రాజకుమారి మాట్లాడుతూ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాల నుంచి మాచర్ల, పరిసర గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు నైతిక విలువలు పెంపొందించేందుకు చేస్తున్న కృషిని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి యు.బ్రహ్మచైతన్యరెడ్డి, రెండో బహుమతి ఎం.అంజలి, మూడో బహుమతి బి.శ్రీలక్ష్మి, నాలుగో బహుమతి ఎ.లక్ష్మీభవానిలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ, కృష్ణమూర్తి, ఆంజనేయులు, శ్రీరామకృష్ణ సేవాసమితి సభ్యులు ఇరువంటి శ్రీనివాసరావు, చంద్రారావు, రామాంజి తదితరులు పాల్గొన్నారు.



## టిడ్కో గృహాల సమస్యలను పరిష్కరించాలని మునిసిపల్ కమీషనర్‌కు సిపిఐ నాయకుల వినతి

**చిలకలూరిపేట,జనవరి9,ప్రభాతవార్త:** పట్టణంలోని చెరువురోడ్‌లో ఉన్న టిడ్కోగృహ సముదాయాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కమీషనర్‌కు సిపిఐ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ టిడ్కో గృహాలలో



ప్రజాసర్వే నిర్వహించడం జరిగిందని, వీధిలైట్లు, మంచినీరు, ఆసుపత్రులలో వైద్యసిబ్బందిని, నరసరావుపేట సెంటర్ నుంచి టిడ్కో గృహాలకు వెళ్లేటువంటి రహదారి అధ్వాన్నంగా ఉందని తదితర సమస్యలను పరిష్కరించాలని కమీషనర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, సిపిఐ ఇన్‌చార్జి కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ, నాయుడు శివకుమార్, తన్నీరు వెంకటేశ్వర్లు, బొంతా భగత్‌సింగ్, తంగిరాల జీవరత్నం, సమైఖ్య సభ్యులు బి లలిత, సుబ్బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 26 నుండి సత్తెనపల్లి టూ అరుణాచలం ప్రత్యేక బస్సు సర్వీసు

**సత్తెనపల్లి, జనవరి 9 ప్రభాతవార్త :** సత్తెనపల్లి నుండి అరుణాచలం కి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ విజయకుమార్ గురువారం తెలియజేశారు. జనవరి 26వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు సత్తెనపల్లి నుండి బయల్దేరి బస్సు 27వతేదీ ఉదయం అరుణాచలంకు చేరుకొని దర్శనం అనంతరం కంచి మీదుగా 28వతేదీ ఉదయం సత్తెనపల్లికి చేరుకుంటారన్నారు. సూపర్ లగ్జరీ బస్సు టిక్కెట్ ధర రూ.2100లుగా నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డిపో మేనేజర్ విజయకుమార్ కోరారు. మరిన్ని వివరాలకు : 9959225429, 7382897583ను సంప్రదించాలన్నారు.




## భక్తుల మృతికి ప్రభుత్వ వైఫల్యమే ప్రధాన కారణం



**మంగళగిరి,జనవరి 9,ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి నిర్లక్ష్యం వలన భక్తుల ప్రాణాలు కోల్పోయారని మంగళగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి పేర్కొన్నారు.స్థానిక వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో దొంతిరెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ...ఉదయం ఇవ్వాల్సిన టోకెన్లు రాత్రి 9గంటలైనా ఇవ్వకపోవడంతో జనాభా విపరీతంగా పెరగడంతో సరైన పోలీస్ ప్రొటెక్షన్ లేకపోవడం ఈ ఘటన జరిగిందన్నారు.భక్తుల మృతిలో టిటిడి బోర్డు తీవ్రమైన అశ్రద్ధ కనిపిస్తుందని,టిటిడి బోర్డు చైర్మన్ బాధ్యతా రాహితంగా మాట్లాడటం వల్ల అభ్యంతరం వ్యక్తంచేశారు.కూటమి ప్రభుత్వ నాయకులు జరిగిన ఘటన వద్దకు వెళ్ళి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించకపోవడం పై ఆగ్రహం వ్యక్తంచేశారు.నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పాలకమండలిపై తగిన విచారణ చేయించి భాదితులకు న్యాయం చేయాలని కోరారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, జనవరి 9 ప్రభాతవార్త :** పట్టణంలోని శరభయ్య హైస్కూల్ మైదానం నందు నిర్వహించనున్న క్రికెట్ లీగ్ పోటీలను గురువారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యానికి, మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. క్రీడా పోటీలలో గెలుపు ఓటములు సమానమన్నారు. క్రీడలలో బాగా రాణించాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా వెంట మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## వైకాపా సత్తెనపల్లి సమన్వయకర్తగా డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి నియామకం



**సత్తెనపల్లి, జనవరి 9 ప్రభాతవార్త :** నకరికల్లు మండలం కుంకలగుంట గ్రామానికి చెందిన డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి వైకాపా సత్తెనపల్లి సమన్వయకర్తగా నియమితులయ్యారు. పార్టీ అధ్యక్షులు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర కార్యాలయం గురువారం పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డికి పలువురు వైకాపా నేతలు, ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అధినేత పదవిఇస్తే నమ్మకాన్ని నిలబెట్టుకుంటా : కంకణాల శంకర్

**మంగళగిరి,జనవరి 9,ప్రభాతవార్త :** జననేత అధినేత చెప్పిన మాటలను ఆచరణలో చేసి చూపించిన నిజమైన జన సైనికుడు కంకణాల



శంకర్ అని చెప్పడంలో అతిశయోక్తి లేదు.పార్టీ పదవిలేకపోయినా తనవంతుగా కార్యక్రమాలు నిర్వహిస్తూ జనసేన పార్టీ బలోపేతానికి కూటమి ప్రభుత్వ అభ్యర్థులను విజయానికి కంకణాల శంకర్ విశేషంగా కృషిచేశారు.కరోనా సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న క్రమంలో ప్రజల ప్రాణాలు కాపాడేందుకు తనవంతుగా చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆక్సిజన్ బ్యాంకులను తెలుగు రాష్ట్రాల్లో ఏర్పాటు చేసి ఎందరో ప్రాణాలను కాపాడిన విషయం తెలిసిందే. ఈ ఆక్సిజన్ బ్యాంకులను గుంటూరు జిల్లాలో నిర్వహించే బాధ్యతను కంకణాల శంకర్‌ను మెగాస్టార్ చిరంజీవి అప్పగించారు. ఆయన నమ్మకాన్ని వమ్ముచేయకుండా 243మంది కరోనా రోగులకు ఆక్సిజన్ సిలిండర్లు,30మంది కాన్సిలేటర్లు,సకాలంలో అందించిన వారి ప్రాణాలు కాపాడారు.కంకణాల శంకర్ చేస్తున్న ప్రజాసేవలకు మెచ్చి పలుసార్లు మెగాస్టార్ చిరంజవి అభినందించారు. మెగాస్టార్ చిరంజీవి,పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్, మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ పుట్టినరోజు కార్యక్రమాలు కంకణాల శంకర్ మంగళగిరి ప్రాంతంలో భారీఎత్తున నిర్వహిస్తూ వస్తున్నారు. రక్తదాన శిబిరాల్లో విద్యార్థులకు పెనునలు,పంపిణీ తదితర కార్యక్రమాలను తన సొంత నిధులతో నిర్వహిస్తు వస్తున్నారు.కాజా గ్రామ పరిధిలో గుంటూరు వాహిని లో తూటికాడ,మృతిచెందిన జంతు కళేబరాలు నిలిచిపోయి తీవ్రమైన దుర్గంధం వెదజల్లుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్న నేపథ్యంలో కంకణాల శంకర్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు.కానీ అధికారుల నుండి స్పందన లేకపోవడంతో తన సొంత డబ్బులతో తూటికాడ,గుర్రపుడెక్కను తీయించారు.మనం మనపని చేసుకుంటూ పోతే గుర్తింపు అదే వస్తుందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అంటూ ఉంటారని,అదేస్ఫూర్తితో తాను పనిచేస్తుంటానని స్పష్టంచేశారు పార్టీ అధికారంలో లేని సమయంలోనే జనసేన జండాను మోస్తూ వచ్చానని ఇకపై కూడా మోస్తూనే ఉంటానని పార్టీ అధినేత గుర్తించి పదవి ఇస్తే ఇంకా ఉత్సాహంగా పనిచేసేందుకు తాను సిద్దంగా ఉన్నానని,తనపై ఉంచే నమ్మకాన్ని ఎప్పటికి నిలబెట్టుకుటానని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నిర్మల ఫార్మసీ కళాశాల్లో నేడు యువజనోత్సవాలు

**మంగళగిరి,జనవరి 9,ప్రభాతవార్త :** ఈనెల 12వ తేదిన వివేకానంద జయంతి సందర్భంగా నిర్మల ఫార్మసీ కళాశాల్లో నిర్మల ప్లే ఆఫ్స్ 2025 రెండవరోజు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ యువజనత్సోవాలు నేషనల్ సర్వీస్ స్కిమ్,కళాశాల వివిధ విభాగాల సంయుక్తాధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల్లో బుక్ హంటింగ్,త్రోబాల్,షటిల్,ఖోఖో,షాట్‌పుట్,ఫోటో బూత్ మేకింగ్ పోటీలు నిర్వహించారు.ఆటలు,కల్పనాశక్తిని ప్రోత్సహించేందుకు ఈ పోటీలు నిర్వహించబడ్డాయి.కార్యక్రమానికి ముఖ్య సమన్వయకర్తగా నిర్మల ప్లే ఆఫ్స్ 2025కోఆర్డినేటర్ డాక్టర్ కె.సౌజన్య వ్యవహరించారు.కో కార్డినేటర్లుగా మిస్‌ఆర్ రత్నమంజుల



గా,మిస్టర్ వి.జోజిబాబు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సిస్టర్ జి.నిర్మలజ్యోతి,ప్రిన్సిపాల్ డాక్టర్ పాములరెడ్డి,కళాశాల విభాగాధిపతులు డాక్టర్ హరేకృష్ణరాయ,డాక్టర్ పద్మావతి,డాస్టర్ షేక్ఆశాభేగం,డాక్టర్ జి.స్వప్న,డాక్టర్ షేక్ ఆలీ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రేఖ నరేష్‌బాబు,డాక్టర్ ఆర్.నరసింహనాయక్, బి.ఫార్మసీ, ఫార్మా-డి.,ఎం.ఫార్మసీ, డి.ఫార్మసీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మాస్టర్‌మైండ్స్ సీఏ ఫైనల్ ఆలిండియా ఫస్ట్‌ర్యాంకర్ రిషబ్ ఓస్వాల్‌కు ఘన సత్కారం

**గుంటూరు విద్య,జనవరి 9,ప్రభాతవార్త :** సీఏ ఫైనల్ ఫలితాల్లో ఆలిండియా ఫస్ట్ ర్యాంకు సాధించిన మాస్టర్‌మైండ్స్ విద్యార్థి ఆర్.రిషబ్ ఓస్వాల్‌కు మాస్టర్‌మైండ్స్ అడ్మిన్ అడ్వైజర్‌మట్టుపల్లి మోహన్ చేతుల మీదుగా సరస్వతీ భవన్‌లో గురువారం ఘనంగా సత్కారం జరిగింది.ఈ సందర్భంగా మట్టుపల్లి మోహన్ మాట్లాడుతూ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించడంలో రిషబ్ కే ఆ ఘనత దక్కుతుందన్నారు.క్రమశిక్షణ పట్టుదల అంకితభావంతో చదివిన రిషబ్,సిఏ ఫైనల్లో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించి మాస్టర్ మైండ్స్ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచాడని పేర్కొన్నారు.రిషబ్ మాట్లాడుతూ సిఏ చదవడానికి తనను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు,తనకుస్ఫూర్తిగా నిలిచిన మేనమామ ఓస్వాల్‌కి,అకాడమిక్ ప్రోగ్రాంతో సహకరించిన మాస్టర్‌మైండ్స్ అకాడమిక్ డైరెక్టర్ మట్టుపల్లి ప్రకాష్‌కి,అడ్మిన్ అడ్వైజర్ మట్టుపల్లి మోహన్‌కి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని పేర్కొన్నారు.ఈ సమావేశంలో నాళం శ్రీకృష్ణ,రిషబ్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## 25కుటుంబాలు జనసేనలోకి చేరిక

**వినుకొండ,జనవరి9,ప్రభాతవార్త:** మండలంలోని గోకనకొండ ఎస్సీ కాలనీకి చెందిన 25 కుటుంబాలు వైకాపాను వీడి జనసేన పార్టీలో చేరారు. ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన లీగల్‌సెల్ ప్రధాన కార్యదర్శి నక్క రమణారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ పార్టీలోకి చేరిన వారికి జనసేన కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఐదు మండలాల జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నాగార్జునసాగర్ ప్రాజెక్టు చైర్మన్‌కు డీసి రాఘవ వినతిపత్రం అందజేత

**వినుకొండ,జనవరి9,ప్రభాతవార్త:** సత్తెనపల్లి నందు జరిగిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ డీసీల సమావేశంకు నూజెండ్ల మండలం త్రిపురాపురం డీసీ ఛైర్మన్ గంగినేని రాఘవ గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా తన పరిధిలో చేపట్టాల్సిన మరమ్మత్తులు, అభివృద్ధి పనులుపై ఈఈ ప్రేమ్‌కుమార్, డిఈ నారాయణతో కలసి ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్‌కు అర్జీ ఇవ్వడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన ప్రాజెక్టు ఛైర్మన్ కాంతారావు నిధుల మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



## పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**వినుకొండ,జనవరి9,ప్రభాతవార్త:** స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు పదో తరగతి విద్యార్థులకు అబ్దుల్ కలాం థెరిస్సా సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపకులు నాగమణి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టపడితే అనుకున్న విజయం చేరుకోవచ్చని పాజిటివ్ ధృక్పదం అలవర్చుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## కరిముల్లాబాషా పై దాడి హేయం

### - తెదేపా మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అమీర్‌అలి




**పిడుగురాళ్ల, జనవరి 9 ప్రభాతవార్త:** జిల్లా వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ కరీముల్లా బాషాపై వైసీపీ నేతలు దాడి చేయడం హేయమైన చర్య అని టీడీపీ మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అమీర్‌అలి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ యడ్లపాడు మండలం కొత్తపాలెంలో వక్ఫ్‌బోర్డుకు చెందిన దర్గా భూములు ఆక్రమణలకు గురయ్యాయని ఫిర్యాదులు రావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరిశీలనకు వెళ్లిన కరిముల్లాబాషాపై వైసీపీ నేత మాధవరావు, మరికొందరు దాడి చేయడం సరైంది కాదన్నారు. జిల్లా కలెక్టర్ దీనిపై విచారణ జరిపి దాడికి పాల్పడిన వారిని శిక్షించడంతోపాటు వక్ఫ్‌బోర్డు భూములను కాపాడాలని కోరారు.

## నేడు డయల్ యువర్ డీఎం

**పిడుగురాళ్ల, జనవరి 9 ప్రభాతవార్త:** పట్టణంలోని ఆర్టీసీ డిపోలో శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ కోటేశ్వరనాయక్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి గంటపాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రయాణికులు సెల్: 9959225430కు ఫోన్ చేసి తమ సలహాలు, సూచనలు అందించాలని కోరారు.

## అఖిల భారతీయ యాదవ మహాసభ అధ్యక్షునిగా నరసింహారావు యాదవ్

**గురజాల, జనవరి 9 ప్రభాతవార్త:** అఖిల భారతీయ యాదవ మహాసభ గురజాల నియోజకవర్గ అధ్యక్షునిగా ఎలగాల నరసింహారావు యాదవ్ నియమితులయ్యారు. గురువారం జిల్లా అధ్యక్షుడు సిద్దారపు గాంధీ యాదవ్ నియామకపత్రం అందించారు. అలాగే మాచర్ల నియోజకవర్గ అధ్యక్షునిగా నాలి రామయ్య యాదవ్, సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షునిగా కుమ్మరి శ్రీనుయాదవ్, నరసరావుపేట నియోజకవర్గ అధ్యక్షునిగా వీర్ల రాంబాబులు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో జంగాల సింగరయ్య యాదవ్, మంచి శ్రీనివాసరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా యెనుముల జన్మదిన వేడుకలు

**గురజాల, జనవరి 9 ప్రభాతవార్త:** పట్టణంలో గురువారం వైఎంఆర్ యూత్ ఆధ్వర్యాన వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, నియోజకవర్గ సీనియర్ నేత యెనుముల మురళీధరరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నేతలు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ నియోజకవర్గంలో మంచి పేరు తెచ్చుకున్న మురళీధరరెడ్డి మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంతోపాటు జిల్లా నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## 12న కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్టు ఉపకార వేతన ప్రధానోత్సవం

**గుంటూరు విద్య,జనవరి 9,ప్రభాతవార్త :** కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ 19వ ఉపకార వేతన ప్రధానోత్సవం ఈనెల 12వ తేది ఆదివారం గుంటూరు జిల్లా,పెదకాకాని మండలం,వెనిగండ్ల గ్రామ శివారులో గల కౌండిన్య ఐఏఎస్ అకాడమీ భవనంలో నిర్వహిస్తునట్లు కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ ఇ.వి.నారాయణ తెలిపారు.బ్రాడీపేటలోని ఎస్‌హెచ్ఓ సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.రెండు తెలుగురాష్ట్రాల్లో 10వ తరగతి నుంచి పిహెచ్‌డి వరకు ప్రతిభ గల 555మంది పేద,మధ్యతరగతి విద్యార్థిని విద్యార్థులకు రూ.22లక్షల ఉపకార వేతనాలు అందిస్తున్నామన్నారు.కౌండిన్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ ప్రారంభం నుండి ఇప్పటివరకు 7వేల మంది విద్యార్థులకు రూ.2.10కోట్లు ఉపకార వేతంగా అందించడం జరిగిందన్నారు.ఉత్సవ సభలో ముఖ్యఅతిధిగా జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్ పాల్గొంటారన్నారు.విశిష్ట అతిధులుగా విశ్రాంత ఐఎఎస్ అధికారి పడమటి సుందర్‌కుమార్,విశ్రాంత డిజిపి అత్తిలి సుధాకర్,విశ్రాంత ఐజి జక్కంశెట్టిసత్యనారాయణ,టుబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు,గుంటూరు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్,పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు,ఐఆర్ఎస్ అధికారులు సూదగాని రవిశంకర్ నారాయణ,ముల్లపూడి సమత,ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉప్పాల వెంకట్రామయ్య,గ్రీన్ సోల్ పవర్ సిస్టమ్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్,జెట్టి శివరామ్‌ప్రసాద్,ప్రముఖ అడిటర్ నండూరి ఆనందకృష్ణ,తదితరులు పాల్గొంటున్నారన్నారు.ట్రస్ట్ సభ్యులు,విరాళ దాతలు విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు అధికసంఖ్యలోపాల్గొనాలని డాక్టర్ ఇ.వి.నారాయణ,డాక్టర్ టి.సేవాకుమార్,ట్రస్ట్ సభ్యులు కోరారు.

# నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రి వైద్యుడిని తక్షణమే సస్పెండ్ చేయాలి

## - హైకోర్టు అంబేద్కర్ రైట్స్ అడ్వకేట్స్ అసోసియేషన్ న్యాయవాది

**పొన్నూరు, జనవరి 9,ప్రభాతవార్త:** పొన్నూరులో న్యాయవాదులు-పోలీసుల మధ్య గొడవకు కారణమైన నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రి వైద్యుడిని తక్షణమే సస్పెండ్ చేయాలని, అత్యుత్సాహం ప్రదర్శించిన పొన్నూరు సిఐ, ఎస్సై, మరో ముగ్గురు కానిస్టేబుళ్ళను తక్షణమే



విధుల నుంచి తప్పించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అంబేద్కర్ రైట్ స అడ్వకేట్స్ అసోసియేషన్ న్యాయవాది పెరికల డ్యానియేల్ డిమాండ్ చేశారు. న్యాయవాదిని వీధి రౌడీలాగో, చైన్ స్నాచర్ లాగో దండించడం రాజ్యాంగ విరుద్దమన్నారు. అసలు కొట్టే అధికారం పోలీసులకు ఎక్కడ ఉందని ప్రశ్నించారు. అసలు కంప్లయింట్ కూడా లేకుండా న్యాయవాదిని అదుపులోకి తీసుకోవడం ఆపై దుర్భాషలాడడం, దాడి చేయడం ఏమిటన్నారు. మనం ప్రజా స్వామ్యంలో ఉన్నామా....ఆటవిక పాలనలో ఉన్నామా...అని ప్రశ్నించారు. పోలీసులు గూండాలల్లాగా ప్రవర్తించడం....ఈ విషయాన్ని జిల్లా పోలీసు ఉన్నతాధికారి కూడా చూస్తూ ఉండడం సరైన విధానం కాదన్నారు. గాయాలు పాలైన వ్యక్తి చికిత్స చేయాల్సిన డాక్టర్ చోద్యం చూస్తూ ఈ గొడవకు కారణమయ్యారన్నారు. డాక్టర్, సిఐ, ఎస్సైలను సస్పెండ చేసే వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. అసోసియేషన్ కో-ఆర్డినేటర్ పాలేటి మహేష్ మాట్లాడుతూ వైద్యులు, పోలీసులు వారి డ్యూటీలను సక్రమంగా నిర్వర్తించకుండా ప్రశ్నించిన లాయర్‌పై దాడులకు దిగడం, కేసులు నమోదు చేయడం ఇదెక్కడి న్యాయమన్నారు. న్యాయవాదులతో పెట్టుకున్నవారు బాగుపడిన దాఖలాలు చరిత్రలో లేవన్నారు. పోలీసులు రాజ్యాంగానికి అతీతులమని భావిస్తే పరిస్థితి ఇంకోరకంగా ఉంటుందని హెచ్చరించారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులతో ఉద్యోగాలు పొంది ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు ప్రజలను భక్షించేవిధంగా వ్యవహరించడం నీతి బాహ్యమైన చర్య అని అన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. జిల్లా ఎస్పీ ఈ విషయంలో పోలీసులను ఎందుకు వెనుకవేసుకువస్తున్నట్లని ప్రశ్నించారు. హైకోర్టు లాయర్లు స్థానిక న్యాయవాదుల రిలే దీక్షలకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాదులు దుర్గారావు, సంజయ్, ఎం.కుమార్, కోటి నాగులు, నాసరమ్మ, స్థానిక న్యాయవాదులు, న్యాయవాది గుమాస్తాలు పాల్గొన్నారు.

# మాతృభాష ద్వారానే ధారణాశక్తి సాధ్యం

## -పంచ సహస్రావధాని డాక్టర్ మేడసాని మోహన్

**పొన్నూరు, జనవరి 9,ప్రభాతవార్త:** విద్యార్థుల్లో మాతృభాష ద్వారానే ధారణాశక్తి పెంపు సాధ్యమవుతుందని పంచ సహస్రావధాని డాక్టర్ మేడసాని మోహన్ అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో విద్యార్థులకు ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ మేడసాని మోహన్



మాట్లాడుతూ విద్యార్థులు అధ్యాపకుల చెప్పే పాఠ్యాంశాలను మనసా,వాచా, కర్మన గ్రహించాలన్నారు. విద్యార్థులందరూ చదువుల సారాంశాన్ని గ్రహించాలని, చదివేకొద్దీ జ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. జా నంతో సమానమైన ఐశ్వర్యం లేదన్నారు. జ్ఞానం తెలుసుకునే కొద్దీ ఔచిత్యం పెరుగుతూనే ఉంటుందన్నారు. విద్యార్థులు నిరంతరం చదువుతూ ఉండాలన్నారు. రోజు రోజుకు జ్ఞానాన్ని పెంచుకుంటూ పోతే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు విశ్లేషణ చేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి సత్యాన్వేషణతో కూడిన అధ్యయనశీలి ఉండాలన్నారు. జీవితంలో ఒత్తిడిని అధిగమిస్తేనే మీ భవిష్యత్తు బంగారంగా ఉంటుందన్నారు. తాను ఇప్పటికీ రోజుకు నాలుగు నుంచి ఐదు గంటలు చదువతున్నానని తెలియజేశారు. విద్యార్థులు ప్రతి రోజూ ధ్యానం చేయడం వల్ల ఏకాగ్రతను, జా పకశక్తిని పెంచుకోవచ్చన్నారు. ఏకాగ్రత, ధారణశక్తికి మించిన బలం విద్యార్థులకు ఏదీ లేదన్నారు. గురువు అనుగ్రహం ఉన్న విద్యార్థులు ఏదైనా సాధిస్తారని కితాబిచ్చారు. చదువుకోవడం వలన కలిగే ప్రయోజనాలు, చదువుకోకపోతే జరిగే అనర్థాలను రామాయణం, మహాభారతంలోని సన్నివేశాలను వివరిస్తూ విద్యార్థులకు తెలియజేశారు.ప్రతి విద్యార్థి నిబద్ధతతో మనస్సును లగ్నం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ జీవితంలో వారి అంతిమ లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెళ్ళ శ్రీకూర్మనాథ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విశేషంగా 13వ సద్ది కార్యక్రమం

**గుంటూరు కల్చరల్,జనవరి 9,ప్రభాతవార్త :** సా ్థనిక బృందావన్ గార్డెన్ స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని శ్రీపద్మావతి కళ్యాణమండపం వేదికగ పుష్యమాసం ఉదయం భారతి ధార్మిక విజ్ఞానపరిషత్ బొల్లేపల్లి సత్యనారాయణ,లలితాంబ దంపతులు,ఆలయ పాలకమండలి ఆధ్వర్యంలో ధనుర్మాస ఉత్స వాల్లో భాగంగా ధార్మిక ప్రాంగణంలో అయ్యప్పలకు,మాలాధారులకు అన్నప్రసాద వితరణలో గురువారం ఉదయం తొలుత బొల్లేపలి లలితాంబ అయ్యప్పస్వామికి హారతి స్వామికి నైవేద్యం అనంతరం అయ్యప్ప శరణుఘోషతో అన్నప్రసాద వితరణ ప్రారంభమైంది.ఆలయపాలకమండలి అధ్యక్షులు సిహెచ్‌మస్తానయ్య,పాలకవర్గం పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

**గుంటూరు విద్య,జనవరి 9,ప్రభాతవార్త :** 2024సంవత్సరంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన ్షనర్ల సమస్యలు ప్రామాణికంగా పనిచేయడం జరిగిందని,ఐక్యవేదిక ఛైర్మన్ చాంద్ బాషా తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో చాంద్‌భాషా మాట్లాడారు.2024లో ఉద్యోగ,ఉపాధ్యాయ, విశ్రాంత ఉద్యోగుల కోసం అలుపెరగని పోరాటం చేసి,ఉద్యోగుల సమస్యలే ప్రామాణికంగా పనిచేయడం జరిగిందని పేర్కొన్నారు.ప్రతి ఒక్క ఉన్నతాధికారిని కలసి ఉద్యోగుల సమస్యలను వారి దృష్టికి తీస్కెళ్ళి పరిస్థితిని తెలియజేసి ఆయా సమస్యలకు పరిష్కారం దొరికేవిధంగా కృషి చేసామన్నారు.గత ప్రభుత్వం ఉద్యోగులకు (మానసికంగా) 12వ వేతన సవరణ సంఘం లేకుండా చేసి కనీసం ఉద్యోగులకు ఐఆర్ కూడా ప్రకటన చేయకుండా మోసం చేసిందని అభిప్రాయపడ్డారు.ఉద్యోగుల హకు ్కలను కాపాడుకునే విధంగా శ్రీవేంకటేశ్వర విజ్ఞానమందిరంలో సుమారు 1200మందితో ఐక్యవేదిక సదస్సును



దిగ్విజయంగా నిర్వహించి ఉద్యోగులకు బాసతగా నిలిచామన్నారు.వైద్య ఆరోగ్యశాఖలో విధులకు సంబంధించిన యాప్‌లు దాదాపుగా 100ఉన్నాయి.వాటిని ప్రభుత్వం దృష్టికి తీస్కెళ్ళి తగ్గించే విధంగా కృషిచేస్తున్నామని చాంద్‌భాషా వెల్లడించారు.

# నరసింహస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు

**చిలకలూరిపేటటౌన్,జనవరి9,ప్రభాతవార్త:** పట్టణంలోని కొమరవల్లిపాడులో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానమందు ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేసినట్లు వ్యవస్థాపక ధర్మకర్త ఆర్‌యంవి రామచంద్రరావు, ఆలయ ఈఓ కె



అశోక్‌కుమార్‌లు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా గరుడ వాహనంపై ఉత్తర ద్వారదర్శనంలో స్వామి వారు దర్శనమిస్తారని అందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు.

# పట్టణంలో విద్యుత్తు విజిలెన్స్ అధికారుల దాడులు

**చిలకలూరిపేట,జనవరి9,ప్రభాతవార్త:** పట్టణంలోని పలు ప్రాంతాలలో విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు గురువారం టౌన్1 ఏరియాలలో 36 బృందాలుగా ఏర్పడి దాడులు నిర్వహించారు. ఈ దాడులలో అనధికారికంగా అధికలోడ్ విద్యుత్ వినియోగం చేస్తున్న 87 సర్వీసులకు రూ3,84,000, గృహ వినియోగం సర్వీస్ తీసుకొని వాణిజ్యం నిర్వహిస్తున్న 4 సర్వీసులకు రూ70వేలు, అనధికారికంగా విద్యుత్ వినియోగిస్తున్న 5 సర్వీస్‌లకు రూ55వేలు, విద్యుత్ కనెక్షన్‌లేకుండా అనధికారికంగా విద్యుత్‌లైన్ల మీద విద్యుత్ వైర్లువేసి



విద్యుత్ వినియోగిస్తున్న ఒక సర్వీస్‌కు రూయ 5వేలు జరిమాన వినియోగించడం జరిగిందని గుంటూరు2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ రమేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ సిఆర్‌డిఎ సర్కిల్, విద్యుత్‌శాఖ పర్యవేక్షక ఇంజనీర్ పి సుబ్రహ్మణ్యం నేతృత్వంలో ఈ దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, డిఈ గురునాధరావు, ఎల్ మల్లిఖార్జునప్రసాద్, చిలకలూరిపేట డిఈ ఆర్ అశోక్‌కుమార్, ఎఈ కే కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి : బాపట్ల జిల్లా కలెక్టరు

బాపట్ల,జనవరి09,ప్రభాతవార్త: చేనేత కార్మికులను అదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళీ అన్నారు. ఒక జిల్లా ఒక ఉత్పత్తి కింద చీరాల కుప్పడంచీరలు ఎంపికైన నేపద్యంలో క్షేత్రస్థాయి పరిశీలన కొరకు కేంద్ర బృందం సభ్యులు ఇష్‌దీప్,డాక్టర్ దివ్యడింగ్రా గురువారం బాపట్ల జిల్లా చేరుకున్నారు. ఈ మేరకు కేంద్రబృందం సభ్యులను జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళీ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలతో అభినందించారు. చేనేత జౌళిశాఖ అద్వర్యంలో స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కుప్పడం చీరల ప్రదర్శన కేంద్ర బృందం సభ్యులు,కలెక్టర్ కలిసి పరిశీలించారు.అనంతరం పిపిటి ద్వారా చీరాలల చేనేత వస్త్రాల ఉత్పత్తులు,అమ్మకాలు,చేనేత కార్మికుల జీవన స్థితిగతులుపై చేనేత జౌళిశాఖ అధికారులు కేంద్ర బృందానికి నివేదిక అందజేశారు. దేవ స్వాతంత్ర ఉద్యమంలో చీరాల పేరాల ఉద్యమ ప్రాశస్త్యాన్ని కేంద్రబృందం సభ్యులకుఅదికారులు వివరించారు.మీని ముంబాయిగా ప్రాచుర్యం పొందిన చీరాల ఉత్పత్తి చేస్తున్న వస్త్రాలకు



ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ మురళీ కోరారు.బ్రిటీష్ పరిపాలనను వ్యతిరేకిస్తూ ప్రారంభమైన స్వాతంత్ర ఉద్యమంలో చీరాల నుంచి స్వాతంత్ర సమరయోధులు పాల్గొన్నారన్నారు. 16,365 మంది చేనేత కార్మికులు మగ్గాలనే ఆదారంగా చేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. చేనేత సహకార సంఘాలలో 7850 మంది చేనేత కార్మికులు సభ్యులుగా ఉన్నారని వివరించారు.ఒక జిల్లా ఒక ఉత్పత్తి కింద చీరాల కుప్పడం చీరలను ఎంపిక చేసి అధికారికంగా ప్రకటిస్తే చేనేత కార్మికులను మరింత అదుకున్నట్లు అవుతుందన్నారు. చేనేత కార్మికులకు కేంద్రనుంచి రాయితీలు,బహుళ ప్రయోజనాలు కల్పించేలా సహకరించాలని కలెక్టర్ కోరారు. చేనేత కార్మికులను అదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సాధ్యమైనంత వరకు కృషి చేస్తుందని చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు వనజ తెలిపారు.50 సంవత్సరాలు దాటిన చేనేత కార్మికులకు సామాజిక భద్రత కల్పిస్తూ ప్రతి నెల రూ.4వేలు రాష్ట్ర ప్రభుత్వం పించన్ పంపిణి చేస్తుందన్నారు. సహకార సంఘాలలో సభ్యులుగా ఉన్నచేనేత లందరికి వివిధ రాయితీలు కల్పిస్తుందన్నారు. కుటుంబం మొత్తం నిరంతరం కష్టపడి పనిచేసినా వారికి చాలినంత కూలీ రావడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో చేనేత జౌళిశాఖ సంయుక్త సంచాలకులు కె.కన్నబాబు, జిల్లా సహాయ సంచాలకులు కె.నాగమల్లేశ్వరరావు,డిఓలు వెంకటేశ్వర్లు, చేనేతలు,తదితరులు పాల్గొన్నారు.

# కోటప్పకొండ సంఘటన దురదృష్టకరం

## -ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట టౌన్, జనవరి 9 ప్రభాతవార్త :** కోటప్పకొండ సంఘటన దురదృష్టకరమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. గురువారం మృతిచెందిన వేద పాఠశాల విద్యార్థి సూరజ్ మృతదేహాన్ని ఆయన సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంతో క్రమశిక్షణ కలిగిన వేద పాఠశాలలో ఇటువంటి సంఘటన జరగడం బాధాకరమన్నారు. బాధ్యులు ఎవరైనా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. వేద పాఠశాలలో ఉన్న లోపాలను ఖచ్చితంగా సరిదిద్దుతామని



తెలిపారు. అదే విధంగా సూరజ్ కుటుంబానికి అండగా నిలుస్తామని, ప్రభుత్వపరంగా వారికి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

# కోటప్పకొండ టిటిడి వేద పాఠశాలలో విద్యార్థి బలవన్మరణం

**నరసరావుపేట క్రైం, జనవరి 9 ప్రభాతవార్త :** మండలంలోని కోటప్పకొండ వద్ద ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం వేద పాఠశాలలో కుందుర్తి సాయి శివసూరజ్ (18) గురువారం తెల్లవారుజామున బలవన్మరణానికి పాల్పడ్డారు. సూరజ్ ఏలూరు జిల్లా కైకలూరు మండలం పట్నం గ్రామానికి చెందినవాడిగా పాఠశాల విద్యార్థులు తెలిపారు. తను ఉండే గదిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని సూరజ్ చనిపోయారు. కాగా సూరజ్ మరణంపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సూరజ్ శరీరంపై గాయాలు ఉండటంతో సందేహాలకు మరింత బలం చేకూరింది. తల్లిదండ్రులు ఛాయకుమారి, శివ లు నరసరావుపేటకు చేరుకొని పోస్ట్‌మార్టం అనంతరం సూరజ్ మృతదేహాన్ని తమ స్వగ్రామానికి తీసుకెళ్ళారు. జరిగిన సంఘటనపై మాట్లాడేందుకు వారు నిరాకరించారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సూరజ్ బలవన్మరణానికి వేద పాఠశాల నిర్వహణ లోపాలే కారణం : మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, జనవరి 9 ప్రభాతవార్త :** కోటప్పకొండలోని తిరుమల తిరుపతి దేవస్థానం వేద పాఠశాలలో సూరజ్ బలవన్మరణానికి వేద పాఠశాల నిర్వహణ లోపాలే కారణమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. విద్యార్థి మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించిన ప్రభుత్వ వైద్యశాలలో వారి తల్లిదండ్రులను పరామర్శించి మృతదేహానికి పూలమాలలు



వేసి నివాళులర్పించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. గతంలోనే పాఠశాల నిర్వహణపై బ్రాహ్మణ సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు తిరుమల తిరుపతి దేవస్థానంలోని అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. విజిలెన్స్ ఎంక్వైయిరీ సైతం నిర్వహించి అధికారులకు నివేదికను అందించారన్నారు. అయితే ఎవరిపై ఎటువంటి చర్యలు లేకపోవడంతో విద్యార్థులపై వేధింపులు పెరిగాయన్నారు. విద్యార్థి మృతిపై ఖచ్చితంగా పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని, ఎవరైతే బాధ్యులుగా ఉన్నారో వారిని గుర్తించి శిక్షించాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు.

# తిరుమల తిరుపతిపై రాజకీయాలు చేయడం మానుకోవాలి : కొమ్మాలపాటి

**నరసరావుపేట, జనవరి 9 ప్రభాతవార్త :** పవిత్రమైన తిరుమల తిరుపతిపై రాజకీయాలు చేయడం మానుకోవాలని జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. ఘటన జరిగిన వెంటనే అధికారులు స్పందించి గాయపడిన వారిని హుటాహుటిన హాస్పటల్‌కు తరలించారని గుర్తు చేశారు. అయితే ఘటన జరిగిన తీరుపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ఉన్నతాధికారులచే



ప్రభుత్వం విచారణ జరిపిస్తుందన్నారు. ఇటువంటి సున్నిత విషయాలపై వైకాపా నేతలు ఆరోపణలు చేయడం వారి అజ్ఞానానికి నిదర్శనమన్నారు. టోకెన్ల కోసం భక్తులు పెద్ద సంఖ్యలో ఒక రోజు ముందుగానే రావడం వలన తొక్కిసలాట జరిగి ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు.

# తక్కువ బడ్జెట్ సినిమాల విడుదలకు తెలంగాణ నిర్ణయం ఎపి ప్రభుత్వం స్వాగతించాలి : మా ఎపి వ్యవస్థాపకులు

తెనాలి, జనవరి 9 (ప్రభాతవార్త) : చలన చిత్ర రంగంలో తక్కువ బడ్జెట్ సినిమాల విడుదలకు తెలంగాణాలో ఆగస్టు 2నుండి థియేటర్లలో సినిమాల ప్రదర్శనకు థియేటర్లలో పర్సంటేజీ పద్దతి ఆచరణలోకి వచ్చిన విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేయాలని మా ఎపి వ్యవస్థాపకులు, సినీ దర్శకుడు దిలీప్‌రాజా కోరారు. స్థానిక మా ఏపీ 24 విభాగాల యూనియన్ కార్యాలయంలో



గురువారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో దిలీప్‌రాజా మాట్లాడుతూ గతంలో మాదిరిగా థియేటర్లకు అద్దె చెల్లించకుండా పర్సంటేజీ పద్దతి ఏర్పాటు వలన చిన్న సినిమా నిర్మాతలకు ఎంతో ఉపయోగమన్నారు. దీని వలన చిన్న సినిమాలు విడుదలకు నోచుకుంటాయనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గ్లోబల్ ఫిలింస్ సునీల్ నారంగ్, యస్వీ క్రియేషన్స్ శిరీష్‌రెడ్డిల దగ్గర ఏ విధంగా అగ్రిమెంట్లు జరుగుతున్నాయో అదే మాదిరిగా అగ్రిమెంట్లు రూపొందించుకోవాల్సిందిగా ఆంధ్రకు చెందిన చిన్న నిర్మాతలకు సూచించారు. ఖాళీ అగ్రిమెంట్లను ఇవ్వకూడదని దిలీప్‌రాజా సలహా ఇచ్చారు. భారతదేశంలోని అన్ని సింగిల్ స్క్రీన్ థియేటర్లకు పర్సంటేజీ విధానంలో షేర్ ఇవ్వబడుతుందని ఆయన వివరించారు. ఎపిలో థియేటర్ల యాజమాన్యం సహకరించవలసిందిగా ఆయన కోరారు. సమావేశంలో సహాయ దర్శకులు నరేష్ దోనే, మణివరన్ ఉన్నారు.

# వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్‌పై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి : ఎంహెచ్‌పిఎస్

**రొంపిచర్ల, జనవరి 9 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ కరిముల్లాపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలని ఎంహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్‌వలి గురువారం డిమాండ్ చేశారు. వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆదేశాల మేరకు యడ్లపాడు మండలం కొండవీడు గ్రామ పంచాయితీలోని 87 ఎకరాల పీర్లమాన్యం పరిశీలించేందుకు కరిముల్లా వెళ్ళడం జరిగిందన్నారు. అయితే ఇన్‌స్పెక్టర్‌పై కాకర్లపూడి మధుసూదనరావు దాడి చేశారన్నారు. తక్షణమే అతనిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఈ సందర్భంగా మస్తాన్‌వలి డిమాండ్ చేశారు.

# మహిళా సంఘాల బలోపేతానికి సిఎం చంద్రబాబు దీర్ఘకాలిక ప్రణాళికలు

**కర్లపాలెం,జనవరి09,ప్రభాతవార్త:** మహిళా సంఘాల సుస్థిరజీవనోపాదుల అభివృద్ధి నేటి ప్రభుత్వ లక్ష్యమని బాపట్ల శాసన సభ్యులు వేగేవనరేంద్రవర్మ తెలిపారు.కర్లపాలెం మండలం కర్లపాలెంమండల సమాఖ్య అధ్వర్యం లో గురువారం బ్యాంకర్ల సమన్వయంతో ఆర్థిక స్వావలంబన ఋణపంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ



నూతనసంవత్సర, సంక్రాంతిశు భాకాంక్షలతో కేక్ కట్ చేశారు.నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదరిక నిర్మూలనే ప్రధాన లక్ష్యమంగా ద్వాక్రా సంఘాల విస్తరించి మహిళా కుటుంభ సాలు సరి అదాయం రూ.1లక్ష కి మించటం ,నెలకు కనీసం రూ.10వేల అదాయంపొందే విదంగా సుస్థిరమైన జీవనో పాదులు కల్పనే ప్రధాన లక్ష్యముగా అందులో స్వయం సహాయక సంఘాలలోను నిరుపేద మహిళలను గుర్తించి వనయవసాయం ,వ్యవసాయేతర రంగాలలో ఉన్న జీవనోపాదిని గుర్తించడం,మిశ్రమ జీవనోపాదికి ప్రోత్సాహించడం ద్వారా ఉత్పత్తి వంటి కార్యక్రమాలపై ఆసక్తి కల్గించి అవసరమైన ఆర్థిక నిదులు సమకూర్చుకోనుటకు బ్యాంకు ఇతర ప్రభుత్వ సంస్థలను అనుసందానము చేసి ప్రతి మహిళావ్యాపార సాంకేతిక ఉత్పత్తి సేవరంగాలలో ముందుండే విదముగా తీర్చిదిద్దటవమే ప్రధానలక్ష్యంగా ముందుకెలుతున్న ప్రభుత్వం కల నిజం చేసేప్రతీమహిలా లక్షాదికారి కావాలని విరించారు. తదుపరి బ్యాంకు ఋణము43 సంఘాలకు రూ.7,47కోట్లు లఖ్‌పతిది జీవనోపాది రుణాలు 110 మందికి రూ.1,20 కోట్ల స్త్రీ నిదిరుణాలు 150 మందిసభ్యులకు రూ.1.50 కోట్లుమొత్తము రూ.10,17 కోట్లు నమూనా చెక్కుమహిళలు సంక్రాంతి శుభాకాంక్షలతో అందజేశారు.ఈ కార్యక్రమం అనంతరం లీడ్ బ్యాంకు మేనేజర్ శివకృష్ణ బ్యాంకు మేనేజర్‌లు యూనియన్‌బ్యాంకుమానస సిజిజివిబి బ్యాంకు మురళీ కృష్ణ ,ఇండియన్ బ్యాంకు రత్నజ్యోతిలకు శాసన సభ్యులు దుసాలువాలతో సత్కరించడం జరిగింది. ఈకార్యక్రమంలోఎంఆర్‌ఓ కెవివిబిటి సుందరమ్మ,ఎంపిడివోఅద్దురి శ్రీనివాసరావు, ఎంపిఎం శ్రీనివాసరెడ్డి,మండల సమాఖ్య ప్రతినిదులు ,పార్లమెంట్ సమన్వయ కర్తనక్కల వెంకటస్వామి, మండలపార్టీఅద్యక్షులు బూపతి మాస్టర్,జనసేన నాయకులు శ్రీ కృష్ణ, మహిళాపార్టీ అధ్యక్షురాలు సునీత,ఎంపిటిసి పఠాన్ సిబ్బంది సేవకోటేశ్వరరావు, రాఘవ, అకౌంటెంట్ లక్ష్మి,విఓఎలు మహిళలు,తదితరలు పాల్గొన్నారు.

# సంగం డెయిరీ ఎదుగుదల నరేంద్రకుమార్ కృషి ఎనలేనిది

## -ఇండియన్ డెయిరీ అసోసియేషన్ అధ్యక్షుడు రూపేందర్ సింగ్ సోధి

పొన్నూరు, జనవరి 9,ప్రభాతవార్త: దక్షిణ భారతదేశంలో సంగం డెయిరీ ఒక ప్రధానమైన డెయిరీగా ఎదుగుదలలో సంగం డెయిరీ ఛైర్మన్, ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కృషి ఎనలేనిదని ఇండియన్ డెయిరీ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రూపేందర్ సింగ్ సోధి అన్నారు. బెంగుళూరులోని నిమ్హాన్స్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన సదరన్ డెయిరీ సమ్మిట్-2025లో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగం డెయిరీని ప్రధాన డెయిరీగా



తీర్చిదిద్దిన నరేంద్రకుమార్‌ను అసోసియేషన్ ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ తాము ఈ సమ్మిట్ యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకొని, ఇండియన్ డెయిరీ అసోసియేషన్ యొక్క కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి ఆసక్తిగా ఉన్నామన్నారు.పరిశ్రమ సహచరులతో సన్నిహితంగా మెలగడానికి, డెయిరీ రంగంలో తాజా పరిణామాల గురించి తెలుసుకోవడానికి మా బృందానికి ఇది ఒక విలువైన అవకాశమన్నారు. అనంతరం నరేంద్రకుమార్‌ను ఘనంగా సత్కరించారు.

# రైతుల సహకారంతో పారదర్శకంగా భూముల రీ సర్వే

## -మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ

**పొన్నూరు, జనవరి 9,ప్రభాతవార్త:** రైతులు సహకరిస్తే పారదర్శకంగా భూముల రీ సర్వే చేపట్టేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ కోరారు. మండల పరిధిలోని వల్లభరావుపాలెం గ్రామంలో జరిగిన రైతులు గ్రామ సభ, ర్యాలీ సందర్భంగా ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆంధ్రప్రదేశ్ భూముల రీ సర్వే ప్రక్రియకు శ్రీకారం చుట్టిందన్నారు. రైతులకు మెరుగైన పత్రాలను పారదర్శకంగా ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. భూ సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా ఈ నిర్ణయం




తీసుకొందన్నారు. మండలంలో వల్లభరావుపాలెం గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా గుర్తించడం జరిగిందన్నారు. గ్రామాల్లో రైతులకు సర్వే యొక్క వివరాలను తెలియజేసి భూములను రీ సర్వేచేయడం జరుగుతుందన్నారు. గతంలో జరిగిన తప్పులను జరగకుండా జాగ్రత్తలు తీసుకొంటున్నట్లు చెప్పారు. గ్రామాల్లో డ్రోన్లను తిప్పి వాటి నుంచి వచ్చిన ఛాయా చిత్రాలను ముద్రించి భూములపైకి వెళ్ళిరైతుల సమక్షంలో సమస్యలను పరిష్కరంచడం జరుగుతుందన్నారు. వల్లభరావుపాలెంలో ఇప్పటికే డ్రోన్ తిరగడం జరిగిందన్నారు. అందుకు సంబంధించిన మ్యాప్‌లను తెచ్చి ఫీల్డ్ మీదుకు వెళ్ళి సర్వే నెంబర్లు గుర్తించి రాళ్ళను పాతి రాజముద్ర ఉన్న కొత్త పాసుపుస్తకాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులకు అభ్యంతరాలు, అనుమానాలుంటే 21రోజుల్లో అప్పీల వేసుకోవచ్చన్నారు. వల్లభరావుపాలెంలో 4,240.18ఎకరాల భూమి ఉందన్నారు. 3,917ఖాతాలున్నట్లు చెప్పారు. 771 సర్వే నెంబర్లు ఉన్నాయన్నారు. భూ సమస్యల పరిష్కారంలో ఒక డిప్యూటీ తహాశీల్దార్, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్లు, విఆర్వోలు ఉండి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. రైతులు వారి వద్ద ఉన్న భూములకు సంబంధించిన పత్రాలను రీ సర్వే సమయంలో తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని సర్వేయర్ కోరారు.

# పేరలి సర్పంచి మల్లెల వెంకటేశ్వర్లు అనర్హతపై హైకోర్టు స్టే

**కర్లపాలెం,,జనవరి09,ప్రభాతవార్త:** కర్లపాలెం మండల పేరలి పంచాయితీ సర్పంచ్ మల్లెలవెంకటేశ్వర్లు ను అనర్హుడిగా చేస్తూ కిందకోర్టుఇచ్చిన తీర్పుపైహైకోర్టుస్టే విదించింది.సర్పంచ్ మల్లెల వెంకటేశ్వర్లుతెలిపినవివరాల ప్రకారం ఓ టర్ జాబితాలో ఉన్నపేరు ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డులో ఉన్న పేరుఏ వేర్వేరుగా ఉన్నాయని దానిని సవాలు చేస్తూ ఆయనపై ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన గొర్రెముచ్చు వీరయ్య కోర్టును అశ్రయించారు.దాదాపు నాలుగు సంవత్సరాల కోర్టులో ఈ ప్రక్రియ నడిచింది.అనంతరం ఈ నెల 3వ తేదిన సర్పంచిగా మల్లేల వెంకటేశ్వర్లు ఎన్నిక చెల్లదని కిందికోర్టు తీర్పునువెలువరించింది.దీంతోపేరలి పంచాయితీ సర్పంచ్‌గా గొర్రెముచ్చు



వీరయ్య ప్రమాణ స్వీకారం చేశారు. కింది కోర్టు పై మల్లెల వెంకటేశ్వర్లు హైకోర్టులో పిటీషన్ వేశారు.తనను నామినేషన్ అప్పుడు ఎటువంటి అభ్యంతరం చెప్పకుండా సర్పంచ్‌గా ఎన్నికమై నాలుగు సంవత్సరాల తర్వాత తనను తనర్హుడిగా ప్రకటించటం నిబందనలకు విరుద్దమైని ఆయన హైకోర్టు నుఅశ్రయించారు.వివరాలు పరిశీలించినహైకోర్టు పేరలి సర్పంచ్‌గా గోర్రెముచ్చు వీరయ్యకుఅనుకూలంగా కింది కోర్టు ఇచ్చిన తీర్పుపై హైకోర్టు స్టే విదించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు మల్లెల వెంకటేశ్వర్లునుసర్పంచ్‌గాకొనసాగించాలనికోర్టు పెర్కోన్నట్లు మల్లెల వెంకటేశ్వర్లు తెలిపారు.దాంతో మరల పేరలి సర్పంచ్‌గా మల్లెల వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

# ఘనంగా వివాలో సంక్రాంతి సంబరాలు

**పెదకాకాని, జనవరి09, (ప్రభాతవార్త):** తెలుగుదనం ఉట్టిపడేలా గ్రామీణ నేపధ్యం ప్రతిభింబించేలా వివా ది స్కూల్ నందు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. రంగవల్లులు, గొబ్బెమ్మలు, గడ్డివాములుదాన్యపు బస్తాలతో వివా పాఠశాల ప్రాంగణం సంక్రాంతి శోభ సంతరించుకుంది. వివా విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ అరుణప్రియ దంపతులు భోగి మంటలతో ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైయిన మాజీమంత్రి వర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ చిన్నారులను భోగిపండ్లతో ఆశీర్వదించారు. సాంప్రదాయ వస్త్రధారణతో



అలరించిన చిన్నారులు, పల్లె సంబరాలలోభాగమైన గోపూజ, పొంగళ్ళు ,పతంగులు, ఊయలలు, జోడెద్దులబండి, కోడిపందాలతో సందడిచేసారు. సంక్రాంతి ప్రాముఖ్యము తెలియపరుస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు హరిదాసు కీర్తనలుసోదెమ్మ బసవన్న పిట్టలదొర వేషధారణలు విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారుల సాంప్రదాయ నృత్యాలు, గీతాలాపనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యఅతిథి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సంక్రాంతితెలుగువారి పండుగఅని రైతుల కష్టానికి ఫలితం వచ్చే పండుగ సంక్రాంతి అని అన్నారు. సంస్కృతి, సాంప్రదాయాల పట్ల విద్యార్థులకు అవగాహనకలిగి ఉండాలి అని అన్నారు. సుఖసంతోషాలను నలుగురితో పంచుకోవడమేసంక్రాంతి అని సంక్రాంతి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో వివా డైరెక్టర్ ఎల్.టి.కమాండర్ కె.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ డా॥సి.హెచ్ సరళ, వివా గుంటూరు క్యాంపస్ హెడ్ మమిత్షల్ వేదవాణి, ఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు.

# సుమేధాలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**గుంటూరు విద్య, జనవరి 9, (ప్రభాతవార్త) :** స్థానిక ఎన్జీవో కాలనీలోని సుమేధా హైస్కూల్లో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలు పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బొమ్మలకొలువు, రకరకాల ముగ్గులు, గొబ్బెమ్మలతో అలంకరించారు. చిన్నారులకు భోగి పళ్ళు పోశారు. స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి అంటే తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవడంతోపాటు వాటిని ఆచరించాలని తెలిపారు. విద్యార్థులు ఆటపాటలతో సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాంబాబు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా గాయకుడు పివి రమణకు ఘన సత్కారం

**గుంటూరు విద్య, జనవరి 9, (ప్రభాతవార్త) :** ప్రజా గాయకుడు పివి రమణకు జాషువా కల్చర్ ఫౌండేషన్ ద్వారా సామాజిక రుగ్మతల మీద అన్యాయాల మీద తన గళంతో పాట ఆటతో ప్రజల్ని చైతన్యపరుస్తూ ఎంతో కృషి చేస్తున్నారు. వారి సేవలను గుర్తించి స్ఫూర్తి ఫౌండేషన్ డి.కొండలరావు, సాయి సిద్ధార్థ స్కూల్ రాంబాబు చేతుల మీదుగా త్రిపురనేని రామస్వామి చౌదరి స్ఫూర్తి అవార్డును ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిథి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్, ప్రొఫెసర్ బ్రహ్మజీ మాట్లాడుతూ త్రిపురనేని రామస్వామి చౌదరి సంఘ సంస్కర్త, స్వతంత్ర సమరయోధుడు, న్యాయవాది, కవి రాజుగా కీర్తించబడ్డారని పేర్కొన్నారు. అలాంటి సంఘ సంస్కర్త స్ఫూర్తి _గా అవార్డును జాషువా కల్చరల్ ప్రధానకార్యదర్శి పి.వి.రమణకు ఇవ్వడం చాలా సంతోషకరమన్నారు. మరో ముఖ్యఅతిథిగా ఏఎస్‌యు ప్రోగ్రామ్ ఆఫీసర్ వై.రాధాకృష్ణ, శ్రీసాయి సిద్ధార్థ స్కూల్ డైరెక్టర్ బి.రాంబాబు తదితరులు మాట్లాడారు. డాక్టర్ కొండలరావు మాట్లాడుతూ మహనీయుల వేదిక ద్వారా ప్రతి మహనీయుల యొక్క జీవిత చరిత్రను స్ఫూర్తిని విద్యార్థులకు తెలియజేస్తున్నామన్నారు. సంజీవహైస్కూల్ హెడ్మాస్టర్ డి.విజయకుమార్ స్ఫూర్తి కి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కనకరాజు, మేక ప్రకాష్, బి.రాంబాబు, డి.విజయకుమార్, రాజ్‌కుమార్, ఆళ్ళూరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి సేవా రంగాల పనితీరు అధ్వాన్నం

**గుంటూరు కల్చరల్, జనవరి 9, (ప్రభాతవార్త) :** గత నాలుగేళ్ళలో పోలు ప్చటంలే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిడిపి అని పిలవబడే స్థూల దేశీయోత్పత్తి వృద్ధిరేటు గణనీయంగా పడిపోయిందని ఉత్పత్తి, సేవారంగాల పనితీరు అధ్వాన్నంగా ఉండటమే ఇందుకు కారణమని అవగాహన సంస్థ ఆద్వర్యంలో జరిగిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న మేధావులు, విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. అవగాహన సంస్థ కార్యాలయంలో జిడిపి పతనం - కారణాలు అన్న అంశంపై చర్చ జరిగింది. చర్చలో విద్యావేత్త చంద్రయ్య, ప్రముఖ విశ్లేషకులు వి.వి.రావ్, వాణిజ్యవేత్త బసవగుప్త, ఆర్.వి.సింగరయ్య తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను వివరించారు.

# సూర్యలంక సముద్ర తీరాన్ని అభివృద్ధి చేసేందుకు అధికారులుకృషి చేయాలి

**బాపట్ల, జనవరి09, (ప్రభాతవార్త):** సూర్యలంక బీచ్ ను సర్వాంగ సుందరంగా పచ్చదనంతో ఆహ్లాదకరంగా అభివృద్ధి చేయడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళీ అన్నారు. బాపట్ల మండల పరిధిలోని సూర్యలంక బీచ్‌లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యలంక బీచ్ కి రాష్ట్రంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదించడానికి, సముద్ర స్నానాలకు అధిక సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారన్నారు. బీచ్ ని అభివృద్ధి పరిస్తే పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుందన్నారు. బీచ్ ని పచ్చదనంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. బీచ్‌లో ఎకరానికి 160 మొక్కల వంతున 7 ఎకరాల్లో



1120 కొబ్బరి మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. మొక్క నాటడానికి రూ.10 లక్షల నిధులు ఖర్చు చేస్తున్నామని, అంత మాత్రమే కాకుండా మొక్కలను పరిరక్షించడానికి చర్యలుతీసుకోవాలని అధికారులనుసూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పి.గ్లోరియా, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా అటవీశాఖ అధికారి భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి పండుగ పురస్కరించుకుని దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తు

**బాపట్ల, జనవరి09, ప్రభాతవార్త:** ముక్కోటి ఏకాదశి పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని దేవాలయాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి ని పురస్కరించుకుని అలయాలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉంటుందన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా శుక్రవారం వేకువ జామునుంచే దేవాలయాల వద్ద పరిసర ప్రాంతాలలో



పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయ్యాలని అదేశించారు. భక్తులు తాకిడి అధికంగా ఉన్న దేవాలయాల వద్ద బ్యారికేడింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. భకుప్తులు తప్పని సరిగా క్యూ లైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దొంగతనాలు .చైన్ స్నాచింగ్ లు జరగకుండా నిఘా ఉంచాలన్నారు. దేవాదాయశాఖ అధికారులు ,దేవాలయ కమిటి సభ్యులతో సమన్వయంతో వ్యవహరిస్తూ భక్తులకు కావలసిన సౌకర్యాలను కల్పించాలని అధికారులను ఎస్పీ అదేశించారు. భక్తి శ్రద్దలతో దేవాలయాలకు వచ్చు భక్తులు పోలీస్ శాఖ సూచనలు పాటించాలన్నారు. ఒకరికొకరు తోపులాడుకోకుండా క్యూ పద్దతి పాటిస్తూ దైవ దర్శనం చేసుకోవాలన్నారు. సహజంగా దేవాలయాలకు వచ్చే మహిళలు బంగారు అభరణాలు దరించి వస్తుంటారని అప్రమత్తంగా ఉండాలన్నారు. దేవాలయాల వద్ద ఎటువంటి అవాంచనీయ ఘటనలు తలెత్తకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఆలయ పరిసరాలలో దొంగతనాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు.

# తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాలు చాటేందుకే ముందస్తు సంక్రాంతి వేడుకలు

## - నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అసిస్టెంట్ జనరల్ మేనేజరు లక్ష్మణ్‌రెడ్డి

**మాచర్ల, జనవరి 9 ప్రభాతవార్త:** తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాలు చాటేందుకే ముందస్తు సంక్రాంతి వేడుకలు నారాయణ పాఠశాలల్లో నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అసిస్టెంట్ జనరల్ మేనేజరు లక్ష్మణ్‌రెడ్డి అన్నారు. మాచర్ల పట్టణంలోని నారాయణ స్కూల్‌లో జరిగిన ముందస్తు సంక్రాంతి సంబరాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారు జరుపుకునే పండుగల్లో సంక్రాంతి పెద్ద పండుగ అన్నారు. సూర్యుని రూపం, రంగు, పేరు కలిగిన రేగుపండ్లతో,



నాణేలతో కలిపి పిల్లలపై పోయడం ఆరోగ్యానికి సంకేతమన్నారు. పాఠశాల ఆవరణలో ఏర్పాట్లు చేసిన కార్యక్రమంలో చిన్నారులపై భోగిపండ్లు పోసి దీవించారు. క్రీడాప్రాంగణంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉల్లారెడ్డి, ఇన్‌చార్జిలు ఆంజనేయులు, ఉదయలక్ష్మి, సునీత, జోనల్ ఇన్‌ఛార్జిలు గౌసియా, రిహానీ, భద్రారెడ్డి, పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివ, కిరణ్‌రాజు, తదితర పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముున్నంగిలో సంక్రాంతి సంబరాలు

**కొల్లిపర, జనవరి 9 ప్రభాతవార్త:** పండుగలు మన సంసృతిని, సంప్రదాయాలను చాటుతాయని ఎంఈవో-2 ఝాన్సిలత అన్నారు. గురువారం మండల పరిధిలోని మున్నంగిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో ఆమె పాల్గొన్నారు. తొలుత స్కూలులో విద్యార్థులకు వారి పాఠ్యాంశంలో



ఉన్న విధంగా బోగిమంటలు వేసారు. విద్యార్థులు రంగవల్లులు పోటీలో పాల్గొన్నారు. పోటీలో విజేతలకు బహుమతులు అందజేసారు. చిన్నారులకు భోగి పళ్ళు పోశారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ షేక్ సంజిదా సుల్తానా, ప్రధానోపాధ్యాయుడు రాము, టీచర్ సోమరౌతు లక్ష్మీకమల, తల్లులు, భార్గవి, దివ్యబాయి, లక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్ అరుణజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# తెనాలి అభివృద్ధిలో అన్నాబత్తుని సత్యనారాయణ సేవలు శ్లాఘనీయం

## -మాజీ మంత్రి అంబటి రాంబాబు

**తెనాలి, జనవరి 9 (ప్రభాతవార్త) :** పట్టణాభివృద్ధికి ఎనలేని సేవలు అందించిన మహనీయులు స్వర్గీయ అన్నాబత్తుని సత్యనారాయణ అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. మాజీ మంత్రి అన్నాబత్తుని సత్యనారాయణ 33వ వర్ధంతిని పురస్కరించుకుని,



స్థానిక ప్రకాశం రోడ్డులోని ఏఎస్ఎన్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో, కళాశాల కరస్పాండెంట్, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పర్యవేక్షణలో స్వర్గీయ అన్నాబత్తుని సత్యనారాయణ చిత్రపటానికి మాజీ మంత్రులు అంబటి రాంబాబు, మేరుగ నాగార్జున, మాజీ ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, వైసీపీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ కౌన్సిలర్‌గా, ఛైర్మన్‌గా, శాసన సభ్యులునిగా మంత్రిగా తెనాలి ప్రాంత అభివృద్ధికి స్వర్గీయ అన్నాబత్తుని సత్యనారాయణ చేసిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా తనయుడు శివకుమార్ అదే తరహాలో ప్రజలతో మమేకం కావడం ముదాహమన్నారు. మాజీ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున మాట్లాడుతూ డెల్టా రైతాంగానికి అండగా నిలిచిన గొప్ప వ్యక్తి స్వర్గీయ అన్నాబత్తుని సత్యనారాయణ అని ప్రశంశించారు. చేపట్టిన ప్రతి పదవికి వన్నె తీసుకురావడమే కాక ఆదర్శంగా నిలిచిన నాయకుడని కొనియాడారు. తెనాలి ప్రాంత రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాయకుడని పేర్కొన్నారు. ఆయన వారసుడిగా అన్నాబత్తుని శివకుమార్ తెనాలి ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తారని అన్నారు. లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిలర్‌గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి రాష్ట్ర రాజకీయాల్లో, ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి స్వర్గీయ సత్యనారాయణ అని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీఠ వేస్తూ ప్రజాసేవే పరమావదిగా ముందుకు వెళ్ళిన నాయకుడని పేర్కొన్నారు. అనంతరం కళాశాల నుండి జయప్రకాష్ నగర్‌లోని స్వర్గీయ సత్యనారాయణ సమాధి వరకు ర్యాలీగా వెళ్ళి శివకుమార్, శ్రావణ్‌కుమార్ పలువురు అభిమానులు విద్యా సంస్థల సిబ్బంది, వైసిపి శ్రేణులు పూలమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధికారమేష్, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగవేణి, పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వైసీపీ శ్రేణులు సత్యనారాయణ అభిమానులు పాల్గొన్నారు.

# సోలార్ విద్యుత్ ద్వారా విద్యుత్ చార్జీల మోతకు చెక్

**తెనాలి, జనవరి 9 (ప్రభాతవార్త) :** ప్రధాన మంత్రి సూర్య గారు యోజన పథకం ద్వారా సోలార్ విద్యుత్ విధానాన్ని ఏర్పరచుకోవడంతో విద్యుత్ చార్జీలకు పెట్టవచ్చని మాజీ మంత్రి కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక చెంచుపేటలో ఎస్‌కెసి ఎంటర్ప్రైజెస్ వారి సన్ ప్లవర్ సోలార్ టెక్నాలజీస్ అండ్ సొల్యూషన్స్ షాపును గురువారం మాజీ మంత్రి, పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పిఎమ్ సూర్యఘర్ యోజన పథకం ద్వారా సోలార్‌ను సబ్సిడీపై అందించేందుకు ఎస్.కే.సి.ఎంటర్ప్రైజెస్ సంస్థ తెనాలిలో షాపును ప్రారంభించడం అభినందనీయమన్నారు. విద్యుత్ చార్జీల నుండి ప్రజలకు విముక్తి పొందేందుకు పథకం దోహదపడుతుందని పేర్కొన్నారు. సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ పీఎం సూర్యఘర్ యోజన పథకంను బ్యాంకు లోన్ ద్వారా తీసుకొని అతి తక్కువ ఈఎంఐ కట్టుకోవచ్చని తెలిపారు. తెనాలి పరిసర ప్రాంత ప్రజలు తమ సేవలను వినియోగించుకోవాలని, సోలార్ విద్యుత్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చెర్రీస్ సంస్థ అధినేత పెమ్మసాని శైలజ, ఎస్‌కెసి సంస్థ మేనేజింగ్ పార్టనర్స్ ఏ.కృష్ణచైతన్య, సయ్యద్ సాబీర్ ఆలీ, స్థానిక నాయకులు ఖలీల్, ఖుద్దూస్, నాసర్, మహ్మద్, మున్నా, మస్తాన్ షరీఫ్, తాడిబోయిన హరిప్రసాద్, రాంబాబు, కౌన్సిలర్ పి.త్రిమూర్తి, పలువురు పాల్గొన్నారు.

# తొలి మోడల్ బైపాసు...చిలకలూరిపేట బైపాసు నిర్మాణం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జనవరి9, ప్రభాతవార్త: దేశంలో ఎక్కడా లేని విధంగా చిలకలూరిపేట బైపాస్ నిర్మాణం జరిగిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గురువారం తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సహయ సహకారాంలో అధునాతన సంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన మొట్టమొదటి జాతీయ రహదారిగా నిలించిందని అన్నారు. నియోజకవర్గానికే మణిహారంగా నిలిచిన బైపాస్ రోడ్‌ను స్వయంగా ప్రధానిమంత్రి నరేంద్రమోడీ జాతిక అంకితం చేయడం రాష్ట్రానికే గర్వకారణమని అన్నారు. పట్టణ ట్రాఫిక్ సమస్యతోపాటు చైన్నై, కోల్‌కత్తా జాతీయ రహదారిపై ప్రయాణించే వారి కష్టాలను పరిష్కరించేందుకు 2014వ సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం కీలకనిర్ణయం తీసుకుందని అన్నారు. జాతీయ రహదారిపై విపరీతంగా పెరిగిన ట్రాఫిక్ సమస్యలను సరిదిద్దాలనే సదుద్ధేశంలో బాగంగా నాటి తెలుగుదేశం ప్రభుత్వం బైపాస్ విస్తీర్ణానికి నడుం బిగించిందని అన్నారు. అప్పటికే నాలుగు వరుసలుగా ఉన్న జాతీయ రహదారిని ఆరు వరసలకు పెంచాలన్న ప్రతిపాదనను నాటి కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచడం జరిగిందని అన్నారు. దీనివల్ల జరిగే ఉపయోగాలను కేంద్ర ఉపరితల రవాణ మంత్రిత్వశాఖకు సవివరంగా తెలియచేయడంతో కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారికి అనుబంధంగా ఒకసారి బైపాస్ నిర్మాణం చేపట్టాక ఎక్కడా తమ స్వంత నిధులతో భూసేకరణ జరిపి మరలా దాన్ని విస్తరించిన దాఖలాలు లేవని ఆయన అన్నారు. అలా చేయాలంటే జాతీయ రహదారుల చట్టాన్ని సవరించాలని స్పష్టం చేయడంతో కేంద్రం వివరణపై స్పందించిన నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడురహదారి విస్తరణ అవసరాన్ని ఆవశ్యకతను తెలియచేస్తూ పూర్తి స్థాయిలో సమాచారం అందించి కేంద్ర క్యాబినెట్‌లో చట్ట సవరణ బిల్లు పెట్టించి చిలకలూరిపేట బైపాస్ రహదారి నిర్మాణానికి ఉన్న అడ్డంకులు తొలగిపోయేలా చేశారని తెలిపారు. దురదృష్టవశాత్తు 2019వ సంవత్సరంలో వైసిపి ప్రభుత్వం ఎర్పడటంతో రహదారి పనులకు అడ్డంకులు ఎర్పడ్డాయి. దీనితో 3 సంవత్సరాలలో పూర్తి కావలసిన రహదారి విస్తరణ పనులు ఎక్కడికక్కడ మూలపడ్డాయని అన్నారు. పనులు ఆగిపోవడంతో నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాల వల్ల అమాయక ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని అన్నారు. కూటమి ప్రభుత్వం రావటంతో యుద్ధప్రాతిపదికమీద బైపాస్ విస్తారణ పనులు వేగంగా జరిగాయన్నారు. 2024వ సంవత్సరంలో టిడిపి, జనసేన, బిజెపి ప్రభుత్వం కొలువుతీరిన ఆరు నెలలోనే జాతీయ రహదారి విస్తరణ పనులు యుద్ధప్రాతిపదికన సాగాయని అన్నారు.



**దేశంలో తొలి మోడల్ బైపాస్...**

రూ907 కోట్లతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిర్మించిన తొలి బైపాస్ రోడ్‌గా 16కిలోమీటర్ల చిలకలూరిపేట బైపాస్ రోడ్ జాతీయస్థాయిలో ప్రఖ్యాతి కెక్కిందన్నారు. నేషనల్ హైవే అధారిటీస్ ఆఫ్ ఇండియా రహదారి విస్తరణకు సాంకేతికను మేళవించి రహదారిపై వెలుగులు విరజిమ్మే విద్యుత్ దీపాలకు అవసరమైన సోలార్ విద్యుత్‌కోసం సౌరఫలకాలు ఏర్పాటు చేయడం, వేగనియంత్రణను లెక్కించే స్పీడ్ కెమేరాలు ఏర్పాటు, ప్రమాదాల నివారణకు అవసరమైన టెలిమేటిక్ సిస్టింతోపాటు ప్రమాదాల బారినపడినవారు అత్యవసర వైద్యసేవలు పొందే వ్యవస్థలను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రత్తిపాటి తెలిపారు.

# వైభవంగా రాధాకృష్ణ కళ్యాణం

**అమరావతి, జనవరి 9 ప్రభాతవార్త :** పవిత్ర పుణ్యక్షేత్రమైన అమరావతిలో ఉన్న గీతామందిరంలో శుద్ధ దశమి గురువారం రోజున రాధాకృష్ణుల కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులకు రాధా - కృష్ణుల కళ్యాణ సేవిత బృందం, హనుమాన్ మందిర కమిటీ తీర్థ ప్రసాదాలను అందజేశారు. కళ్యాణం తిలకించేందుకు అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



**ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు...**

అమరేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా దేవాలయాన్ని తెల్లవారు జామున 4 గంటలకు తెరవడం జరుగుతుందని ఆలయ అధికారులు తెలియజేశారు. స్వామివారి ఉత్తర ద్వార దర్శనం 5 గంటలకు ప్రారంభమవుతుందని, స్వామివారి గ్రామోత్సవం 7 గంటలకు జరుగుతుందన్నారు.

# పురుగుమందు సేవించి వ్యక్తి మృతి

**పెదకూరపాడు, జనవరి 9 ప్రభాతవార్త :** పాటిబండ్ల కిషోర్ రాజు అనే వివాహితుడు కుటుంబసభ్యులపై కోపంతో పురుగుమందు సేవించి బలవన్మరణానికి పాల్పడ్డాడు. కిషోర్‌రాజుకు నాలుగు నెలల క్రితం స్రవంతి అనే యువతితో వివాహం జరిగింది. కిషోర్ తాము హైదరాబాద్‌లో కాపురం పుట్టాలని తల్లి వద్దకు వెళ్ళి రూ.లక్ష నగదు ఇవ్వాలని కోరారు. తల్లి నిర్మల తమ వద్ద లేవని చెప్పడంతో ఆవేశంగా బయటకు వెళ్ళి జలాలపురం గ్రామ చెరువు వద్ద పురుగుమందు సేవించాడు. సమాచారం తెలుసుకున్న బంధువులు కిషోర్‌రాజును సత్తెనపల్లి ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ కిషోర్‌రాజు గురువారం మృతిచెందారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు

**మాచర్ల, జనవరి 9 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎ.ఉదయభాను, పట్టణ ఈఎస్ఐ డాక్టర్ విష్ణువర్ధన్, శ్రీకృష్ణ జనరల్ హాస్పిటల్ వైద్యులు రాజశేఖరరెడ్డిలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు జరపడం, విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని కలిగిస్తుందన్నారు. అనంతరం పాఠశాల క్రీడా ప్రాంగణంలో ముగ్గుల పోటీలను తిలకించి విజేతలకు బహుతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హనుమంతరావు, యాజమాన్యం రామకృష్ణ, శ్రీధర్‌గుప్తా, డాక్టర్ శివ, హరీష్ చంద్ర, స్కూల్ ఇన్‌ఛార్జిలు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మాచర్ల తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన కిరణ్‌కుమార్

మాచర్ల, జనవరి 9 ప్రభాతవార్త: మాచర్ల తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన బందెల కిరణ్‌కుమార్ స్థానిక తహశీల్దారు కార్యాలయంలో గురువారం బాధ్యతలు చేపట్టారు. కిరణ్‌కుమార్ గతంలో పల్నాడు కలెక్టరేట్‌లో ఏవోగా పనిచేస్తూ బదిలీపై మాచర్ల తహశీల్దారుగా పోస్టింగ్‌పై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కిరణ్‌కుమార్‌ను రెవెన్యూ కార్యాలయ




# రోడ్డు పనుల నాణ్యతపై ఫిర్యాదు

పొన్నూరు, జనవరి 9, ప్రభాతవార్త: మండలంలోని పలు రోడ్డు పనులకు సంబంధించిన మరమ్మత్తులపై, నాణ్యతా ప్రమాణాలపై కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అందె దిలీప్‌కుమార్, సజ్జా కృష్ణబాబు ఆర్అండ్‌బి అధికారులకు ఫిర్యాదు చేశారు. రోడ్డు మరమ్మత్తుల్లో గుత్తేదారుల అలసత్వానికి వాహనచోదకులు ప్రాణాలను పోగొట్టుకొంటున్నారని పేర్కొన్నారు. మండల పరిధిలో వివిధ రోడ్ల మరమ్మత్తులు జరుగుతున్న నేపథ్యంలో గుత్తేదారులు అలసత్వంగా వ్యవహరిస్తున్నారు. మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామానికి చెందిన యువకుడు మరణించడం, గత మూడు వారాలుగా జరుగుతున్న వరుస రోడ్డు ప్రమాదాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎఈ శ్రీనివాసరావుకు వినతిపత్రాన్ని అందజేశారు. రోడ్డు మరమ్మత్తులో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం, రోడ్డు పనులను వేగవంతంగా చేయకపోవడం వంటి కారణాలతో ఎంతో మంది వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరమ్మత్తు పనుల వేగాన్ని పెంచాలని, రోడ్ల ప్రమాదాలను నివారించాలని కోరారు. వినతిపత్రం అందజేసినవారిలో బొందలపాటి నాగేశ్వరరావు, శ్రీను, వెంకటకృష్ణ తదితరులున్నారు.

# అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు

**మంగళగిరి, జనవరి 9, ప్రభాతవార్త :** స్థానిక గణపతినగర్‌లోని విజే జూనియర్ డిగ్రీ కళాశాల్లో గురువారం సుమన్ టివి మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విజే డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ముగ్గులపోటీల్లో పలువురు విద్యార్థినులు ఉత్సాహంతో పాల్గొని ముత్యాల ముగ్గులతో రంగురంగుల రంగవల్లులతో సంక్రాంతి పండుగకు ముందే శోభ తీసుకొచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు, తమాషా ఆటల్లో విద్యార్థిని విద్యార్థులు పెద్దఎత్తున ఎంతో ఉల్లాసంతో పాల్గొని అలరించారు. ఈ సందర్భంగా వి.జే.విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ ప్రెగడ రాజశేఖర్ మాట్లాడుతూ కనుమరుగవుతున్న తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడానికి సంక్రాంతి సంబరాలు అనే కార్యక్రమాని ని నిర్వహిసున్నామన్నారు. ముఖ్యఅతిధులు గా విచ్చేసిన మంగళగిరి రోటరీ క్లబ్ ప్రతినిధులు పిడిజి అన్నే రత్న ప్రభాకర్ ప్రెసిడెంట్ గాజుల శ్రీనివాసరావు, సెక్రటరీ అందే మురళీ, క్లబ్ ట్రైనర్ ఇసునూరి అనిల చక్రవర్తి సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన అన్నే శివకుమారి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గంజి లక్ష్మీ బహుమతులు అందజేశారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అవ్వారు సత్యనారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాదెళ్ళ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


# అన్నిదానాల కన్న అన్నదానమె మిన్న

పొన్నూరు, జనవరి 9, ప్రభాతవార్త: అన్ని దానాల కన్న అన్నదానమె మిన్న అన్న ఆర్యోక్తిని అనుసరించి పేదలకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు టింబర్ డిపో అసోసియేషన్ సభ్యుడు చక్కా శ్రీనివాసరావు అన్నారు. స్థానిక వృద్ధాశ్రమంలోని వృద్ధులకు గురువారం అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను ప్రేమతో, అనురాగంతో చూసుకోవాలన్నారు. పిల్లలు తమ తల్లిదండ్రులను చూసుకోవాలని, వృద్ధాశ్రమాలలో వదిలేయడం సరైన విధానం కాదన్నారు. వృద్ధాశ్రమాలు లేని సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చక్కా హరీష్, తదితరులు పాల్గొన్నారు.



# యూనివర్శిటీ క్రికెట్ జట్టుకు తిరుమల విద్యార్థి ఎంపిక

**నరసరావుపేట, జనవరి 9 ప్రభాతవార్త :** జెఎన్‌టియు కాకినాడ యూనివర్శిటీ క్రికెట్ జట్టుకు తిరుమల ఇంజనీరింగ్ కళాశాల బిటెక్ విద్యార్థి కె.ప్రియతమ్ ఎంపికయ్యారు. గురువారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ విద్యార్థి ప్రియతమ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలోని యూనివర్శిటీ ఆఫ్ మద్రాస్ విశ్వ విద్యాలయంలో జనవరి 16 నుండి 21 వరకు దక్షిణభారత అంతర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు జరుగుతాయన్నారు. ఆ పోటీలలో యూనివర్శిటీ జట్టుకు ప్రియతమ్ ప్రాతినిధ్యం వహిస్తారని ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ తెలియజేశారు. కళాశాల సెక్రటరీ రావెల సత్యనారాయణ విద్యార్థి ప్రియతమ్‌ను అభినందించారు.



# యుద్ధంతోకాదు బౌద్ధంతోనే భవిష్యత్తు

## ఒడిశా ప్రవాసీ దివస్‌లో ప్రధానిమోడీ



భువనేశ్వర్, జనవరి 9: మానవాళి భవిష్యత్తు యుద్ధంలో లేదని బుద్ధుడిలో ఉందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. గురువారం ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాస భారతీయ దినోత్సవకార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఒడిశాలో అడుగడుగునా సంస్కృతి సాంప్రదాయాల వారసత్వం కనిపిస్తుందని పేర్కొన్నారు. ఇక్కడినుంచి వ్యాపారులు సుమత్రా, బాలి, జావా వంటి ప్రాంతాలకు వెళ్లి వ్యాపారాలు చేసేవారని గుర్తుచేసారు. భారత్‌ప్రజాస్వామ్యానికికేవలం తల్లి వంటిది మాత్రమే కాదని మన జీవితాల్లో భాగం అన్నారు. విదేశాల్లో జీవించేవారు భారత్‌కు రాయబారులుగా నేనుచూస్తానని, భారత్‌నుంచి యువత పూర్తి నైపుణ్యాలతో విదేశాలకు వెళ్లేలాచేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. జీ20 సందర్భంగా దేశవ్యాప్తంగా సదస్సులు నిర్వహించి భారత్ వైవిద్యాన్ని ప్రపంచానికి తెలియజేసామని మన వారసత్వ విభిన్న సంస్కృతులను ప్రపంచం గమనిస్తోందని భారత్‌స్వాతంత్ర్యం సాధించడానికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రవాస భారతీయులుకూడా తోడ్పాటునిచ్చారని మోడీ అన్నారు. వచ్చే ఏడాది ప్రవాసీ దివస్‌కు వచ్చే భారతీయులు కనీసం ఐదుగురు విదేశీ మిత్రులను తమతో తీసుకురావాలని, భారత్‌కేవలం యువదేశమే కాదు నిపుణులైన యువకుల దేశం అని భారత్‌కు విశ్వబంధుగా గుర్తింపు ఉందన్నారు. దానిని మరింత బలోపేతం చేయాలని ప్రధానిమోడీ ప్రవాస భారతీయులకు పిలుపునిచ్చారు.

మహాకుంభ్, సంక్రాంతి, లోహిర్, మాగ్ బిహు వంటి పండుగల సీజన్‌లోప్రవాస భారతీయ వేడుకలు జరగడం సంతోషంగా ఉందన్నారు. ట్రినిడాడ్ అండ్ టొబాగో అధ్యక్షురాలు క్రిస్టీనే కార్ల్ విడియోసందేశం పంపించారు. ఆమె భారత్‌పురోగతిని కొనియాడారు. రష్యా, ఇజ్రాయెల్ పేర్లను ప్రస్తావించకుండా భవిష్యత్తు అంతా యుద్ధం కాదని బుద్ధుడిబోధనలతోనే శాంతి సామరస్య ప్రపంచం ఏర్పడుతుందని ప్రధాని అన్నారు. అశోకుడు ఖడ్గంతో సామ్రాజ్య విస్తరణకు అవకాశం ఉన్నా బౌద్ధం స్వీకరించారని గుర్తుచేసారు. మోడీ ప్రవాసిభారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును భువనేశ్వర్‌లో జెండా ఊపి ప్రారంభించారు. విదేశాంగమంత్రి జైశంకర్, ఒడిశా సీఎం మోహన్‌చరణ్‌మాఝీ తదితరులు పాల్గొన్నారు.



## భారత్ ప్రజాస్వామ్య విలువలు విశ్వసిస్తున్న బ్రిటన్

### లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా

లండన్, జనవరి 9: భారత దేశప్రజాస్వామ్య విలువలను, అభివృద్ధిని యుకే బలంగా విశ్వసిస్తోందని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పేర్కొన్నారు. యూకే పర్యటనకువెళ్లిన ఆయన లండన్‌లోని హైకమిషన్‌లో జరిగిన సమావేశంలో ప్రవాస భారతీయులనుద్దేశించి ప్రసంగించారు. ప్రముఖ యుకె పార్లమెంటేరియన్లతో సంభాషించారు. వారికి భారత ప్రజాస్వామ్య విలువలు వృద్ధిపై వలమైన నమ్మకం ఉంది. ఇటీవల భారత్‌లో జరిగిన ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్యంపై విశ్వాసాన్ని మరింత బలోపేతంచేసేందుకు దోహదంచేసిందని అన్నారు. ప్రపంచంలోని అతిపెద్దప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారత్‌ను ప్రజాస్వామ్య మాతృమూర్తిగా కీర్తిస్తున్నందుకు గర్వంగా ఉందని అన్నారు. రానున్న రోజుల్లో అభివృద్ధిలో భారత్ ఇతర దేశాలను అధిగమిస్తుందని, ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఉన్న భారతీయులు వికసిత్ భారత్‌కోసం సహకారం అందిస్తున్నారన్నారు. ప్రధానిమోడీ నిర్దేశించిన ఈ లక్ష్యం దిశగాప్రవాసులుచేస్తున్న కృషి కీలక పాత్రపోషిస్తుందన్నారు. యుకెభారత్ ద్వైపాక్షిక సంబందాలు మరింత బలోపేతం కావాలని ఓం బిర్లా అన్నారు. సుమారు 17 ఏళ్లతర్వాత లోక్ సభ స్పీకర్ యునైటెడ్ కింగ్‌డమ్‌లోపర్యటించడం ఇదే తొలిసారి. పర్యటనలోభాగంగా యుకె హౌస్ఆఫ్‌కామన్స్ స్పీకర్ లిండ్సే హోయ్‌లతో ఆయన సమావేశం అయి చర్చలుజరిపారు.



## మా 'ఎమర్జెన్సీ' సినిమా చూడాలని ప్రియాంకను కోరా..

### నటి కంగనా రనౌత్

న్యూఢిల్లీ, జనవరి 9: కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలో తాను గమనించిన విషయాలను కంగనా రనౌత్ వెల్లడించారు. తాను నటించిన ఎమర్జెన్సీ చిత్రాన్ని వీక్షించాలని ఈ ఇద్దరు నేతలను కంగన కలిసిన సంగతి తెలిసిందే. తొలినుంచి రాహుల్‌గాంధీని కంగన విమర్శిస్తూనే ఉన్నారు. ఇక తన సినిమాను వీక్షించేందుకు రాహుల్‌ను ఆహ్వానించేందుకు వెళ్లగా ఆయన అంత మర్యాదగా వ్యవహరించలేదని వ్యాఖ్యానిం చారు. అదే ప్రియాంక విషయంలో మాత్రం భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆమె చిరునవ్వుతో పలకరించి మాట్లాడారు. ఆ సంభాషణ నాకు గుర్తుండిపోతుంది. ఆమె తన సోదరుడిలా కాదు. తెలివైనది. ప్రియాంకతో మాట్లాడటాన్ని నేను ఎంజాయ్ చేశాను అని మీడియాతో మాట్లాడారు. ఇంతకుముందు కూడా ఇదే విషయమై కంగన మాట్లాడిన సంగతి తెలిసిందే. పార్లమెంట్‌లో ప్రియాంకని కలిసినప్పుడు మా ఎమర్జెన్సీ చిత్రాన్ని తప్పకుండా వీక్షించాలని కోరగా, ప్రయత్నిస్తానని ఆమె బదులిచ్చారు. ఈ సినిమా ఆమెకు తప్పకుండా నచ్చుతుందని తెలియజేశా. ఎమర్జెన్సీ అనేది ఎంతో సున్నితమైన అంశం. ఇందిరాగాంధీ పాత్రను ఎంతో మర్యాదపూర్వకంగా చూపించా. రీసెర్చ్ సమయంలో ఎన్నో విషయాలు గ్రహించా. ఇందిరా గాంధీకి తన భర్త, పిల్లలు, స్నేహితులతో ఉన్న అనుబంధం గురించి తెలుసుకున్నా. శత్రువులతో ఎలా వ్యవహరించేవారో అర్థం చేసుకున్నా. ఆ విషయాలను ఎక్కడా టచ్ చేయకుండా ఉండేందుకు కావాల్సిని అన్న జాగ్రత్తలు తీసుకున్నా అని కంగనా తెలిపారు. తాజాగా ఆ పార్లమెంట్ సంభాషణే మరోసారి ప్రస్తావించారు. ఎమర్జెన్సీ చిత్రాన్ని థియేటర్‌లో విడుదల చేయాలనుకోవడం తన పొరపాటని, డైరెక్ట్‌గా ఓటిటిలో విడుదల చేసుంటే పరిస్థితి మరోలా ఉండేదని కంగనా అన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రాజకీయ జీవితం ఆధారంగా తెరకెక్కుతున్న చిత్రం ఎమర్జెన్సీ. కంగనా రనౌత్ కథానాయిక. అనుపమ్ ఖేర్, మహిమా చౌదరి కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రంలో తమని తక్కువగా చూపించారని విడుదలను అడ్డుకోవాలని ఒక వర్గం మధ్యప్రదేశ్ న్యాయస్థానాన్ని సంప్రదించింది. దీనిపై విచారణ జరిపిన కోర్టు వారి వాదనలను పరిగణనలోకి తీసుకోవాలని సెన్సార్ బోర్డుకు సూచించింది.

## ఇండియా కూటమిని మూసేయడం మేలు!

### జమ్ముకాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా



న్యూఢిల్లీ, జనవరి 9: అజెండాలో స్పష్టతలేని విధంగా ఎవరికివారు వ్యవహరిస్తున్నట్లయితే ఇండియా కూటమిని రద్దుచేయడం మేలు అని జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలపై మీడియా సంధించిన ప్రశ్నలపై ఆయన జవాబిస్తూ ఢిల్లీ ఎన్నికల్లో ముక్కోణపు పోటీ ఉన్నదని ఆసక్తికరంగా ఆప్ కాంగ్రెస్ పార్టీలు గత లోక్‌సభ ఎన్నికలకు టై అప్ పెట్టుకున్నాయని, అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఎవరికి వారు పోటీచేస్తున్నారని అన్నారు. ఇలాంటి పరిణామాల్లో అసలు ఇండియా కూటమి దేనికున్నట్లు రద్దుచేయడమే మేలని ఆయన వ్యాఖ్యానించారు. ఢిల్లీ ఎన్నికలకు సంబంధించి నాపాత్ర ఏమీ ఉండదని, ఆప్ కాంగ్రెస్ ఇతర పార్టీలు ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఉన్నాయని బిజెపిని తుదముట్టించే ప్రక్రియలో ఇండియా కూటమి ఢిల్లీలో కీలక పాత్రలో లేదనే తెలుస్తోందని అన్నారు. దురదృష్టంకొద్దీ ఇండియా కూటమి నిర్వహించినా నాయకత్వం,అ జెండా మనుగడపై ఎలాంటి స్పష్టత లేదని కేవలం పార్లమెంటు ఎన్నికల కోసమే అయితే ఆ కూటమిని రద్దుచేయడం మేలు అని ఒమర్ వ్యాఖ్యలుచేసారు. గడచిన కొన్ని వారాలుగా ఆప్ కాంగ్రెస్‌లు ఒకరిపై ఒకరు విమర్శలుచేసుకుంటున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ నాయకులు అరవింద్ కేజ్రీవాల్ పార్టీ అవినీతి, అధ్వాన్నపరిపాలనతో కొనసాగుతోందని విమర్శిస్తే ఆప్ కాంగ్రెస్ బిజెపిచేతిలో పావుగా మారిందని విమర్శించింది. ఇండియా కూటమి నాయకత్వం భవిష్యత్తుపై ఇపుడు తీవ్రస్థాయిలో సందిగ్ధత నెలకన్నదని సార్వత్రిక ఎన్నికల అనంతరం కూటమి కార్యకలాపాలు పూర్తిగా స్పష్టత లేకుండా పోయాయని ఒమర్ అన్నారు. ప్రధాన ప్రతిపక్షం మాత్రమే ఇండియా కూటమికి నేతృత్వం వహించాలని, టిఎంసి నాయకురాలు మమతా బెనర్జీ ఇప్పటికే స్వచ్ఛందంగా ఆఫర్ ఇచ్చినందున కూటమిలోని ఎక్కువ పార్టీలు ఆమెకే మద్దతు పలికినందున ఆమెకు అవకావం ఇవ్వాలన్న డిమాండ్‌కూడా వచ్చింది. ఒమర్ కూడా ఆమెకే వత్తాసుపలికారు. అంతకుముందు అబ్దుల్లా మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకత్వం తమకే ఉండాలన్న మంకుపట్టుతో ఉండకూడదని అన్నారు. పార్లమెంటులో ఏకైక అతిపెద్ద పార్టీగా ఉన్నందున రాజ్యసభ, లోక్ సభల్లో కూడా ప్రతిపక్ష నేత బాధ్యతలు కూడా స్వీకరిస్తున్నందున కూటమికివేరొకరి నాయకత్వం అవసరం అవుతుందని, స్వచ్ఛందంగా మరొకరికి పదవిని అప్పగించడమే సముచితమని ఆయన అన్నారు. ఢిల్లీఎన్నికల్లోనే కూటమి వైఖరి స్పష్టం అవుతున్నందున ఏది ఎలాసాగాలో అలా సాగుతుందని భావించడంకంటే కూటమిని రద్దుచేయడమేమేలని, పార్లమెంటు ఎన్నికలవరకే పరిమితమా లేక కొనసాగుతుందా అన్నది స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఒమర్ అన్నారు.

## కోటలో ఆగని విద్యార్థుల ఆత్మహత్యలు

### తాజాగా ఎంపికి చెందిన గుణ విద్యార్థి గదిలో ఆత్మహత్య

### పరీక్షల ఒత్తిడే ఆత్మహత్యలకు కారణమంటున్న పోలీసులు

కోట(రాజస్థాన్), జనవరి 9: కోచింగ్ కేంద్రాల హబ్‌గా నిలిచిన రాజస్థాన్‌లోని కోటలో మరో 20 ఏళ్ల విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. జెఇఇకి సన్నద్ధం అయ్యేందుకు వచ్చిన ఈ విద్యార్థి తన గదిలోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించారు. రెండురోజుల ముందే జెఇఇ అభ్యర్థి మరొకరు 19 ఏళ్ల విద్యార్థి హాస్టల్ గదిలోనే ఉరివేసుకుని చనిపోయినట్లు తేల్చారు. 20 ఏళ్ల అభిషేక్ లోధా తనవద్ద ఒక లేఖను ఉంచి మరీ చనిపోయాడు. జెఇఇని తాను క్లియర్ చేయలేనని ఆలేఖలో తననిస్సహాయతను వ్యక్తం చేసాడు. దేశంలోని టాప్ ఇంజినీరింగ్ కళాశాలల్లో చదవాలంటే జెఇఇని క్లియర్‌చేసుకోవాలన్నది తెలిసిందే. తాను చదవలేకపోతున్నానని, జెఇఇ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నా తనవల్ల కావడంలేదని సారీఅని ఆ నోట్‌లో స్పష్టంచేసాడు. మధ్యప్రదేశ్‌లోని గుణ ప్రాంతా నికి చెందిన లోథా గత మేనెలలోనే జెఇఇకి సిద్ధం అయ్యేందుకు వచ్చాడు. చదువుపరంగా టాపర్ అయిన లోథా తనంతతానే కోటకు కోచింగ్‌కోసం వచ్చాడని చాలా బాగుందని, తాను నిరంతరం శ్రమిస్తున్నానని చెప్పేవాడని ముందు రోజు సాయంత్రమే తాను వాడితో మాట్లాడానని లోథా మేనమామ చెప్పాడు. పరీక్షల ఒత్తిడికి తట్టుకోలేకనే ఆత్మహత్యచేసుకున్నట్లుగా పోలీసులు కూడా అనుమానిస్తున్నారు. పిజి అకామిడేషన్ రూమ్‌లలో యాంటిహ్యాంగింగ్ ఫరికరాలను ఫ్యాన్‌కు అమర్చలేదని ఇదేవిషయమై యాజమాన్యాన్ని కూడా పిలుస్తున్నట్లు విజ్ఞాన్‌నగర్ ఇన్‌ఛార్జి ముకేష్ మీనా అన్నారు. అలాగే హర్యానాలోని మహేంద్రఘర్‌కు చెందిన నీరజ్ అనే విద్యార్థికూడా గదిలోని సీలింగ్‌ఫ్యాన్‌కు ఉరివేసుకుని చనిపోయాడు. అందువల్లనే యాంటి హ్యాంగింగ్ డివైస్‌లు ఏర్పాటుచేయాలనిముందే చెప్పామని ఎస్‌హెచ్‌ఒ చెపుతున్నారు. నీరజ్ తండ్రి బబ్లూప్రజాపత్ మాట్లాడుతూ మధ్యాహ్నమే తనకొడుకుతో మాట్లాడానని సాయంత్రం ట్రైన్‌కు వస్తానని కూడా నీరజ్ చెప్పాడని తన చిన్నకొడుకు కూడా నీట్ సన్నద్ధంకోసం కోటలోనే ఉన్నాడని ఆతడు మెడికల్ ఎంట్రన్స్‌కోసం చదువుతున్నట్లు చెప్పాడు. కేసులో నిష్పాక్షిక విచారణ చేయాలని ప్రజాపత్ డిమాండ్‌చేసారు.

## ఢిల్లీ జాట్‌లను కేంద్ర ఒబిసి జాబితాలో చేర్చాల్సిందే: కేజ్రీవాల్ డిమాండ్

న్యూఢిల్లీ, జనవరి 9: ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు గడువు సమీపిస్తున్న కొద్దీ రాజకీయపార్టీలు పలు డిమాండ్లు పెడుతున్నాయి. పలు హామీలు కూడా కుమ్మరిస్తున్నాయి. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ గురువారం తన ప్రచారంలో భాగంగా ఢిల్లీలో నివసిస్తున్న జాట్ కులస్తులకు రిజర్వేషన్ అమలుచేయాలని కేంద్రం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్‌చేసారు. ప్రధాని మోడీకి ఇదే విషయమై లేఖను రాస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ఒబిసి కులాల జాబితాలో ఢిల్లీ జాట్‌కులాన్ని కూడా చేర్చాలని ఆయన డిమాండ్ చేసారు. 2015లో బిజెపి జాట్ నేతలను ప్రధానినివాసానికి పిలిపించుకుని వారిని ఒబిసి జాబితాలో చేరుస్తామని కూడా హామీ ఇచ్చారని గుర్తుచేసారు.

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇదే మాటను 2019నుంచి చెపుతూనే వస్తున్నారని ఇప్పటివరకూ ఎలాంటి హామీ నిలబెట్టుకోలేదని అన్నారు. రాజస్థాన్‌లోని జాట్ విద్యార్థులు రిజర్వేషన్లనుంచి లబ్ధిపొందుతున్నారని, ఢిల్లీలో ఉన్న జాట్ విద్యార్థులు మాత్రం లబ్ధిపొందలేక పోతున్నారన్నారు. వేలాదిగా ఢిల్లీలోని జాట్ పిల్లలు ఢిల్లీయూనివర్సిటీలో అడ్మిషన్ పొందలేక పోతున్నారని, ఇతర రాష్ట్రాల్లో ఒబిసి కేటగిరీ కింద లబ్ధిపొందుతున్నవిద్యార్థులు అదే ఢిల్లీలోని జాట్ విద్యార్థులకు మాత్రం కేంద్రం తిరస్కరిస్తోందని ఆరోపించారు.


## ఇంటికి ఆహ్వానించి తాళం చెవి మరిచిన మహిళ..

### కాఫీషాప్‌లో రాహుల్‌కు ఎదురైన ఆసక్తికర ఘటన..

న్యూఢిల్లీ, జనవరి 9: కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ ప్రజలతో మమేకమయ్యే ఏ సందర్భాన్ని వదులుకోరు. ఇటీవల ఆయన ఓ ప్రముఖ కాఫీ షాప్‌కు వెళ్లి యాజమాన్యంతో ముచ్చటించారు. వారి వ్యాపారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కస్టమర్లను పలకరించారు. ఇందుకు సంబంధించి రాహుల్ చేసిన దృశ్యాల్లో ఓ సన్నివేశం అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ షాప్‌లో రాహుల్ స్వయంగా కోల్డ్ కాఫీ తయారుచేశారు. తర్వాత అక్కడున్న ఓ వృద్ధురాలు రాహుల్‌ను ఇంటికి ఆహ్వానించింది. ఆమె అదే భవనంలో నివాసం ఉంటున్నారు.

ఆమె ఆహ్వానంతో రాహుల్ ఇంటివద్దకు వెళ్లగా సదరు మహిళ ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొన్నారు. రాహుల్‌నైతే పిలిచారు కానీ ఇంటి తాళం చెవిలేదన్న విషయాన్ని మరిచిపోయారు. తాళం చెవి కోసం హైరానా పడ్డారు. ఆమె పరిస్థితి అర్థం చేసుకుని రాహుల్ వారితో ఫోటోలు దిగి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

## లెబనాన్ అంతర్జాతీయ విమానాశ్రయంపై బాంబింగ్‌కు ఇజ్రాయెల్ ప్రణాళిక!



బీరుట్, జనవరి 9: ఇరాన్‌కు చెందిన ఖుద్స్ ఫోర్స్ నుంచి హెజ్‌బొల్లాకు మిలియన్‌ల డాలర్లు అందకుండా చేసేందుకు ఇజ్రాయెల్ దళాలు ఏకంగా బీరుట్ అంతర్జాతీయ విమానాశ్రయం పైనే బాంబింగ్ చేసేందుకు ప్రణాళిక రూపొందించారట. ఈ విషయాన్ని సౌదీ అరేబియా ప్రభుత్వరంగ ఛానల్ 'అల్ అరేబియా' కథనంలో పేర్కొంది. వాస్తవానికి గత గురువారం ఇరాన్ మిలియన్ల డాలర్ల సొమ్మును హెజ్‌బొల్లాకు అందజేసేందుకు ప్లాన్ చేసినట్లు సౌదీ ప్రతిక అల్ హదాత్ పేర్కొంది. టెహ్రాన్ నుంచి డబ్బు తీసుకెళ్లేందుకు 'మహన్ ఎయిర్' విమానం వినియోగించాలని వ్యూహరచన చేసింది. ఈ విషయం లెబనాన్‌కు తెలిసింది. ఆ మర్నాడే కొందరు ఇరాన్ అధికారులు మహన్ ఎయిర్ ఫ్లయిట్‌లో బీరుట్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యారు. వెంటనే విమానం మొత్తాన్ని భద్రతా సిబ్బంది తనిఖీ చేశారు. వారి లగేజీని తనిఖీ చేయడానికి లెబనాన్ భద్రతాదికారులు ప్రయత్నించగా.. ఇరాన్ అధికారులు ప్రతిఘటించారు. కానీ, లెబనాన్ సిబ్బంది మాత్రం తనిఖీలు చేసి కొన్ని అనుమానాస్పదమైనవి, సొమ్ములను స్వాధీనం చేసుకొన్నారు. దీనిపై ఆ విమానంలో వచ్చిన ఇరాన్ దౌత్య ప్రతినిధి మాట్లాడుతూ.. తమ బ్యాగుల్లో కొన్ని పత్రాలు, ఎంబసీ నిర్వహణ ఖర్చులకు చెల్లించేం దుకు సొమ్ములు ఉన్నాయని పేర్కొన్నారు. మరోవైపు లెబనాన్ మంత్రి బస్సమ్ మలావి మాత్రం ఆ రోజుసాయంత్రం వరకు ఎయిర్‌పోర్టు నుంచి వచ్చే ప్రతి ఒక్కరికి తనిఖీలు నిర్వహించినట్లు వెల్లడించారు. నగదు లేకపోవడంతో ఎయిర్‌పోర్టుపై బాంబింగ్ ప్లాన్‌ను ఇజ్రాయెల్ పక్కనపెట్టినట్లు తెలుస్తోంది. అక్టోబరు 2024 నుంచి లెబనాన్ సైన్యమే స్వయంగా బీరుట్ అంతర్జాతీయ విమానాశ్రయంలో తనిఖీలు చేస్తోంది. గతంలో ఈ ఎయిర్‌పోర్టును హెజ్‌బొల్లా అధీనంలో పెట్టుకుని ఆయుధాలు, నగదు స్మగ్లింగ్‌కు వాడుకొంటోందని చాలామంది రాజకీయ నాయకులు కొన్నేళ్లుగా అసంతృప్తితో ఉన్నారు.

**లెబనాన్‌లో అధ్యక్ష ఎన్నిక..**

లెబనాన్ పార్లమెంట్‌లో అధ్యక్ష ఎన్నిక ప్రయత్నాలు జోరందుకొన్నాయి. మాజీ అధ్యక్షుడు మైఖేల్ ఔన్ స్థానంలో కొత్త వ్యక్తిని ఎన్నుకోవడానికి గత రెండేళ్లలో 12 సార్లు యత్నించినప్పటికీ సాధ్యపడలేదు. ప్రస్తుతం అధ్యక్ష రేసులో ఆర్మీ కమాండర్ జోసెఫ్ ఔన్ ముందంజలో ఉన్నారు. అమెరికా, సౌదీకి అత్యంత సన్నిహితుడిగా అతడికి పేరుంది. ఇజ్రాయెల్‌–హెజ్‌బొల్లా మధ్య జరుగుతున్న యుద్ధం నుంచి కోలుకొని దేశ పునర్నిర్మాణం చేయాలంటే అతడి ఎంపిక చాలా అవసరం ఉంది.



## మేము కూడా 'మెక్సికన్ అమెరికా' అనొచ్చు కదా!

### డొనాల్డ్ ట్రంప్‌కు మెక్సికో అధ్యక్షురాలి కౌంటర్

మెక్సికో సిటీ, జనవరి 9: అగ్రరాజ్య అధ్యక్ష బాధ్యతలను రెండోసారి చేపట్టేందుకు సిద్ధమవుతున్న డొనాల్డ్ ట్రంప్.. ప్రమాణస్వీరానికి ముందే పొరుగు దేశాలతో కయ్యానికి కాలు దువ్వుతున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కెనడా, గ్రాన్‌లాండ్, పనామా కాలువలను విలీనం చేకుంటామన్న ట్రంప్.. గల్ఫ్ ఆఫ్ మెక్సికోను 'గల్ఫ్ ఆఫ్ అమెరికా'గా మారుస్తానని చెప్పారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్ స్పందిస్తూ.. అమెరికాకు కాబోయే అధ్యక్షుడికి గట్టి కౌంటర్ ఇచ్చారు. యుఎస్‌ను తామెందుకు 'మెక్సికన్ అమెరికా' అని పిలవకూడదంటూ చురకలంటించారు.

బుధవారం (స్థానిక కాలమానం ప్రకారం) మీడియా సమావేశంలో మాట్లాడిన క్లాడియా.. 17వ శతాబ్దం నాటి ప్రపంచపటాన్ని చూపించారు. అప్పట్లో ఉత్తర అమెరికాను 'మెక్సికన్ అమెరికా' అని పేర్కొనే వారనే విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. 'గల్ఫ్ ఆఫ్ మెక్సికోను ఐక్యరాజ్య సమితి గుర్తించిందన్న విషయాన్ని మర్చిపోవద్దు (పరోక్షంగా ట్రంప్‌ను ఉద్దేశిస్తూ) మనమెందుకు యునైటెడ్ స్టేట్స్‌ను 'మెక్సికన్ అమెరికా' అని పిలవకూడదు. ఇది వినడానికి చాలా బాగుంది కదా..? ఆయన (ట్రంప్) పేరు గురించి మాట్లాడారు. మేమూ దాని గురించే చెబుతున్నాం' అని మెక్సికో అధ్యక్షురాలు వ్యాఖ్యానించారు. అమెరికాకు కొత్త అధ్యక్షుడు బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇరుదేశాల మధ్య సత్సంబంధాలు ఉండాలని తాము కోరుకుంటున్నట్లు తెలిపారు.

జనవరి 20న ట్రంప్ నూతన అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్న సంగతి తెలిసిందే. అయితే, గత కొద్ది రోజులుగా ఆయన తనలోని విస్తరణ కాంక్షను కాంక్షను బయటపెడుతున్నారు.

ఇటీవల ఒక కార్యక్రమంలో మాట్లా డుతూ.. 'గల్ఫ్ ఆఫ్ మెక్సికోను గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మార్చాలని అనుకుంటున్నా. అదే సరైంది కూడా..! లక్షలాది మంది మా దేశంలోకి అక్రమంగా ప్రవేశించకుండా మెక్సికో అడ్డుకోవాలి. ఆ దేశాన్ని మాదకద్రవ్యాల ముఠాలు నడిపిస్తున్నాయి' అని దుయ్యబట్టారు. అంతకుముందు కూడా ఈ అంశంపై ట్రంప్ మాట్లాడుతూ.. అక్రమవలసదారులు, డ్రగ్స్ రవాణాను అడ్డుకోకపోతే.. మెక్సికోపై టారిఫ్‌లు కఠినంగా విధిస్తామని హెచ్చరించారు.

## బీహార్‌లో సంక్రాంతి తర్వాత కేబినెట్ విస్తరణ

### ఆరుగురికి చోటు కల్పించేందుకు సిఎం నితీశ్ కసరత్తు

పాట్నా, జనవరి 9: సంక్రాంతి తర్వాతకేబినెట్ విస్తరణ ఉంటుందని బీహార్ సిఎం నితీశ్‌కుమార్ సంకేతాలు వదిలారు. దీనితో ఆశావహుల్లో మరింతగా ఉత్కంఠపెరిగింది. పార్టీలోను, కూటమిలోను పెరుగుతున్న అసంతృప్తిని అధిగమించేందుకు నితీశ్ కేబినెట్‌ను విస్తరించాలని చూస్తున్నారు. వచ్చే ఏడాది ఎటూ ఎన్నికలకు వెళ్లాల్సి ఉన్నందున ఈలోపే కేబినెట్‌ను విస్తరించే అవకాశం ఉందని ఆయన పార్టీనేతలు చెపుతున్నారు. కూటమిలో బిజెపికిసైతం స్థానాలు కల్పించాల్సిన అవసరం ఉంది. బిజెపి కోటానుంచిఉన్న నలుగురు ఎమ్మెల్యేలనుమంత్రులుగా కేబినెట్‌లోకి చేర్చుకోవచ్చు. ప్రస్తుతం 50 మంది మంత్రులుగా ఉన్నారు. ముఖ్యమంత్రి, ఇద్దరు డిప్యూటీ సీఎంలతో సహా కేబినెట్ 30కి పరిమితం అయింది. గత కేబినెట్ 2024 మార్చి 15న ఏర్పాటయింది. 21 మంది మంత్రులతో ఏర్పాటయింది. తొమ్మిది మంది జెడియు, 12 మంది బిజెపినుంచి ఎన్నికయ్యారు. కొత్త ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన 46 రోజుల తర్వాత మంత్రివర్గం ఏర్పాటయింది. 243 మందిసభ్యులున్న అసెంబ్లీలో మొత్తం 36 మందివరకూ మంత్రివర్గ సభ్యులు ఉండవచ్చని రాజ్యాంగం చెపుతోంది. అనేక మంత్రి బిజెపి మంత్రులు ఇప్పటికే అదనపుబాధ్యతలు నిర్వహిస్తున్నారు. కొత్తకేబినెట్‌కూర్పుతో వీరందరికీ కొంత విరామం ఇవ్వడంతోపాటు కొత్తవారికి ఛాన్స్ ఇచ్చినట్లవుతుందని అంచనా. వచ్చే ఏడాది అక్టోబరు,నవంబరు మాసాల్లోనే అసెంబ్లీ ఎన్నికలకు వెళుతున్న సందర్భంలో కొత్తవారిని చేర్చుకోవడంద్వారా వారికి శాఖలను కేటాయించి అసంతృప్తిని బుజ్జగించవచ్చని నితీశ్‌కుమార్ యోచనగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈనెల 30వ తేదీలోపు కేబినెట్ విస్తరణ చేపట్టాలని ప్రతిపాదిస్తామని బిజెపినేతలు చెపుతున్నారు. గరిష్టంగా ఆరుగురు కొత్తమంత్రులు కేబినెట్‌లోకి వస్తున్నారు. కొత్తముఖాలుకూడా ఉంటాయన్న అంచనాలున్నాయి. అలాగే మంత్రివర్గ శాఖలను కూడా ప్రక్షాళన చేస్తారని మరో బిజెపినేత చెపుతున్నారు. కొంతమందిమంత్రులను కేబినెట్ నుంచి తప్పించే అవకాశం కూడా లేకపోలేదని, మంత్రుల పనితీరు అధ్వాన్నంగా ఉన్నందున వారిని తప్పించి కొత్తవారికి అవకాశం ఇస్తారని బిజెపినేతలు పేర్కొంటున్నారు. మార్చిన మంత్రులను వారి సామాజికవర్గాలనేతలతోనే భర్తీచేస్తారని అంచనా. జనవరి 15లోపే కేబినెట్ విస్తరించేందుకు నితీష్ ఆలోచనచేస్తున్నట్లు జెడియు నేతలు స్పష్టంచేస్తున్నారు. 30వ తేదీలోపు కేబినెట్ విస్తరిస్తే ఫిబ్రవరిలో ఎటూ బడ్జెట్ సమావేశాలు ఉంటాయి. సారన్, తిర్హట్, పాట్నా డివిజన్లనుంచి ఎమ్మెల్యేలు ఇప్పటికే తమ లాబీయింగ్‌ను ముమ్మరంచేసారు. కేబినెట్ బెర్త్‌లు కావాలంటూ రాయబేరాలు పంపిస్తున్నట్లు పార్టీనేతల్లోనే గుసగుసలు పెరిగిపోయాయి.

## చెన్నై జాతీయ రహదారిపై ప్రమాదం

### 4గురు మృతి, 44 మందికి తీవ్రగాయాలు


చెన్నై,జనవరి 9: చెన్నై బెంగళూరు హైవేపై ప్రయాణీకులతో వెళుతున్న కర్ణాటక బస్సు ప్రైవేటు టిప్పర్ లారీని ఢీకొనడంతో నలుగురు వ్యక్తులు చనిపోగా బస్సులో ఉన్న 44 మందికి తీవ్ర గాయాలయ్యాయి. రాణిపేట్ జిల్లాలోని సిప్‌కాట్ ఎమరాల్డ్ నగర్‌వద్ద ఉన్న జాతీయ రహదారిపై గురువారం తెల్లవారు ఝామున ప్రమాదం జరిగింది. మృతులు ఎన్‌సోమశేఖరన్(30), వి.మంజునాథ్(31), సి.శంకర(32), వి.కృష్ణప్ప(65)లు కోలార్ జిల్లాకు చెందినవారని వీరంతా బస్సులో మేలమరువత్తూరులో ఉన్న ఆదిపరాశక్తి దేవాలయంలో అమ్మదర్శనం అనంతరం తిరిగి వెళుతున్న సందర్భంగా ఈ ప్రమాదంలోచనిపోయారు. హైవేపై బస్సులు ఓవర్‌టేక్‌చేసుకుంటూ ఒకదానికి మించి ఒకటి వెళ్లాయని, ఈక్రమంలో అటుగా వస్తున్న ప్రైవేటు టిప్పర్ లారీని ఢీకొనడంతో నలుగురు మృతిచెందిన 44 మంది గాయాలపాలయ్యారన్నరు. క్షతగాత్రులను వలాజా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరందరినీ వెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, క్రిస్టియన్‌మెడికల్ కళాశాల ఆసుపత్రిలోకూడా కొందరికి చికిత్స జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# త్వరలో విశాఖ రైల్వేజోన్ అధికారిక కార్యకలాపాలు

## - ఏ క్షణంలోనైనా రైల్వే బోర్డు ఆదేశాలు - విశాఖలో పనిచేసేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని రైల్వే బోర్డు అధికార ప్రతినిధి వెల్లడి

**గుంతకల్లు రైల్వే,జనవరి 9,ప్రభాతవార్త :** భారతీయ రైల్వేలో కొత్తగా ఏర్పడిన దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో అధికారిక కార్యకలాపాలు ఏ క్షణంలో నుంచి అయిన ప్రారంభం అయ్యే అవకాశాలు న్నాయి. విశాఖ రైల్వే జోనల్ కేంద్రంలో పనిచేసేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని రైల్వే బోర్డు అధికార ప్రతినిధి వెల్లడించారు. రాష్ట్ర పున:ర్విభజన చట్టం-2014ప్రకారం కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను పది సంవత్సరాల ఆలస్యంతో ఎట్టకేలకు ప్రారంభించేందుకు నిర్ణయించడం, ఇందులో రూ.149కోట్ల అంచనా వ్యయంతో జనరల్ మేనేజర్ కార్యాలయం ఏర్పాటుకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ బుధవారం శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. విశాఖపట్నం, విజయవాడ,గుంటూరు,గుంతకల్లు రైల్వే డివిజన్ లను కలుపుకుని దక్షిణ కోసా రైల్వే జోన్ అందుబాటులోకి రానుంది. ఇందులో భాగంగా రానున్న రెండేళ్లలో శాశ్వత భవన నిర్మాణం పూర్తి అయ్యేవరకు విశాఖలో తాత్కాలికంగా భవనాలను అద్దెకు తీసుకుని కార్యకలాపాలను వెంటనే చేపట్టాలని రైల్వే బోర్డు సూచనాప్రాయంగా నిర్ణయించినట్లు అధికార వర్గాల సమాచారం.

విశాఖ రైల్వే జోన్ నైసర్గిక స్వరూపం : విశాఖ రైల్వే జోన్ పరిధి 3,496కి.మీల వరకు విస్తరించి ఉండగా వీటితో పాటు రన్నింగ్ రైలు మార్గం పొడవు 5,437కి.మీలు, అవసరమయ్యే


విశాఖ రైల్వే జోనల్ ప్రధాన కార్యాలయం

సిబ్బంది 65,800ల మంది,సరుకు రవాణా చేసే ఓడరేవులు : విశాఖపట్నం,గంగావరం, క్రిష్ణ పట్నం, కాకినాడ. ప్రధాన రైల్వే స్టేషన్లు విశాఖ పట్నం,విజయవాడ,తిరుపతి. విద్యుత్ లోకోషెడ్లు విజయవాడ, విశాఖపట్నం, గుంతకల్లులలో విద్యుత్ లోకో షెడ్డులు,డీజిల్ లోకో షెడ్లు విశాఖ,గుత్తి,గుంతకల్లు,విజయవాడలో నాలుగు డీజిల్ షెడ్లు. రైల్వే వర్క్‌షాపులు తిరుపతిలో కోచింగ్ వర్క్‌షాప్,రాయనపాడు,విశాఖలలోని వడ్లపూడిలో రెండు వాగన్ వర్క్‌షాప్ వెరసి మొత్తం మూడు వర్ క్షాపులు, ప్రధాన సరుకు పరీక్ష రవాణా యార్డులు విశాఖపట్నం, కాకినాడ,విజయవాడ,గుత్తి. ప్రధాన కోచింగ్ డిపోలు విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ, కాకినాడ, నర్సాపూర్, మచిలీపట్నం, గుంటూరు, ట్రాక్‌మిషన్ వర్క్‌షాపులు రాయనపాడులోని సెంట్రల్ పిరియాడికల్ ఓవర్హాలింగ్ వర్క్‌షాప్, మెమోకార్ షెడ్ రాజ మండ్రి. జోన్‌లో విధుల నిర్వహణకై అవసరమైన గెజిటెడ్ అధికారులు జనరల్ మేనేజర్-1,అదనపు జీఎం/హైయ్యర్ అడ్మిని స్ట్రేటివ్ గ్రేడ్(ప్రిన్సిపల్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్ మెంట్-13 మంది అధికారులు,ఎస్ ఏగ్రేడ్- 30మంది అధికారులు,జేఏ గ్రేడ్/ఎస్‌జీ గ్రేడ్ అధికారులు-45మంది,సీనియర్ స్కేల్, జూనియర్ స్కేల్ హోదా కలిగిన అధికారులు మరో 81మంది వెరసి జనరల్ అడ్మినిస్ట్రేష న్,అకౌంట్స్,కమర్షియల్,ఇంజనీరింగ్,ఎలక్ట్రికల్,ఆపరేటింగ్,మెకానికల్,మెడికల్,పర్సనల్,ఎస్అండ్ టీ,స్టోర్స్,సెక్యూరిటీ విభాగాలకు సంబంధించి మొత్తం 170మంది అధికారులు విధుల నిర్వహణకై కావాలసి ఉంటుంది. అలాగే ఈ విభాగాలలో నాన్-గెజిటెడ్ క్యాడర్‌లో మొత్తం 1200మంది సిబ్బంది అవసరం ఉంది. వీరిలో నాన్ మినిస్టీరియల్(సూపర్‌వైజర్స్,సీనియర్ సెక్షన్ ఇంజనీర్స్,జూనియర్ ఇంజనీర్స్,ఎస్ఎస్ ఓట్లు,ఎస్ఓలు,అకౌంట్స్ అసిస్టెంట్లు, ఐఎస్ఎలు, ఆర్‌పిఎఫ్ సిబ్బంది 700మంది కాగా మినిస్టీరియల్ స్టాఫ్-380మంది,లెవెల్-1 సిబ బ్బంది-120మంది అవసరమవుతారు. ఇక డివిజనల్ కేంద్రాలు అక్కడ అవసరమయ్యే సిబ్బందిని ఆప్షన్స్,బదిలీల రూపంలో సర్దుబాటు చేసుకోవాలనే ఉద్దేశ్యంతో రైల్వే శాఖ ఉన్నట్లు తెలుస్తోంది.

# బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

## - ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది



**కోవూరు,(నెల్లూరు) జనవరి 9 ప్రభాతవార్త :** తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుమంది భక్తులు మృతిచెందడంపై ఎమ్మెల్యే టీటీడీ బోర్డు సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఆమె గురువారం ఉదయం హుటాహుటిన తిరుపతికి వెళ్లి పద్మావతి ఆస్పత్రిలో, సిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. వారితో ఆమె మాట్లాడి ధైర్యంగా ఉండాలని సూచించారు. బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని, ఎవరూ అధైర్య పడవద్దని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిపై సంబంధిత డాక్టర్లతో చర్చించారు. బాధితుల యోగక్షేమాలపై ఆరా తీసి సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఎక్కడా కూడా ఇబ్బందులు లేకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆమె వైద్యులకు సూచించారు.ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని, తప్పకుండా వారి కుటుంబాలను ఆదుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

మృతుల కుటుంబాలకు ప్రభుత్వం 25 లక్షలు పరిహారం ప్రకటించిన విషయమై ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# యువతకు ఉపాధి కల్పించేందుకే ఉద్యోగ మేళాలు

## - ప్రతి ఒక్కరూ ఆర్థికాభివృద్ధి చెందాలి :మంత్రి సత్యకుమార్ యాదవ్


ఉద్యోగ నియామక పత్రాలు అందుకుంటున్న యువత

**శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 09, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగం పొందాలంటే సుదూర ప్రాంతాలకు వెళ్ళి అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అలాంటి వ్యయ ప్రాయాసాలు లేకుండా చేసి యువతకు ఉపాధి కల్పించేందుకే ఉద్యోగ మేళాలునిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. గురువారం ధర్మవరంలోని సిఎన్‌బి కళ్యాణ మండపంలో స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంస్కృతి సేవా సంస్థ సౌజన్యంతో 99 కంపెనీల ప్రతినిధులతో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ జాబ్‌మేళాలో పాల్గొనలేక పోయినందుకు మంత్రి విచారం వ్యక్తం చేస్తూ ఫోన్ ద్వారా ఉద్యోగాలకు ఎంపికైన యువతీయువకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం మీకు తక్కువ జీతం వస్తుందని నిరాశ చెందకుండా ప్రతి ఒక్కరూ ఉద్యోగంలో చేరి మీ స్కిల్స్ పెంపొందించుకోవాలని, తరువాత మీ స్కిల్స్‌ను బట్టి జీతం పెంచడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించడం జరుగుతుందని, యువత ఒక లక్ష్యసాధన దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్ళాలని, ఈ జాబ్ మేళాను ప్రతి ఒక్కరూ సద్వినియోగంచేసుకోవాలన్నారు. అనంతరం మంత్రి కార్యాలయ ఇన్‌చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ, వైద్య, విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయన కుమార్తె సంస్కృతి పేరు మీద ఉన్న సంస్కృతి స్వచ్ఛంధ సేవ సంస్థ ట్రస్ట్ ద్వారా ధర్మవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీయువకులకు అందరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలుకల్పించాలన్న సంకల్పంతో రాష్ట్రంలోనే ప్రముఖ 99 కంపెనీల ప్రతినిధులతో ఈజాబ్ మేళా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ జాబ్ మేళాలో 5121 మంది హాజరుకాగా, 1668 మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయాకంపెనీల హెచ్‌ఆర్‌లకు మెమొంటోలు అందించారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి హరికృష్ణ మాట్లాడుతూ, ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పాత్రాలు అందజేశామని, రాబోయే రోజులలో మరిన్ని ఉద్యోగ అవకాశ్యాలు కల్పిస్తామని తెలియజేశారు. జిఆల్లలో జరుగుతున్న స్కిల్‌హబ్‌లలో ప్రస్తుత టెక్నాలజీతో ఉన్నటువంటి శిక్షణలు అందజేసి ఉపాధి కల్పిస్తామన్నారు.

# గుంటూరులో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**సచివాలయం, జనవరి 9,ప్రభాతవార్త :** ప్రధమస్వాతంత్ర్య సంగ్రమానికి ముందే దక్షిణ భారతదేశంలో బ్రిటిష్ వలస పాలకుల ఆగ ఢాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం జరిపిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఈనెల 11న రాష్ట్రసా ్థయిలోనూ మరియు అన్ని జిల్లా కేంద్రాల్లోను అధికార పూర్వకంగా జరుపు తున్నట్లు రాష్ట్ర బిసి ఇడబ్ల్యూఎస్ సంక్షేమం, చేనేత మరియు టెక్స్‌టైల్స్ శాఖమంత్రి ఎస్.సవిత తెలిపారు.గురువారం రాష్ట్ర సచివా లయం పబ్లిసిటీ సెల్లో ఆమె పాత్రికేయులతో మాటా ్లడుతూ సీఎం చంద్రబాబు బీసీల ఆత్మగౌరవానికి పెద్దపీట వేస్తూ విశ్వకర్మ,వాల్మీకి కనకదాస జయం తులను ఎంతో ఘనంగా నిర్వహిండం జరిగిందన్నారు.అదేవిధంగా మరో బిసి ముద్దుబిడ్డ,స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డ్డే ఓబన్న జయంతి వేడుకలను ఈనెల 11న గుంటూరు నగరంలోని ఏ1 కన్వెన్షన్ హాల్లో మరియు అన్ని జిల్లా కేంద్రాల్లోనూ ఎంతోఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వ ఉత్తర్వులను జారీచేయడం జరిగిందన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంవల్లే తిరుపతిలో తొక్కిసలాట : మాజీ మంత్రి ఆర్‌కె రోజా

## -ప్రజా పాలనను గాలికొదిలేసిన కారణంగానే ఈ దుర్ఘటన



**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ నిర్లక్ష్యంతో తిరుపతిలో తొక్కిసలాట జరిగిందని మాజీ మంత్రి ఆర్‌కె రోజా స్పష్టీకరవైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ అధికార ప్రతినిధి, మాజీ మంత్రి ఆర్‌కె రోజా.తొక్కిసలాట ఘటనలను తక్కువ చేసి చూపే ప్రయత్నం చేస్తున్నారు క్రిమినల్ కేసులు కాకుండా ప్రమాదవశాత్తు జరిగినట్టు ఎఫ్ఐఆర్ బీఎన్ఎస్-105 సెక్షన్ కింద కాకుండా 194 కింద కేసులు నమోదు :మాజీ మంత్రి ఆర్‌కె రోజా ఆక్షేపఘటనలపై పూర్తి పారదర్శకంగా దర్యాప్తు చేయాలి నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి తొక్కిసలాట నిందితులకు శిక్ష పడేదాకా వదిలే ప్రసక్తే లేదు మృతుల కుటుంబాలకు కోటి చొప్పున పరిహారం ఇవ్వాలి :ప్రెస్‌మీట్‌లో తేల్చి చెప్పిన మాజీ మంత్రి ఆర్‌కె రోజాతాడేపల్లి: తిరుపతి తొక్కిసలాట ఘటనల్లో ప్రభుత్వ నిర్లక్ష్యం అడుగడుగునా కొట్టొచ్చినట్టు కనపడుతున్నా, ప్రమాదవశాత్తు జరిగిన ఘటనగా తక్కువ చేసి చూపి, చేతులు దులిపేసుకునే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి ఆర్‌కె రోజా ఆక్షేపించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం రోజుల స్వామి వారి దర్శనం కోసం లక్షలాది భక్తులు తరలి వస్తారని తెలిసినా, టోకెన్ల జారీలో అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే తొక్కిసలాటలు జరిగాయని ఆమె వెల్లడించారు. గేమ్ చేంజర్ ఈవెంట్ నిర్వహణలో ఉన్న చిత్తశుద్ధి కూడా భక్తుల విషయంలో ఈ ప్రభుత్వానికి లేకుండా పోయిందని ఆమె ధ్వజమెత్తారు. ప్రమాదవశాత్తు జరిగిన ఘటనగా నమోదు చేసిన బీఎన్ఎస్-194 సెక్షన్‌ను మార్చి బీఎన్ఎస్-105 కింద కేసులు నమోదు చేయాలని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన రోజా డిమాండ్ చేశారు.భక్తుల భద్రత గాలికొదిలేశారు చంద్రబాబు అధికారంలోకి వచ్చినప్పుడల్లా తొక్కిసలాట ఘటనలు జరిగి అమాయకులు చనిపోవడం ఆనవాయితీగా మారింది. గతంలో గోదావరి పుష్కరాల తొక్కిసలాటలో 29 మంది చనిపోగా, ఇప్పుడు తిరుపతిలో ఆరుగురు బలయ్యారు. తిరుపతి తొక్కిసలాట ఘటనతో చంద్రబాబు అసమర్థ పాలన మరోసారి బహిర్గతమైంది. ఈ ఘటనపై విచారణ జరిపి బాధ్యులను శిక్షించాల్సింది పోయి నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నారు. తాను తప్పించుకునేందుకు అధికారుల నిర్లక్ష్యమంటూ చంద్రబాబు తేలిగ్గా కొట్టి పారేస్తున్నారు. ఆలయానికి వచ్చే భక్తుల పట్ల గౌరవం, ప్రేమ లేనివారిని తీసుకొచ్చి టీటీడీ చైర్మన్, పాలక మండలి సభ్యులుగా నియమించారు. కలెక్టర్, ఎస్పీ సైతం ఈ ఘటనకు బాధ్యత వహించాలి. కుప్పంలో చంద్రబాబు పర్యటనలో తిరుపతి, చిత్తూరు జిల్లాల అధికారులంతా ఆయన చుట్టూనే తిరగడానికే సరిపోయింది. ప్రజా పాలనను గాలికొదిలేసిన కారణంగానే ఈ దుర్ఘటన జరిగింది. వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారి దర్శనం కోరుతూ,

టోకెన్ల కోసం వచ్చే భక్తులకు తగిన ఏర్పాట్లు చేయాలన్న కనీస ఇంగితం ప్రభుత్వానికి లేదు.

# హంస ప్రచార పత్రాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వచీఫ్ సెక్రెటరీ కె. విజయానంద్



**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ మెడికల్, హెల్త్ డిపార్ట్మెంట్లో రికగ్నైజేషన్ సంఘం ఏపీ హంస ప్రతినిధి బృందం ఎపీ ప్రభుత్వచీఫ్ సెక్రెటరీ కె. విజయానంద్ ను ఆయన ఛాంబర్ లో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడంతో నేడు అత్యంత ఘనంగా సత్కరించారు.ఆయనకు మంచి జ్ఞాపికను అందజేసారు..ఈ సందర్భంగా మారేడుమిల్లిలో జరిగిన దారుణాన్ని సిఎస్ విజయానంద్‌కు వివరించి ఇటువంటి చర్యలు మరలా జరగకుండా ఉండటానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. అదేవిధంగా మొన్న రెగ్యులరైజేషన్ ప్రాసెస్లో రెగ్యులర్ కాకుండా మిగిలిపోయిన కాంటాక్ట్ ఉద్యోగస్తులను రెగ్యులర్ చేయవలసిందిగా కోరడం జరిగింది. మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్లో ఉన్న ఇతర సమస్యలన్నిటిని చర్చించడానికి వారిని సమయం అడగగా ప్రత్యేక ఏర్పాటు చేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు అరవ పాలు, ట్రెజరరీ వై. శ్రీనివాస్, జాయింట్ జనరల్ సెక్రెటరీ జాన్ హేద్రి, కృష్ణాజిల్లా ప్రెసిడెంట్ రామకృష్ణ, విజయవాడ సిటీ ప్రెసిడెంట్ జే. సరోజినీ తదితరలు పాల్గొన్నారు. హంస ప్రచార పత్రాన్ని ఈ కార్యక్రమంలో విజయానంద్ ఆవిష్కరించారు.

# తొక్కిసలాట ఘటనపై అత్యున్నత విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**విజయవాడ, జనవరి9, ప్రభాత వార్త ప్రతి నిధి:** తిరు పతి లో భక్తుల తొక్కి లాట ఘటనకు పూర్తి రాష్ట్ర ప్రభుత్వ మే వహించాలని ఏపీ పీసీసీ అధ్యక్షు రాలు వైఎస్ షర్మిల ఆకోపించారు.గురువారం ఆమె పీసీసీ రాష్ట్ర కార్యాలయం ఆంధ్రభవన్ నుంచి విడుదల చేసిన ప్రకటనలో తిరుపతి దుర్గటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసారు.ఈ ఘటనలో ప్రభుత్వ,టీటీడీ బోర్డు బాధ్యతా రాహిత్యం కన్పడుతుందన్నారు. వైకుంఠ ద్వార దర్శనం కోసం వెళ్తే ఏకంగా వైకుంఠానికే పంపుతున్నారు. గోవింద నామాలు ప్రతిధ్వనించాల్సిన చోట ఘోరమైన మృత్యుఘోష. లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసి కూడా ..కనీస ఏర్పాట్లు చేయకపోవడం పాలన యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనం. ఆరుగురు భక్తులు చనిపోయిన ఘటనపై నైతిక బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం వహించాలి. చనిపోయిన కుటుంబాలకు రూ.25 లక్షలు పరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం అన్యాయం. ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ప్రకటించాలి.

# రాష్ట్రంలో ఖరీఫ్ కరవు పరిస్థితులపై కేంద్రప్రభుత్వానికి నివేదిక

## - విపత్తుల నిర్వహణ, స్పెషల్ సిఎస్ ఆర్పీ సిసోడియా



రైతు సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ పెరిన్ దేవి నేతృత్వంలోని కేంద్ర బృందంతో జరిగిన సమావేశంలో ఆర్పీసిసోడియా

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి** ఖరీఫ్ కరువు పరిస్థితులను అర్థం చేసుకుని సాయం అందించే విషయంలో ఉదారంగా స్పందించాలని రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో అధ్యాయనం చేసిన కేంద్రబృందాన్ని రెవెన్యూ శాఖ (ల్యాండ్స్, విపత్తుల నిర్వహణ, స్టాంప్స్ రిజిస్ట్రేషన్) స్పెషల్ సీఎస్, ఆర్పీ సిసోడియా కోరారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో గురువారం కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ పెరిన్ దేవి నేతృత్వంలోని కేంద్ర బృందంతో సమావేశమై రాష్ట్రంలో కరువు పరిస్థితులను వివరించారు.కేంద్రబృందం సభ్యులు డిపార్ట్మెంట్ ఆఫ్ ఎక్స్ పెండిచర్, డిప్యూటీ డైరక్టర్ సుప్రియా మాలిక్, నీతి ఆయోగ్ సీనియర్ రీసెర్స్ ఆఫీసర్ అనురాధ బట్నా, దీ/న్ల పశు సంవర్థక శాఖ అసిస్టెంట్ కమిషనర్ డా. దీపాంకర్ సేథ్, వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరక్టర్ డా.ప్రదీప్ కుమార్, సెంట్రల్ వాటర్ కమిషన్ డైరక్టర్ మన్నూజీ ఉపాధ్యాయ్, గ్రామీణ అభివృద్ధి శాఖ అండర్ సెక్రటరీ జయంతి, ఆయిల్ సీడ్స్ డెవలప్మెంట్ డైరెక్టర్ డా. కె. పొన్నుస్వామి లు ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు, విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ ఇతర ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో భేటీయై చర్చించారు,ఈ సందర్భంగా ప్రభుత్వ స్పెషల్ సీఎస్ ఆర్పీ సిసోడియా మాట్లాడుతూ.. రాష్ట్రంలో కరువు పరిస్థితులను కేంద్ర బృందానికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు జిల్లాల్లోని 54 మండలాలు (అన్నమయ్య 19, చిత్తూరు 16, శ్రీ సత్య సాయి 10, అనంతపురం 7 మరియు కర్నూలు 2) ఇప్పటికే ప్రకటించడం జరిగింది. వీటిలో 27 తీవ్ర కరువు మండలాలు, 27 మధ్యస్థ కరువు మండలాలు ఉన్నాయి. కేంద్ర కరువు నిబంధనల ప్రకారం సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం, వర్షాభావంతో అత్యధిక డ్రైస్పెల్స్, రిమోట్ సెన్సింగ్, సాయిల్ మోయిశ్చర్, హైడ్రాలజీ, పంట నష్టం 33 అంతకంటే ఎక్కువ ఉన్న మండలాలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం కరువు ప్రాంతాలను ప్రకటించిందని ప్రభుత్వ స్పెషల్ సీఎస్ ఆర్పీ సిసోడియా అన్నారు. కరువు ప్రభావంతో పత్తి, జొన్న, వేరుశెనగ, ఎర్ర శనగలు, మొక్కజొన్న మొదలైన 14 రకాల పంటలు దెబ్బతిని ఐదు జిల్లాల్లోని 1.06 హెక్టార్ల విస్తీర్ణంలో 1.44 లక్షల మంది రైతులు నష్టపోయారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సుమారు 1 లక్ష మంది రైతులకు రూ.16.67 కోట్ల వ్యయంతో 80 సబ్సిడీపై విత్తనాలు, రూ.55.47 కోట్ల వ్యయంతో పశుగ్రాసం, పశుగ్రాస విత్తనాల సరఫరా, 60 సబ్సిడీపై 40 సబ్సిడీపై చాఫ్ కట్టర్లు, మందుల సరఫరా వంటి ఉపశమన చర్యలు చేపట్టినట్లు కేంద్ర బృందానికి సిసోడియా వివరించారు. కరువు ప్రాంత రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కోసం రూ. 90.62కోట్లు, రూరల్ వాటర్ సప్లై రూ. 0.78 కోట్లు, అర్బన్ వాటర్ సప్లై రూ. 4.89 కోట్లు, పశు సంవర్ధక శాఖకు రూ.55.47 కోట్లు ఆర్థిక సహాయం అవసరమన్నారు. క్షేత్రస్థాయిలో కరువు నష్టానికి సంబంధించి వాస్తవిక వివరాలను అందించామని, రైతులను ఆదుకోడానికి సత్వరమే రూ.151.77 కోట్లు సాయం చేయాలని ప్రభుత్వ స్పెషల్ సీఎస్ ఆర్పీ సిసోడియా కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ పెరిన్ దేవి మాట్లాడుతూ..కరువు కారణంగా నష్టపోయిన పంటల వివరాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందచేస్తామని తెలిపారు.

# వ్యర్థాలతో విద్యుదుత్పత్తికి కార్యాచరణ: సిఎం చంద్రబాబునాయుడు

**విజయవాడ జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి:** పట్టణాల్లో చెత్త, వ్యర్థాల సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనే దిశగా కూటమి ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది.సీఎం చంద్రబాబు నాయుడు "ఎక్స్" వేదికలో చేసిన పోస్టులో ఆయన ఇందుకోసం వ్యర్థాల నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేసే ప్లాంట్లను ప్రైవేటు రంగంలో ఏర్పాటు చేయించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిపారు. ప్రస్తుతం ఇలాంటి ప్లాంట్లు విశాఖపట్నం, గుంటూరులో ఉన్నాయి. రాజమహేంద్రవరం, నెల్లూరు, కర్నూలులో మరో మూడు ప్లాంట్లు ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం జిందాల్ సంస్థతో ప్రభుత్వం సంప్రదిస్తోంది. ఇతర సంస్థలనూ ఆహ్వానిస్తోంది. పట్టణాల్లో రోజూ వచ్చే వ్యర్థాలు డంపింగ్ యార్డులకు బదులుగా నేరుగా ప్లాంట్లకు వెళ్లేలా ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికలను సిద్ధంచేస్తోంది. 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వ హయాంలో వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తిచేసే ఆరు ప్లాంట్ల ఏర్పాటుకు ప్రయత్నం జరిగింది. విశాఖ గుంటూరులోని రెండు ప్లాంట్లకూ అప్పట్లోనే భూమిపూజ చేశారు. తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో మిగతా ప్రాంతాల్లో ప్లాంట్ల ఏర్పాటు కాగితాలకే పరిమితమైంది. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ పేరుతో ఇళ్ల నుంచి చెత్త సేకరించే కార్యక్రమాన్ని గత ప్రభుత్వం చేపట్టి ప్రజలపై ఫీజుల భారాన్ని మోపింది. పట్టణాల్లో చెత్త సమస్యే లేకుండా చేస్తామని చెప్పి డంపింగ్ యార్డులను వ్యర్థాలతో నింపేసింది. డంపింగ్ యార్డుల్లో ఖాళీ లేక కొన్ని పట్టణాల్లో రోడ్లకు ఇరువైపులా కూడా వ్యర్థాలు పోశారు. గత ప్రభుత్వం నిర్వాకంతో డంపింగ్ యార్డుల్లో పేరుకుపోయిన వ్యర్థాల సమస్యను పరిష్కరించి ఈ ఏడాది అక్టోబరు 2 నాటికి స్వచ్ఛ నగరాలు, పట్టణాలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. యార్డుల్లోని లక్షల టన్నుల వ్యర్థాల పునర్వినియోగానికి వీలున్న అవకాశాలపై పరిశీలనకు అధికారులతో కమిటీలను వేసింది. వీరు ఇచ్చే నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు. ఈలోగా వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం యోచిస్తోంది. రాజమహేంద్రవరం కాకినాడ నగరపాలక సంస్థలతోపాటు మరో 12 పురపాలక సంఘాలు, నగర పంచాయతీలు, అవసరాన్ని బట్టి ఏలూరు పశ్చిమగోదావరి జిల్లాల్లోని కొన్ని పురపాలక సంఘాలను ప్రతి పాదించారు. నెల్లూరు , తిరుపతి, ఒంగోలు నగరపాలక సంస్థలతోపాటు మరో 15 పురపాలక సంఘాలు నగర పంచాయతీలు, కర్నూలు, అనంతపురం కడప నగరపాలక సంస్థలతోపాటు 18 పురపాలక సంఘాలు, నగర పంచాయతీలు, అవసరం మేరకు చిత్తూరు జిల్లా నుంచి చెత్తను తరలించే ఏర్పాట్లు చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సర బడ్జెట్ రూపకల్పనపై దృష్టి సారించిందని సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు.ఆయన అందించిన సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో మౌలిక సౌకర్యాల కల్పనకు మూలధన వ్యయం పెంపు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు తదితర అంశాలకు ప్రాధాన్యమిస్తూ బడ్జెట్ రూపొందించనున్నారు. ఫిబ్రవరి లేదా మార్చిలో ఈ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టాల్సి ఉన్నందున జనవరి నెలాఖరుకు బడ్జెట్ అంచనాలు సిద్ధంచేసి పంపాలని ప్రభుత్వ శాఖలను ఆర్థికశాఖ ఆదేశించింది. కొత్త బడ్జెట్ ఎలా ఉండాలనే దానిపై మార్గదర్శకాలతో ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్ బుధవారం ఉత్తర్వులు ఇచ్చారు. 2024-25 బడ్జెట్ సవరించిన అంచనాలను సైతం వీలైనంత వాస్తవికంగా రూపొందించాలని నిర్దేశించారు. బడ్జెట్ ప్రతిపాదనలకు మార్గదర్శకాలు ఇలా ఉన్నాయి. మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. నదుల అనుసంధానం గృహ నిర్మాణం, రక్షితనీరు, విద్య, ఆరోగ్యం, పారిశ్రామికీకరణను వేగవంతం చేసే అంశాలను పరిగణనలోకి తీసుకొని మూలధన బడ్జెట్‌ను ప్రతిపాదించాలి. మిషన్ లక్ష్యాలు, మధ్య తరహా అభివృద్ధి కార్యకలాపాలు, సేవల వితరణను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ ప్రతిపాదనలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యాలకు ప్రాధాన్యం ఉండాలి. మంజూరైన పథకాలకు మాత్రమే నిధులను ప్రతిపాదించాలి.

ప్రస్తుతం అమలులో ఉన్న పథకాలను కొనసాగించాలా నిలిపివేయాలా లేక కొంత కేటాయింపులతోనే సరిపెట్టాలా అన్నది మదింపు చేయాలి. పెండింగు బిల్లులు ఎంత ఉన్నాయో స్పష్టంగా లెక్క తేల్చి వాటి చెల్లింపులకు కేటాయింపులు చూపాలి. అంచనాలు, ఖర్చుకు పొంతన ఉండేల కొత్త బడ్జెట్ రూపకల్పన ఉండాలి.

# తిరుపతి తొక్కిసలాట ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిగ్భ్రాంతి

## - అత్యంత బాధాకరం: విపక్షనేత రాహుల్ గాంధీ

**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి తొక్కిసలాట ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తిరుపతిలో తొక్కిసలాట జరగడం బాధాకరమని అన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా సాయం అందిస్తోందని తెలిపారు. తిరుపతిలో జరిగిన తొక్కిసలాట చాలా బాధాకరమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. బాధితులకు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల కోసం జరిగిన తోపులాటలో ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టోకెన్ల కోసం భక్తులు పెద్దఎత్తున తరలివచ్చిన సందర్భంలో చోటుచేసుకున్న ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని సీఎం అన్నారు. ఈ ఘటనలో గాయాలైన వారికి అందుతున్న చికిత్సపై అధికారులతో సీఎం ఫోన్లో మాట్లాడారు.

10-1P□g7exHMNWJQE.qxd:10-1P□g7exHMNWJQE.qxd 01/01/01 10:39 AM Page 1



# అబ్బురపరిచిన స్వామివారి తెప్పోత్సవం



## భద్రాద్రిలో వేలాదిగా పాల్గొన్న భక్తులు
## నేడు వైకుంఠ ఉత్తరద్వార దర్శనం
## ఆద్యంతం ఆధ్యాత్మికతతో నిండిన గౌతమీతీరం

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ అధ్యయనోత్సవాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారు దశావతారాలను రోజుకోక అవతారంలో రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అయితే గురువారం స్వామి వారిని దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి సన్నిధానం నుంచి ఊరేగింపుగా మేళతాళాలతో, వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ బయలు దేరి గౌతమీ నది తీరానికి చేరుకుని గోదావరిలో దేవస్థాన అధికారులతో అత్యంత వైభవోపేతంగా అలంకరించిన హంసవాహనంపై జలవిహారం చేశారు. ఈ విధంగా మొదలైన జలవిహారం 5 పర్యాయాలు నదిలో విహరిస్తుండగా వేదపండితులు మంత్రోచ్చరణాలు, మరోవైపు దేవస్థానం సిబ్బంది కాల్చే బాణాసంచా వెలుతూరులతో గౌతమీ నది తీరం ఆధ్యాత్మికతతో పులకరించింది. ఇంతటి సీతారామచంద్రస్వామి వారి దంపతుల తెప్పోత్సవ కార్యక్రమాన్ని వేలాది మంది భక్తులు కన్నులారా చూసి తన్మయత్వంతో పులకరించారు. దీంతో గోదావరి నదీ తీరం జనసంద్రంగా మారింది.

**ఆద్యంతం ఆధ్యాత్మికతతో నిండిన గౌతమీ తీరం**

ఆధ్యంతం ఆధ్యాత్మికతతో ఒక పక్క వేదపండితుల మంత్రోచ్చరణలతోను, మరోపక్క బాణాసంచా వెలుగులతోను గౌతమీ నదీ తీరాన్ని చూసి తరించిన భక్తులు ఆహా ... భూలోక స్వర్గం అంటే ఇదేనా ...! అని ఆశ్చర్యార్థకంలో మునిగిపోయే విధంగా రామా ... ఈ జన్మకు ఇది చాలు ... ఇంత అద్భుతమైన దర్శనభాగ్యం కల్పించావు ... మా జన్మ పునీతమైంది అని శ్రీరామనామజపంతో వేలాదిమంది భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఇటు శాంతి, భద్రతలకు కానీ, అటు ఆధ్యాత్మికతకు భంగం కలగకుండా అధికారులు కట్టుదిట్టంగా భద్రత చర్యలు చేపట్టారు. స్వామి వారి సేవలో తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ ఎండి విపి గౌతమ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి.రాహుల్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, భద్రాచలం రామాలయం ఈవో రమాదేవి అర్చక స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**నేడు వైకుంఠ ఉత్తరద్వార దర్శనం**

శుక్రవారం తెల్లవారుజామునే స్వామి వారు వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులకు దర్శనమివ్వనున్నారు. ముక్కోటి ఏకాదశి నాడు స్వామి వారిని దర్శించుకోవడానికి ముక్కోటి దేవతల దివి నుంచి భూలోకానికి తరలి వస్తారని, శ్రీవైకుంఠ ఏకాదశి పరమ పవిత్రమైన రోజు ఉత్తరద్వార దర్శనం ద్వారా స్వామి వారిని దర్శించుకుంటే స్వర్గలోక ప్రాప్తి కలుగుతుందని భక్తులకు అపారమైన నమ్మకం. భక్తులందరూ దర్శించుకునేలా 6 సెకార్టులుగా విభజించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు జరగకుండా పోలీసు శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను సైతం చేపట్టారు.

# కోర్టుల్లో ఊరట రావడం లేదంటే కెటిఆర్ తప్పు చేసినట్లు తేలినట్టే!

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**హైదరబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** కెటిఆర్‌కు ఏ కోర్టులో ఊరట రావటం లేదంటే, తప్పు చేసినట్లు తేలిందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నా రు. సిఎల్‌పి ఆఫీసులో గురువారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా కేటీఆర్ విచారణకు పూర్తిగా సహకరించాలని హితవు చెప్పారు. ఆర్బీఐ నిబంధనలు తుంగలో తొక్కి రూ. 55 కోట్లు ఎలా దారిమళ్లించారని ఆయన విమర్శించారు. గ్రీన్‌కో కంపెనీ ద్వారా ఎలక్టోరల్ బాండ్ల పొందారంటేనే అందులో క్విడ్‌ప్రోకో ఉందని స్పష్టం అవుతుందన్నారు. గతంలో మీ హయాంలో రేవంత్‌రెడ్డిని మీరు ఎంతగా వేధింపులకు గురిచేసినా చట్ట పరంగా ఎదుర్కొన్నారు తప్ప మీలా వ్యవహరించలేదని గుర్తు చేశారు. సిరి సిల్లలో కెటిఆర్ అండతో భూఅక్రమాలు చేశారని ఆరోపించారు. సిఎం రేవంత్‌రెడ్డిను విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని ఆయన అన్నారు. చేసిన తప్పులకు మూల్యం చెల్లించక తప్పదని ఆయన కెటిఆర్‌కు హితవు చెప్పారు.




# ఎల్ఐసి దక్షిణమధ్య జోన్‌లో 6,284 మంది 'బీమా సఖి'ల నియామకం

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** ఎల్ఐసి దక్షిణమధ్య జోన్‌లో 6,284 మందిని బీమా సఖిలుగా నియామకం చేశామని అందులో మూడువేల మంది వరకు ఎల్ఐసి ఇన్సూరెన్స్ విక్రయాలు చేసి కమీషన్ సంపాదించడం మొదలు పెట్టారని హైదరబాద్ ఎల్ఐసి జోనల్ మేనేజర్ పునీత్‌కుమార్ తెలిపారు. దేశవ్యాప్తంగా బీమా సఖి యోజన కార్యక్రమాన్ని హరియాణలోని పానిపట్టులో ప్రధానమంత్రి నరేంద్రమోడీ డిసెంబరు9 లాంఛనంగా ప్రారంభించారని ఆయన గుర్తుచేశారు. దేశంలో ఆనాటి నుంచి యుక్త వయస్సు బాలికల నుంచి మొదలుకొని70 ఏళ్ళ మహిళ వరకు బీమా సఖి యోజనతో ఆర్థిక స్వావలంభన కోసం కష్టపడేవారు పనిచేయడానికి వీలుగా ఉందని ఆయన వివరించారు. దేశంలో 52,511 మంది బీమా సఖి యోజన కోసం దరఖాస్తుచేయగా అందులో 27,695 మందికి నియామకపత్రాలు అందించామని తెలిపారు. సౌత్ సెంట్రల్ జోన్‌లో 12 201 మంది దరఖాస్తుచేసుకోగా 6284మందికి నియామకపత్రాలు అందించామని తెలిపారు. బీమాసఖికి నెలకు ఏడు వేల ఉపకారవేతనం చొప్పున మూడు సంవత్సరాలు ఇస్తామని తెలిపారు. బీమాసఖి కనీసం పదవతరగతి విద్యార్హత ఉండాలని సూచించారు. ఎల్ఐసి ఇండియా వికసిత్ భారత్‌లో భాగస్వామ్యం అవుతున్నందుకు గర్వంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి అధికారులు ఆర్ సతీష్‌బాబు, ఉతూప్ జోసెఫ్, సరస్వతి గోపుకుమార్, జిబివి రామయ్య, ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్డంగా దొరికిపోయిన కెటిఆర్.. రేవంత్‌రెడ్డిపై అవాకులు, చెవాకులు

## నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** కేటీఆర్ అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడి దొంగలుగా దొరికిపోయి ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి పైన అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారని నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవి విమర్శించారు. కేటిఆర్ మతిస్థిమితం కోల్పోయి పిచ్చి వాడిలాగా మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. గురువారం గాంధీభవన్‌లో మాట్లాడుతూ నిబంధనలను ఉల్లంఘించి ప్రజా ధనాన్ని 55 కోట్ల రూపాయలు విదేశీ కంపెనీలకు ఇచ్చి ఇప్పుడు నిజాయితీ పరునిలాగా మాట్లాడ్డం విడ్డురంగా ఉంది అని అన్నారు. అసలు ఇది కేసు కాదు. లొట్టపీసు కేసు అని, దమ్ముంటే అరెస్ట్ చెయ్యమని, నా వెంట్రుక కూడా పీకలేరు అని అనేక మాటలను మాట్లాడిన కేటిఆర్ ఇప్పుడు నేను నన్ను అరెస్ట్ చేయవద్దని హైకోర్టులో, సుప్రీంకోర్టులో కేసులు ఎందుకు వేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. చట్టంపైన పూర్తి నమ్మకం ఉందని చెప్తున్న కేటీఆర్ తప్పు లేకపోతే ఎందుకు భయపడుతున్నారు అనిఆయన నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ కేసులో చట్టం తన పని తాను చేసుకు పోతుందని ముందే చెప్పారని గుర్తుచేశారు. కేటిఆర్ తాను తప్పు చేశాననే విషయాన్ని దాట వేసేందుకు రేవంత్‌రెడ్డిపైన అడ్డగోలుగా మాట్లాడుతున్నారు అన్నారు. కేటిఆర్ మాటలను ప్రజలు ఎవరు విశ్వసించరు, ఆయన తప్పు చేయకపోతే కోర్ట్‌లో తన నిజాయితీని నిరూపించుకోవాలి అని సూచించారు.

# ఎఐఎస్ మహిళా అధికారులతో ప్రభుత్వ బాలికల సంక్షేమ హాస్టళ్ల తనిఖీలు

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ బాలికల సంక్షేమ హాస్టళ్లను ప్రత్యేకంగా ఆల్ ఇండియా సర్వీసుల(ఎఐఎస్)మహిళా అధికారులు స్వయంగా తనిఖీచేసి, హాస్టళ్లలో రాత్రి బసచేస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్రంలో 540 బాలికల సంక్షేమ హాస్టళ్లు ఉన్నాయని, ఈ హాస్టళ్లలో విద్యాప్రమాణాలు పెంచడంతో పాటు ఇటీవల పెంచిన డైట్ చార్జీల ప్రకారం బాలికలకు నాణ్యమైన ఆహారాన్ని అందచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ హాస్టళ్లలో ఏఐఎస్ మహిళా అధికారుల తనిఖీలపై గురువారం సంబంధిత ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో సిఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో 540 ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ విభాగాల బాలికల హాస్టళ్లున్నాయని, ఈ హాస్టళ్లను తొలిదశలో 29 మంది మహిళా ఐఏఎస్ అధికారులు సందర్శించి ప్రస్తుత పరిస్థితులను స్వయంగా పరిశీలించి, హాస్టళ్లలో విద్యా ప్రమాణాలను పెంపొందించడంతో పాటు, వీటిని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తగుప్రతిపాదనలను అందచేస్తారని వివరించారు. ఈ తనిఖీలు గురించి ఇప్పటికే సవివరమైన మార్గదర్శకాలను రూపొందించామని తెలిపారు. కామన్ డైట్ నిర్వహణ, విద్యా ప్రమాణాలు, హాస్టళ్లలో మౌలిక సదుపాయాల కల్పన, హాస్టళ్ల నిర్వహణ తదితర అంశాలపై ఈ మహిళా అధికారులు పరిశీలిస్తారని వెల్లడించారు. ఈనెల 25వ తేదీలోపు తొలిదశ తనిఖీలు పూర్తి చేస్తారని సిఎస్ తెలిపారు. తొలిదశ తనిఖీలు ద్వారా వచ్చిన ఫీడ్‌బ్యాక్‌పై సవివరమైన సమీక్ష చేపడతామని అన్నారు. తదుపరి అన్ని స్థాయిల ఏఐఎస్ అధికారులతో సంక్షేమ హాస్టళ్ల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని సిఎస్ శాంతి కుమారి వెల్లడించారు. ఎస్.సి. డెవలప్మెంట్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, ఇతర అధికారులు టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

**కేంద్ర మాజీమంత్రి జైపాల్‌రెడ్డి జయంతికి ఏర్పాటు చేయండి**

మాజీ కేంద్రమంత్రి, దివంగత ఎస్. జైపాల్ రెడ్డి 83వ జయంతిని ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. ఈ నెల 16వ తేదీన జైపాల్‌రెడ్డి జయంతిని స్టేట్ ఫంక్షన్‌గా జరపనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నెక్లెస్‌రోడ్‌లో జైపాల్‌రెడ్డి మెమోరియల్ స్ఫూర్తిస్థల్‌లో సంబంధిత శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేయాలని హెచ్‌ఎండిఏ కమీషనర్‌ను ఆదేశించారు.

# బిసి గురుకులాలకు అదనంగా రూ.256 కోట్లు

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ గురుకులాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 256 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. గురుకులాలకు ప్రభుత్వం 251 కోట్ల రూపాయలను ప్రతిపాదించగా, ఆ మేరకు నిధులను విడుదల చేసింది. తాజాగా గురుకుల ఉద్యోగుల వేతనాలు, ఇతర ఖర్చుల నిర్వహణకు అదనంగా 256 కోట్ల రూపాయలను విడుదల చేసింది. మరోవైపు సంక్షేమ హాస్టళ్ల నిర్వహణకు 13.50 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ మరో ఉత్తర్వులు జారీ చేసింది.

# సంస్థాగత ఎన్నికలపై బిజెపి దృష్టి

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిజెపిని బలోపేతం చేయాలన్న లక్ష్యంగా సంస్థాగత ఎన్నికలపై అధిష్టానం దృష్టిసారించింది. పార్టీని బలోపేతం చేసేందుకు మండల అధ్యక్షులను ప్రకటించింది. అభిప్రాయ సేకరణ తరువాత పార్టీ అధిష్టానం అనుమతి తీసుకుని మండల అధ్యక్షుల జాబితాను విడుదల చేయనుంది. అదేవిధంగా జిల్లా కౌన్సిల్‌ను ప్రటకించింది. శుక్రవారం జిల్లా అధ్యక్షులతో బిజెపి రాష్ట్ర ఇంచార్జ్ సునిల్ బన్సాల్ సమీక్ష నిర్వహించనున్నారు. జిల్లా రిటర్నింగ్ అధికారులు, పరిశీలకులతో భేటీ కానున్నారు. జిల్లా అధ్యక్షులు పోటీలో ఉన్నా, పదవి అడుగుతున్న ఐదుగురి పేర్లతో కూడిన జాబితా ఇవ్వాలని నేతలకు సూచించారు. రాష్ట్రంలో 80శాతం జిల్లాలకు జిల్లా అధ్యక్ష ఎన్నికలకు అర్హత ఉండడంతో పోటీ ఎక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో చాలా మంది లాబీయింగ్ మొదలు పెట్టారు. ఆశావాహులు పార్టీ కీలకనేతల ఇళ్లచుట్టూ తిరుగు తున్నారు. సంక్రాంతి తరువాత జిల్లా అధ్యక్షులపేర్లు వెలువడే అవకాశం ఉంది.

# 14వ తేది ప్రజావాణి 17కు వాయిదా

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 9, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రజల సమస్యలను స్వీకరించేందుకు ప్రతి మంగళవారం, శుక్రవారం బేగంపేటలోని మహాత్మా జ్యోతి బాపూలే ప్రజాభవన్‌లో రాష్ట్రస్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ దర ఖాస్తులు స్వీకరిస్తుంది. అయితే ఈ నెల 14న నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మకర సంక్రాంతి సందర్భంగా శుక్రవారం 17కు వాయిదా వేస్తు న్నట్లు ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి ఒక ప్రకటనలో తెలియజేసారు. దర ఖాస్తుదారులు ఈ మార్పును గమనించి 17వ తేదీ శుక్రవారం ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. ఈ ప్రకటనను రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేసారు.



దేవాదాయ భూముల్లో షెడ్ల తొలగించిన అధికారులు

# 4.26 ఎకరాల దేవాదాయ భూమి స్వాధీనం

## కబ్జాలో వెలిసిన షెడ్లు తొలగింపు
## ఆలయ భూములు కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు
## జిల్లా దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కృష్ణప్రసాద్

**హైదరాబాద్ (అత్తాపూర్) జనవరి 9, ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్ పరిధిలోని అనంత పద్మనాభస్వామి దేవాలయ భూముల్లో కొందరు ఆక్రమార్కులుఆక్రమణలకు తెగబడుతున్నారు. ఈ క్రమంలో స్థానికుల ఫిర్యా దుతో విచారణ చేపట్టిన జిల్లా దేవాదాయ శాఖ అధికారులు అనంత పద్మనాభ స్వామి భూములను గుర్తించారు. హైకోర్టు ఆదేశాల మేరకు అత్తాపూర్ పరిధిలోని సర్వే నెంబరు 435, 446లలో గల 4.26 ఎకరాల భూమిలో అక్రమార్కులు షెడ్లు, హోటళ్లు, కారు షోరూమ్‌లు, క్రికెట్ గ్రౌండ్ వంటివి వేసుకొని వ్యాపారాల కొనసాగిస్తున్నారు. గురువారం జిల్లా దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కృష్ణ ప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్ శేఖర్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు మధ్య షెడ్లను తొలగించి స్వాధీనం చేసుకొని దేవాదాయ భూమిగా బోర్డు ఏర్పాటు చేశారు. అనంతరం దేవాదాయ శాఖ అధికారులు మాట్లాడుతూ.. కబ్జా గురైన అనంత పద్మనాభస్వామి దేవాలయానికి సంబంధించిన 4.26 ఎకరాలను స్వాధీనం చేసుకున్నామని, కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, అక్రమార్కులు నకిలీపత్రాలు సృష్టించి కోర్టులో నాట్ ఇంటర్ ఫెయిర్ అర్డర్లు తెచ్చి అక్రమ నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. దేవాదాయ భూములో అక్రమ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దుర్గామాత ఆలయ సేవా సమితి, వనరాసేనల ఆధ్వర్యంలో దేవా దాయశాఖ అధికారులకు ఆలయ భూముల ఆక్రమణపై ఫిర్యాదు చేశామని రాష్ట్ర బిజెపి మహిళ నేత ఉమామహేశ్వరి రెడ్డి పేర్కొన్నారు. కొంత భూమిని దేవా దాయ శాఖ కాపాడడం సంతోషంగా ఉందన్నారు.

# వర్గీకరణ చేస్తే విజయోత్సవం

## లేదా సర్కారుకు చావు డప్పే: మందకృష్ణ మాదిగ




గురువారం ఒయులో విద్యార్థి సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్ (తార్నాక), జనవరి 9, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీలో వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి మద్దత్తుగా ఒయులో విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఎంఎస్‌ఎఫ్ నిర్వహించారు. తెలంగాణలో మాదిగ రిజర్వేషన్ల వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పుల మండే మాదిగల గుండె చప్పుడు దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతం కోసం గురువారం సాయంత్రం ఒ.యూ దూర విధ్యాకేంద్రం కన్ఫరెన్స్ హాల్ లో విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఎమ్మార్‌పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డా.దరువు ఎల్లన్న, డా.నలిగంటి శరత్ చామర్ సమన్వయం చేసి సభ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని, వర్గీకరణ చేస్తే విజయోత్సవం లేకుంటే సర్కారుకు చావు డప్పే అని, దండోరా దండ యాత్రతో చూపిస్తామన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రాన్ని రెండుసార్లు సాధిస్తే వర్గీకరణ ఉద్యమంతో వర్గీకరణను మూడుసార్లు సాధించామని అయిన ఇప్పటికీ స్వార్థపర కొంతమంది మాలలు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఆనాడు తెలంగాణకు అడ్డుపడింది లగడపాటి రాజగోపాల్ రెడ్డి అయితే వర్గీకరణకు అడ్డుపడేది వివేక్ వెంకటస్వామి అని లగడపాటి కంటే వెయ్యి రెట్లు వివేక్ శక్తివంతుడని కానీ న్యాయమైన వర్గీకరణ ముందు వివేకు ఓడిపోవలసిందే అన్నారు. అంతిమ పోరాటంగా ఒక సాంస్కృతిక ఉద్యమాన్ని ముందు పెట్టి మాదిగల అస్తిత్వమైన డప్పు తోనే యుద్ధం చేయబోతున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఏ అన్యాయం జరిగినా స్పందించే విద్యార్థి సంఘాల నాయకులు న్యాయబద్ధమైన వర్గీకరణ పోరాటంలో మొదటి నుండి అండగా ఉన్నారన్నారు. ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# టి-72 కంటైనరైజ్డ్ క్రూ గన్నరీ సిమ్యులేటర్ సిస్టమ్

## ఇండియన్ పేటెంట్ మంజూరును ప్రకటించిన జెన్ టెక్నాలజీస్ లిమిటెడ్

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** తమ టి-72 కంటైనరైజ్డ్ క్రూ గన్నరీ సిమ్యులేటర్ సిస్టమ్ ఇండియన్ పేటెంట్ మంజూరైనట్టు జెన్ టెక్నాలజీస్ లిమిటెడ్ ప్రకటించింది. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరంలో జెన్ టెక్నాలజీస్‌కు 11వ పేటెంట్. ఈ కొత్త పేటెంట్‌తో జెన్ టెక్నాలజీస్ తమ అత్యాధునిక సైనిక శిక్షణ సాంకేతికతలలో నాయకత్వాన్ని మరింత సుస్థిరం చేస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. టి-72 కంటైనరైజ్డ్ క్రూ గన్నరీ సిమ్యులేటర్ సిస్టమ్ (టి-72 సిజిఎస్)ఖి అనేది టి-72 యుద్ధ ట్యాంక్ కమాండర్లు, గన్నర్ల గన్నరీ నైపుణ్యాలను పెంపొందించడానికి రూపొం దించబడిన ఒక అధునాతన శిక్షణా వేదిక. ఈ వ్యవస్థ రియల్ టైం, ప్రభావవంతమైన శిక్షణను నిర్ధారించడానికి యుద్ధభూమి పరిస్థితులు, కార్యాచరణ పనులను ప్రతిబింబిస్తూ, లీనమయ్యే ఇంటరాక్టివ్ అనుభవాన్ని అందిస్తుంది. లక్ష్య సముపార్జన, మందుగుండు సామగ్రి ఎంపిక మరియు కాల్పులు వంటి క్లిష్టమైన కార్యకలాపాలను అనుకరించడం ద్వారా, టి-72 సిజిఎస్ రియల్ వరల్డ్ పోరాట దృశ్యాలకు సిబ్బందిని సిద్ధం చేస్తుంది.

# గిరిజన గురుకులాల్లోని ఔట్‌సోర్సింగ్ నియామక అక్రమాలపై విచారణ జరిపించాలి

## ఎస్ఎఫ్ఐ, గిరిజన సంఘాల డిమాండ్

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజన గురుకులాలలో ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా కాకుండా గిరిజన సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి పేషీ ద్వారా 40 ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలను సృష్టించి అక్రమంగా నియమించారని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ), తెలంగాణ గిరిజన సంఘాలు విమర్శించాయి. ఆయా ఔట్‌సోర్సింగ్ నియామకాల్లో పెద్దఎత్తున అక్రమాలకు జరిగాయని.. కోట్లాది రూపాయల డబ్బులు చేతులు మారాయని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధర్మానాయక్, రాష్ట్ర కార్యదర్శి శ్రీరాంనాయక్ విమర్శించారు. ఈ అక్రమాలపై సమగ్రమైన విచారణకు ఆదేశించాలని సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుట్టుచప్పుడు కాకుండా 40 ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలను మంజూరుచేస్తూ గత నవంబరు 14న గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి పేరుతో నియమాకాలను చేశారని మండిపడ్డారు. ఒక్కో పోస్టుకు రూ. 2 లక్షల నుండి రూ. 5లక్షల అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నా యన్నారు. ఈ నియామకాలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి గిరిజన గురుకులాల్లో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణకు ఆదేశించి, దోషులు కఠినంగా శిక్షించాలని .. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పూనుకోవల్సి వస్తుందని ఎస్ఎఫ్ఐ, గిరిజన సంఘం నాయకులు హెచ్చరించారు.

# రెచ్చగొట్టి వాస్తవాలను కప్పిపుచ్చుకోవడం తగదు

## విచారణకు సిద్ధం అన్న కెటిఆర్.. అడ్డుకొనే యత్నం : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి


**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** నిబంధనలు ఉల్లంఘిస్తూ, అధికారమత్తు అంధకారంతో ప్రభుత్వ ధనం కేటీఆర్ దుర్వినియోగం చేశారని, ఇప్పుడు రెచ్చగొట్టి వాస్తవాలను కప్పిపుచ్చుకోవాలని జిత్తులు వేయడ తగదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. గురువారం సిఎల్పీ మీడియా పాయింట్‌వద్ద ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ముందస్తుగా గవర్నర్ అనుమతితో కేసు విచారణ చేపట్టిందని ఆయన గుర్తుచేశారు. ఫార్ములా ఈ రేస్‌లో నిధుల దుర్వినియోగం కొట్టొచ్చినట్లు కనిపి స్తుంది అని ఆయన వివరించారు. డబ్బులు ఎక్కడికి వెళ్ళయో తెలియాలని ఏసీబీతో విచారణ ప్రభుత్వం జరిపిస్తుననదని ఆయన అన్నారు. ఏ విచారణ కు అయిన సిద్ధం అన్న కేటీఆర్ ఇప్పుడు విచారణ అడ్డుకోవాలని ఎందుకు చూస్తున్నారు అని ప్రశ్నించారు. ఫార్ములా ఇ రేసులో కేటీఆర్ స్వప్రయోజనం ఏంటో తెలుసుకునేందుకే విచారణ అని ఆయన చెప్పారు. పదేళ్లు మంత్రిగా చేసిన వ్యక్తి లొట్ట పీచు కేసు, లొట్ట పీచు సీఎం అని మాట్లడవచ్చా అని ఆయన అన్నారు. చదువుకున్న వ్యక్తి మాట్లాడే మాటలేనా..!కేసిఆర్ నేర్పిన సంస్కారం.. సంస్కృతి ఇదేనా? సీఎం హోదా ను ఆ పదవిని గౌరవించు అని ఆయన అన్నారు. ఎందుకు 8 కోట్లు హెచ్‌ఎండిఎ పెనాల్టీ కట్టింది? దుర్వినియోగం కాకపోతే పెనాల్టీ ఎందుకు కట్టినట్లు అని ఆయన ప్రశ్నించారు. జనంను రెచ్చగొట్టి వాస్తవాలను కప్పి పుచ్చడం సాధ్యం కాదు అసందర్భ ప్రేలాపనలు మానుకో కెటిఆర్ అని ఆయన సలహా ఇచ్చారు.

# హైకోర్టు, సుప్రీంకోర్టులో ఊరట లభించకపోవడంతో మతిస్థిమితం కోల్పోయిన కెటిఆర్

## ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** హైకోర్టు సుప్రీంకోర్టులో ఊరట లభించకపోవడంతో కేటిఆర్ మతిస్థిమితం కోల్పోయాడని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విమర్శించారు. గురువారం గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ కల్వకుంట్ల తారక రామా రావు అలియాస్ కేటీఆర్ ఒక డ్రామా ఆర్టిస్ట్ లాగా గుర్తింపు పొందారని అన్నారు. కేటీఆర్‌కు హైదరాబాద్‌పై ఒక స్పష్టత లేదని అన్నారు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంటులో బావ, బామ్మర్ది ఎన్నో స్కామ్‌లకు పాల్పడ్డారని ఆయన దుయ్యబట్టారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలో అడ్డమైన జీవోలు ఇచ్చి ప్రభుత్వ భూములను ప్రైవేటు రంగానికి, బిల్డర్లకు ఇచ్చి డబ్బులు దోచుకు తిన్నారని ఆరోపించారు.

కేటీఆర్ చేసిన అక్రమాలకు ఇప్పుడు కొంతమంది ఐఎఎస్ అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. కరీంనగర్ అక్రమ ఇసుక రవాణా చేసింది మీ తమ్ముడు, మీ బాబా య్ కాదా అని ప్రశ్నించారు. లిక్కర్ స్కామ్‌లో చెల్లె కవిత ఇరుక్కుని ఊచలు లెక్కపెట్టింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఛత్తీస్‌గఢ్‌లో అదానీతో కెసిఆర్ చేసుకున్న అక్రమ ఎలక్ట్రిసిటీ ఒప్పందాల సంగతేంటి అని నిలదీశారు. ఫోన్ టాపింగ్ విషయంలో ఆర్థిక, రాజకీయ అంశాలను చేర్చి దోపిడీకి తెరలేపింది కేటీఆరే అని నిందించారు. మాజీ సిఎం కెసిఆర్ కుటుంబం వల్ల తెలంగాణ దోపిడీకి గురైందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే నైతికహక్కు కేటీఆర్‌కు లేదన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

# స్థానిక సంస్థల్లో బిసిల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచి చట్టం చేయాలి

## లేదంటే ఆమరణదీక్ష చేస్తా : ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 9, ప్రభాతవార్త:** బిసి కులగణన పూర్తి అయిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిసి బిల్లు ప్రవేశపెట్టి రిజర్వేషన్‌లను పెంచాలని రాజ్యసభసభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తాను ఆమరణ నిరా హారదీక్ష చేపడతానని హెచ్చరించారు. ఈ మేరకు గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం రిజర్వేషన్‌ల శాతాన్ని 20 నుంచి 42 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం డెడికేటెడ్ కమిషన్ సిఫార్సు ఉందని, న్యాయపరమైన అవరోధాలు లేవని ఆయన స్పష్టం చేశారు. ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, బిసిలకు రిజర్వేషన్‌ల శాతాన్ని పెంచుతూ అసెంబ్లీలో చట్టం తీసుకువచ్చిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.



### ఓపెన్ ఎటిపి టెన్నిస్ టోర్నీలో..
## నిశేష్ సంచలన విజయం

**ఢిల్లీ:** ఏఎస్బీ క్లాసిక్ ఆక్లాండ్ ఓపెన్ ఏటీపీ-250 టెన్నిస్ టోర్నీలో తెలుగు సంతతి అమెరికన్ టీనేజర్ నిశేష్ బసవరెడ్డి సంచలనం సృష్టించాడు. అక్లాండ్‌లో జరిగిన పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో 19 ఏళ్ల నిశేష్ 6-4, 5-7, 6-4తో డిఫెండింగ్ చాంపియన్, ప్రపంచ 23వ ర్యాంకర్, చీలీకి చెందిన అలెజాంద్రో టబిలోను బోల్తా కొట్టించి క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టాడు. రెండు గంటల 25 నిముసాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో నిశేష్ తొమ్మిది ఏస్‌లు సంధించి, ప్రత్యర్థి సర్వీస్‌ను రెండు సార్లు బ్రేక్ చేశాడు.గత నెలలో ప్రొఫెషనల్‌గా మారిన నిశేష్ ఈ టోర్నీ తొలి రౌండ్‌లో6-2,6-2తో 85వ ర్యాంకర్, అర్జెంటీనాకు చెందిన కమ్సానా పై గెలిచాడు. మరోవైపు అడిలైడ్ ఓపెన్‌ఏటీపీ-250 టోర్నీపురుషుల డబుల్స్ విభాగంలో భారత్‌కు చెందిన శ్రీరామ్ బాలాజీ- మెక్సికోకు చెందిన మిగెల్ వరేలా జోడీ ప్రిక్వార్టర్ ఫైనల్లో6-3,3-6,11-13తో నాలుగోసీడ్, ఫిన్లాండ్‌కుచెందిన హ్యారీ హెలియోవారా-బ్రిటన్‌కు చెందిన హెన్రీప్యాటెన్ ద్వయం చేతిలో పోరాడి ఓడిపోయింది.

## ఓపెన్ వరల్డ్‌లో మిశ్రమ ఫలితాలు
### ప్రిక్వార్టర్స్‌లో సాత్విక్, చిరాగ్ జోడీ
### ప్రణయ్, మాళవిక శుభారంభం.. ఆకర్షి, అనుపమ ఓటమి

ఢిల్లీ: భారత బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్ ద్వయం సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి మలేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 టోర్నీలో ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. కౌలాలంపూర్‌లో జరిగిన పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో ఆంధ్రప్రదేకు చెందిన సాత్విక్, మహారాష్ట్ర ప్లేయర్ చిరాగ్ శెట్టి 21-10, 16-21, 21-5తో చైనీస్ తైపీ మింగ్ చెలు-టాంగ్ కాయ్ వెలపై గెలుపొందారు. 56 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో భారత జోడీ తొలి గేమ్‌ను నెగ్గినా, రెండో గేమ్‌లో తడబడింది. అయితే నిర్ణాయక మూడో గేమ్‌లో సాతిక్వ్-చిరాగ్ చెలరేగి ప్రత్యత్యర్థి జోడీ ఆట కట్టించారు. సింగిల్స్ విభాగంలో భారత క్రీడాకారులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. పురుషుల సింగిల్స్‌లో హెచ్ఎస్ ప్రణయ్ ప్రిక్వార్టర్ ఫైనల్ చేరుకోగా, ప్రియాన్షు రజావత్ తొలి రౌండ్లోనే ఇంటిముఖం పట్టాడు. ప్రణయ్ 21-12, 17-21, 21-15తో కెనడాకు చెందిన బ్రియాన్ యాంగ్‌పై విజయం సాధించగా, ప్రియాన్షు 11-21, 16-21తో ఏడో సీడ్, చైనాకు చెందిన ఫెంగ్ లీ చేతిలో ఓడిపోయాడు. కాగా మహిళల సింగిల్స్‌లో మాళిక బన్సోద్ ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లగా, అనుపమా, ఆకర్షి కశ్యప్ తొలి రౌండ్‌లోనే ఓడిపోయారు. మాళవిక 21-15, 21-16తో మలేషియాకు చెందిన గో జిన్ వెపై విజయం సాధించగా, ఆకర్షి 14-21, 12- 21తో డెన్మార్క్‌కు చెందిన జూలీ జేకెట్సన్ చేతిలో, అనుపమ 17-21, 21-18, 8-21తో థాయ్‌లాండ్‌కు చెందిన ఫోర్న్‌ఫనీ చోచువోంగ్ చేతిలో ఓటమి పాలయ్యారు.

## ఐటి, ఫైనాన్షియల్ షేర్ల ఒత్తిడి
### నష్టాల్లో సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబై, జనవరి 9:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలతో దేశీయ మార్కెట్లు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిసాయి. ఐటి, ఫైనాన్షియల్ షేర్లలో అమ్మకాలు ఒత్తిడి కనిపించింది. ముఖ్యంగా అమెరికన్ డాలర్ రోజురోజుకూ బలపడుతుండడం, బాండ్ల రాబడి పెరగడంతో మన ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఇది మన మార్కెట్లపై ప్రతికూల ప్రభావం పడింది. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 500 పాయింట్లకుపైగా నష్టంతో 78వేల దిగువకు చేరగా, నిఫ్టీ కూడా 23,600 పాయింట్ల స్థాయిని కోల్పోయింది. రెండురోజుల్లో ఇన్వెస్టర్ల సంపద రూ.7 లక్షల కోట్లు క్షీణించి రూ.435 లక్షల కోట్లకు పరి మితమైంది. సెన్సెక్స్ ఇంట్రాడేలో దాదాపు 600 పాయింట్లు నష్టపోయింది. చివరికి సెన్సెక్స్ 528.28 పాయింట్లు నష్టపోయి 77,620.21 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 162.45 పాయింట్ల నష్టంతో 23,526.50 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయివిలువ రూ.85.88 గా ఉంది. టాటా స్టీల్, జొమాటో, ఎల్‌అండ్‌టి, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. నెస్లే ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 76 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 2682 డాలర్లకు చేరింది.

## 'చూసింది చాలు.. వచ్చి పని చెయ్'



**న్యూఢిల్లీ, జనవరి 9:** అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ చేరాలంటే దేశ యువత వారానికి 70 గంటలు చొప్పున పనిచేయాలంటూ ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి చేసిన వ్యాఖ్యలు ఇటీవల పెద్ద చర్చకు దారితీసిన సంగతి విదితమే. తాజాగా ఎల్ అండ్ టి చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఆదివారాలు కూడా పనిచేయా లని ఆయన ఉద్యోగులకు సూచించారు. 'ఎంతకాలం అలా భార్యను చూస్తూ ఉండి పోతారు. వారానికి 90 గంట లు పనిచేయాలి. అవసరమైతే ఆది వారాలు కూడా వదులుకోవాలి. ఇంట్లో తక్కువ సమయం, ఆఫీసులో ఎక్కువ సమయం ఉంటామని భార్యలకు చెప్పాలి. ఆదివారాలు మీతో పనిచేయించలేకపోతున్నందుకు చింతిస్తున్నాను. మీతో అలా పనిచేయించగలిగితే నాకు సంతోషం. ఎందుకంటే నేను ఆదివారాలు పనిచేస్తున్నాను' అంటూ వారితో మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు నెట్టింట్లో వైరల్ కాగా, నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేశారు. భార్య ప్రస్తావన తీసుకువస్తూ ఆయన మాట్లాడిన మాటలను కొందరు తీవ్రంగా విమర్శించారు. నారా యణ మూర్తి ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ, ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్‌లో ఉత్పాదకత తక్కువని అన్నారు. అందుకే దేశ యువత మరిన్ని గంటలు అధికంగా శ్రమించాలన్నారు. రెండోప్రపంచయుద్ధం తర్వాత జపాన్, జర్మనీ వంటి దేశాలు ఎలాగైతే కష్టపడ్డా యో, మనకూ అలా శ్రమించాలని అన్నా రు. అభివృద్ధి చెందిన దేశాలో పోటీ పడాలంటే భారత్‌లోని యువత వారానికి 70 గంటల పాటు పని చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. దీనిపై భిన్న స్పందనలు వ్యక్తమయ్యాయి. కొందరు ఉద్యోగ జీవితంలో ఉండే ఇబ్బందులను లేవనెత్తగా, మరికొందరు నారాయణ మూర్తి అభిప్రాయాన్ని స్వాగతించారు.

## బాక్సింగ్‌లో కీలక మార్పులు
### కొత్తగా బరువు విభాగాల అమలు



**ఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ కొత్త తీసుకొచ్చిన బరువు విభాగాలను భారత బాక్సింగ్ సమాఖ్య (బీఎఫ్ఐ) అమలు చేయబోతున్నది. జాతీయ పురుషుల టోర్నీ ద్వారా కొత్త కేటగిరీలతో పోటీలను నిర్వహిస్తున్నది. గతంలో ఉన్న 13 విభాగాలను వరల్డ్ బాక్సింగ్ పదింటికి కుదిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇందులో కొత్త బరువు విభాగాలు 50కి (ఫ్లై వెయిట్), 55కి (బాటమ్ వెయిట్), 60కి (లైట్ వెయిట్), 65కి (వెల్టర్ వెయిట్), 70కి (లైట్ మిడిల్‌వెయిట్), 75కి (మిడిల్ వెయిట్), 80కి (లైట్ హెవీ వెయిట్), 85కి (క్రూజర్ వెయిట్), 90కి (హెవీ వెయిట్), 90+కి (సూపర్ హెవీ వెయిట్)గా ఉన్నాయి. వీటిలో ఆరు 55కి, 60కి, 65కి, 70కి, 80కి, 90కిలను ఒలింపిక్ కేటగిరీలుగా పేర్కొన్నారు. అంతర్జాతీయ బాక్సింగ్ అసోసియేషన్ (ఐబీఏ) గుర్తింపు కోల్పోయిన తర్వాత గత ఎప్రిల్‌లో వరల్డ్ బాక్సింగ్ కొత్తగా మొదలైంది. ఇప్పటికే 60 మంది సభ్యుల మద్దతు కూడగట్టిన వరల్డ్ బాక్సింగ్ ఐవోసీ గుర్తింపు కోసం ఎదురుచూస్తున్నది.

# మహిళల ప్రీమియర్ లీగ్ షురూ

### రెండు దశల్లో 23 మ్యాచ్‌లు
### బరోడా, లక్నోలో జరిగే అవకాశం
### ఫిబ్రవరి 6, 7 తేదీల్లో ప్రారంభం

**ఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) మూడో ఎడిషన్‌కు సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇంత వరకూ ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ రెండు సీజన్లు పూర్తయ్యాయి. ఇప్పుడు ఇది మూడవ ఎడిషన్‌కు సిద్ధమైంది. బరోడా ఫైనల్ మ్యాచ్‌కు ఆతిథ్యం ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. దీనికి సంబంధించి వేలం ప్రక్రియ ఇటీవలనే పూర్తయింది. వేలం తర్వాత, బీసీసీఐ కూడా డబ్ల్యూపీఎల్ వేదికలను షార్ట్‌లిస్ట్ చేసినట్లు తెలుస్తోంది. తాజా నివేదిక ప్రకారం, ఈ టోర్నమెంట్ ఫిబ్రవరి 6 లేదా 7 నుంచి ప్రారంభమవుతుంది. ఈ టోర్నీ వేదికలపై తుది నిర్ణయం తీసుకున్నారు. ఈసారి బరోడా, లక్నోలలో మ్యాచ్‌లు ఆడవచ్చు. అయితే తేదీ, వేదికపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) ఇంకా ఎలాంటి అధికారిక నిర్ణయాన్ని తీసుకోలేదు. దీనికి సంబంధించి బీసీసీఐ, డబ్ల్యూపీఎల్ మూడవ సీజన్ కోసం బరోడా, లక్నోలను షార్ట్‌లిస్ట్ చేసింది. టోర్నీని నిర్వహించేందుకు యూపీ క్రికెట్ అసోసియేషన్, బరోడా క్రికెట్ అసోసియేషన్‌తో చర్చలు ప్రారంభించింది. త్వరలో ఈ రెండు నగరాలను కూడా భారత బోర్డు అధికారికంగా వేదికలుగా ప్రకటించనుంది. నివేదిక ప్రకారం, డబ్ల్యూపీఎల్ రెండవ దశ బరోడాలో ప్లాన్ చేసింది. టోర్నమెంట్ చివరి మ్యాచ్ మార్చి 8 లేదా 9 న ఆడవచ్చు. బరోడా దీనికి ఆతిథ్యం ఇవ్వవచ్చు. బరోడా ఇటీవల కోటంబి స్టేడియంలో అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలను కల్పించింది. ఆ తర్వాత ఈ మైదానంలో భారత్, వెస్టిండీస్ మహిళల జట్లు 3 వన్డే మ్యాచ్‌లు ఆడింది. ఇది కాకుండా, సీనియర్ మహిళల టీ20 టోర్నమెంట్‌లో చాలా మ్యాచ్‌లు కూడా ఈ మైదానంలో జరిగాయి. కొన్ని రంజీ ట్రోఫీ మ్యాచ్‌లు కూడా జరిగాయి. ప్పుడు భారత దేశవాళీ వన్డే టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీ కొన్ని నాకౌట్ మ్యాచ్‌లు కూడా ఆతిథ్యం ఇచ్చింది. కొత్త సౌకర్యాలను పరీక్షి ంచడానికి, విజయ్ హజారే ట్రోఫీ సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లను కూడా బరోడాలో నిర్వహించవచ్చు. అందుకే ఇప్పుడు బీసీసీఐ



దీన్ని డబ్ల్యూపీఎల్ వేదికగా ఎంపిక చేసింది. టోర్నమెంట్ మొదటి సీజన్ పూర్తిగా ముంబైలో ఆడింది. రెండో సీజన్‌లో బెంగళూరు, ఢిల్లీలో మ్యాచ్‌లు జరిగాయి. కాగా డబ్ల్యూపీఎల్ 2025లో, టోర్నమెంట్‌లోని 5 జట్లు ఛాంపియన్‌లు కావాలనే ఉద్దేశ్యంతో ఉన్నాయి. గత ఛాంపియన్‌గా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఉంది. బెంగళూరు తన టైటిల్‌ను తిరిగి పొందాలని పట్టుదలతో ఉండగా, ఇతర జట్లు ఈ టైటిల్‌ను గెలుచుకోవాలనుకుంటున్నాయి. ఇందుకోసం రెండు దశల్లో మొత్తం 23 మ్యాచ్‌లు జరగనున్నాయి.


MINISTRY OF YOUTH AFFAIRS AND SPORTS GOVERNMENT OF INDIA



యువశక్తి యొక్క ఉద్దేశ్యం మరియు మేధస్సు దృష్టిని బలోపేతం చేసే

వికసిత్ భారత్

యువ నాయకులు తమ విజన్‌ని ప్రధాని మోదీ ముందు పంచుకోనున్నారు

జనవరి 12న | ఉ. 10 గం. నుండి

VIKSIT BHARAT Young Leaders Dialogue
NATIONAL YOUTH FESTIVAL 2025
10-12 January, 2025
Bharat Mandapam, New Delhi

వికసిత్ భారత్ కోసం 10 ఇతివృత్తాలు : దేశం యొక్క భవిష్యత్తును రూపొందించే పరివర్తనాత్మక చర్చల్లో పాల్గొనేందుకు యువ నాయకులు

నేషనల్ & గ్లోబల్ ఐకాన్స్ మెంటార్‌షిప్ : యూత్ లీడర్‌లు గ్లోబల్ మరియు నేషనల్ ఐకాన్‌ల ద్వారా మెంటార్ చేయబడతారు.

వికసిత్ భారత్ రంగులు : భారతదేశ వైవిధ్యం మరియు ఆకాంక్షలను ప్రదర్శించే అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమం

వికసిత్ భారత్ ఎగ్జిబిషన్ : భారతదేశ పురోగతిని నడిపించే వినూత్న ఆలోచనలు మరియు విజయాల ప్రదర్శన.

మై భారత్ యూట్యూబ్ ఛానల్‌లో చూడండి

మరింత సమాచారం కోసం అనుసరించండి : mybharat.gov.in

CBC 47107/15/0007/2425


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14